సూర్య
www.suryaa.com 19 వ వసంతంలోకి ...
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
సంపుటి 19 | సంచిక 14
మంగళవారం | 4 నవంబర్ 2025 | హైదరాబాద్ | పేజీలు 10+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...
APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో
నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.

అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం, కార్తీక మాసం చతుర్దశి రా.9.38 వరకు, రేవతి మ.12.03, వర్జ్యం లేదు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.20 నుంచి 9.05 వరకు తిరిగి రా.10.29 నుంచి 11.19 వరకు

# కంకరే కబళించింది



● మిర్జాగూడ వద్ద ఆర్టీసీ బస్సును ఢీ కొట్టిన టిప్పర్ ● నుజ్జునుజ్జయిన ఆర్టీసీ బస్సు, టిప్పర్ ● కంకర కింద ఊపిరాడక 18 మంది దుర్మరణం చికిత్స పొందుతూ ఒకరు మృతి ● ప్రమాదంలో 23 మందికి గాయాలు ఒకరి పరిస్థితి విషమం ● మృతుల్లో పది మంది మహిళలు 8 మంది పురుషులు ఒక చిన్నారి ● ఆర్టీసీ బస్సు డ్రైవర్‌తో పాటు టిప్పర్ డ్రైవర్ మృతి ● గాయపడ్డ వారిలో 11 మందిని వికారాబాద్, మిగతా వారు చేవేళ్ళలో చికిత్స ● మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలింపు

2 లో

### ఏ ప్రాజెక్టునూ
# పూర్తి చేయని కేసీఆర్



● రాజకీయ దురుద్దేశంతోనే ఎస్ఎల్బీసీ ప్రాజెక్టుపై నిర్లక్ష్యం ● తప్పులు చేసి.. అప్పులు చేసి దోపిడీ చేసిన బీఆర్ఎస్ ● ఆ కారణంతోనే ఆ పార్టీని పక్కనబెట్టిన ప్రజలు ● ముంపు గ్రామాల సమస్యను పరిష్కరిస్తాం ● ఎట్టి పరిస్థితుల్లోనైనా ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తాం ● మన్నెవారిపల్లిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

7 లో



## ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు

● సెన్సెక్స్ 38.78 పాయింట్లు నిఫ్టీ 41.25 పాయింట్ల లాభం ● డాలరుతో రూపాయి మారకం విలువ 88.77

5 లో



2 లో

## అంతర్జాతీయ లఘుచిత్రోత్సవం

లోగోను ఆవిష్కరించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

ఈ సంవత్సరం డిశంబరు 19 వ తేదీ నుండి 21వ తేదీ వరకూ ప్రసాద్ ఐమాక్స్లో జరగనున్న తొలి హైదరాబాద్ అంతర్జాతీయ లఘుచిత్రోత్సవం లోగోను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ సోమవారం నాడు గవర్నర్ దర్బార్ హాలులో ఆవిష్కరించారు.

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

### మీ తండ్రి పేరు చెప్పడానికి
# భయం ఎందుకు?



6 లో

బిహార్ ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ తన తండ్రిని పేరు ఎందుకు చెప్పడం లేదని ప్రధాని మోదీ ప్రశ్నించారు. ఆయన పాలన గురించి అందరికీ తెలుసని, ఈ దాగుడుమూతలు ఎందుకని అన్నారు.

● తేజస్వీని ప్రశ్నించిన ప్రధాని మోడీ ● 'బలహీనమైన కాంగ్రెస్‌తో కలిసి ఆర్జేడీ పోటీ' ● విదేశీ నేతలకు మఖానా బాక్సే కానుకగా ఇస్తా ● బిహార్ ఎన్నికల ర్యాలీలో కాంగ్రెస్, ఆర్జేడీపై ప్రధాని విమర్శలు

### మీ విజయం కోట్లాది మందికి
# స్ఫూర్తిమంత్రం



6 లో

● మన టీం ను చూసి యావత్ దేశం గర్విస్తోంది ● భారత మహిళల క్రికెట్ టీమ్ ప్రపంచకప్ విజయంపై ప్రధాని మోడీ ప్రశంసలు

భారత మహిళల క్రికెట్ జట్టు ఘన విజయం దేశంలోని కోట్లాది మందిలో స్ఫూర్తిని రగిలుస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. యావత్ దేశం మన టీమ్ను చూసి గర్విస్తోందన్నారు.

### రాహుల్, లాలూ పార్టీలు
# తుడిచిపెట్టుకుపోతాయ్

● కిసాన్ సమ్మాన్ నిధి సాయం రూ.9,000కు పెంపు ● సీతామఢి నుంచి అయోధ్యకు వందే భారత్ రైలును ప్రారంభిస్తాం ● బిహార్లో సీతా మందిర్‌కు ప్రాణప్రతిష్ఠ చేసిన రోజే ముహుర్తం ● కేంద్ర హెూంమంత్రి అమిత్ షా వెల్లడి

బీజేపీ అగ్రనేత, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా. నవంబర్ 14న బిహార్లో మరోసారి ఎన్డీఏ గెలుస్తుందన్న ఆయన, లాలు ప్రసాద్, రాహుల్ గాంధీ పార్టీలు తుడిచిపెట్టుకుపోతాయని జోస్యం చెప్పారు. బీజేపీ అగ్రనేత, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా. నవంబర్ 14న బిహార్లో మరోసారి ఎన్డీఏ గెలుస్తుందన్న ఆయన, లాలు ప్రసాద్, రాహుల్ గాంధీ పార్టీలు తుడిచిపెట్టుకుపోతాయని జోస్యం చెప్పారు.



6 లో

## అంతా ఇంతే!




గడప దాటాలంటేనే భయం వేస్తోంది డియర్!

# ఏమిటీ వెట్టిచాకిరి

● ప్రభుత్వ శాఖల్లో నడిపే అద్దె వాహనాల డ్రైవర్ల వేతనాలు నిలిపివేత
● వాహనాల యజమానుల బకాయిలు చెల్లించాలి
● 9 నెలల వేతనాలు, బకాయి బిల్లులు వెంటనే విడుదల చేయాలి
● బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య



2 లో

### ధర్మపురి ఆలయాన్ని
# అభివృద్ధి చేస్తాం



7 లో

● గోదావరి పుష్కరాలకు సకల ఏర్పాట్లు
● ఆలయ మాస్టర్ ప్లాన్ రివ్యూలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

జగిత్యాల జిల్లాకు చెందిన ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

### జూబ్లీహిల్స్‌లో
# కాంగ్రెస్ విజయం ఖాయం

● ఏ ఒక్క నాయకులు కూడా ఎలాంటి నిర్లక్ష్యం వద్దు
● ఎన్నికల వ్యూహాలు పకడ్బందీగా ఉండాలి
● టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ గౌడ్




2 లో

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయం అని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. గాంధీ భవన్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఇన్చార్జ్లతో ఆయన సమావేశమై, ఎన్నికల వ్యూహాలపై కీలక సూచనలు చేశారు.

సూర్య
హైదరాబాద్
మంగళవారం
4 నవంబర్ 2025





మీరు తుఫాను నుండి
బయటకు వచ్చినప్పుడు,
మీరు లోపలికి నడిచిన
అదే వ్యక్తి కాదు.
- హరుకి మురకామి



"చాలా దూరం వెళ్ళే ప్రమాదం
ఉన్నవారు మాత్రమే ఒకరు ఎంత
దూరం వెళ్ళగలరో
తెలుసుకోగలరు."
- టి.ఎస్. ఎలియట్



"ఔత్సాహికులు కూర్చుని
ప్రేరణ కోసం వేచి ఉంటారు,
మిగిలిన వారు లేచి పనికి
వెళతారు."
- స్టీఫెన్ కింగ్

## కంకర రూపంలో...
# కబళించిన మృత్యువు

● మీర్జాగూడ వద్ద ఆర్టీసీ బస్సును ఢీకొట్టిన టిప్పర్ ● నుజ్జు నుజ్జు అయిన ఆర్టీసీ బస్సు, టిప్పర్
● కంకర కింద ఊపిరాడక 18 మంది దుర్మరణం, చికిత్స పొందుతూ ఒకరు మృతి ● ప్రమాదంలో 23 మందికి గాయాలు, ఒకరి పరిస్థితి విషమం ● మృతుల్లో 10 మంది మహిళలు 8 మంది పురుషులు, ఒక చిన్నారి
● ఆర్టీసీ బస్సు డ్రైవర్‌తో పాటు టిప్పర్ డ్రైవర్, మహిళలు మృతి ● గాయపడ్డ వారిలో 11 మందిని వికారాబాద్, మిగతా వారు చేవెళ్లలో చికిత్స ● మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలింపు



రంగారెడ్డి/చేవెళ్ల, మేజర్ న్యూస్ : రంగారెడ్డి జిల్లా మీర్జాగూడ వద్ద సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో 18 మంది అక్కడికక్కడే దుర్మరణం చెందగా మరో వ్యక్తి ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుల్లో 10 మంది మహిళలు, 8 మంది పురుషులు, ఒక చిన్నారి ఉంది. ఆర్టీసీ డ్రైవర్‌తో పాటు టిప్పర్ డ్రైవర్ దుర్మరణం చెందారు. ఈ ప్రమాదంలో 23 మంది తీవ్రంగా గాయపడగా అందులో ఒకరి పరిస్థితి విషమంగా ఉంది. గాయపడ్డ వారిలో 11 మందిని ఘటన స్థలం నుంచి వికారాబాద్, చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రితో పాటు మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలించారు. ఈ ఘోర రోడ్డు ప్రమాదానికి సంబంధించిన వివరాలిలా ఉన్నాయి. తాండూరు డిపోకు చెందిన టీఎస్ 34 టీఏ 6354 నెంబరు గల ఆర్టీసీ బస్సు ఉదయం 4.30 గంటలకు తాండూరు నుంచి హైదరాబాద్‌కు బయలు దేరింది. ఈ బస్సులో 72 మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు. బాలానగర్‌కు చెందిన టిప్పర్ (టీజీ 06 టి 3879) పటాన్‌చెరులో కంకర నింపుకుని హైదరాబాద్ నుంచి వికారాబాద్ వైపు కంకర లోడ్‌తో అతివేగంగా.. అజాగ్రత్తగా వెళుతూ చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో ఆర్టీసీ బస్సును ఢీకొట్టింది. టిప్పర్‌లోని కంకర మొత్తం బస్సుపై పడిపోయింది. దీంతో బస్సులోని ప్రయాణికులు కంకర రాళ్ల కింద చిక్కుపోయి ఊపిరాడక ప్రాణాలు కోల్పోయారు. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకున్నారు. కంకర కింద చిక్కుకున్న ప్రయాణికులను బయటకు తీశారు. ప్రమాదానికి గురైన వారిలో ఎక్కువగా ఉద్యోగులు, విద్యార్థులే ఉన్నారు. ఆదివారం సెలవు కావడంతో తమ స్వస్థలాలకు వెళ్లి తిరిగి సోమవారం ఉదయం హైదరాబాద్‌కు వస్తుండగా ఈ ఘోర ప్రమాదం జరిగింది. మృతుల బంధువుల రోదనలతో చేవెళ్ల ప్రభుత్వ ఆసుపత్రి మిన్నంటాయి. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, రాష్ట్ర మంత్రులు పొన్న ప్రభాకర్, దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహా, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, అదనపు డీజీపి మహేష్ భగవత్, మాజీ హోంమంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎంపీ రంజిత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కాలె యాదయ్య, మనోహర్‌రెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి, సీపీ అవినాష్ మహంతి, వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు కేఎస్ రత్నం, రోహిత్‌రెడ్డి, మహేశ్వర్‌రెడ్డి, చేవెళ్ల ఆర్డీవో చంద్రకళ, తహసీల్దార్ క్రిష్ణయ్య, బీఆర్ఎస్ యువత నేత కార్తీక్‌రెడ్డి, స్థానిక నేతలు సంఘటన స్థలానికి చేరుకుని సహాయ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

**ఊపిరి తీసిన కంకర..**



కంకరతో నిండి ఉన్న టిప్పర్ అతివేగంతో ఆర్టీసీ బస్సును ఢీకొట్టింది. దీంతో బస్సు ముందు భాగం, టిప్పర్ ముందు బాగం నుజ్జునుజ్జయింది. టిప్పర్ ఢీకొట్టిన వెంటనే బస్సు కుడి భాగంపై పడింది. కంకర బరువుకు అద్దాలు పగిలి కంకర మొత్తం బస్సులోని ప్రయాణికులపై పడింది. ప్రయాణికులు కంకరలో కూరుకుపోయారు. దీంతో ప్రయాణికులు ఊపిరాడక మృతి చెందారు.

**నడుము లోతు కంకరలో ఇరుక్కుని నరకయాతన..**



మొయినాబాద్ మండలం తోల్‌కట్టలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో మాథ్స్ కాంట్రాక్ట్ టీచర్‌గా పనిచేస్తున్న జయసుధతో పాటు మరికొందరు నడుములోతు కంకరలో ఇరుక్కుని నరకయాతన పడ్డారు. వికారాబాద్ జిల్లా కెరెల్లి గ్రామానికి చెందిన జయసుధ వికారాబాద్‌లో బస్సు ఎక్కారు. అమెతో పాటు మరో నలుగురు ఉపాధ్యాయులు ఆదే బస్సులో రావాల్సి ఉంది. వారు రాలేకపోయారు. వేరే బస్సులో వచ్చి ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. జయసుధకు కాళ్లు వాచిపోవడంతో కుటుంబ సభ్యులు నిమ్స్‌కు తరలించారు.

**ఎటు చూసినా మృతదేహాలే..**



ఘోర ప్రమాదంతో రోడ్డుపై ఎటు చూసినా మృతదేహాలే కనిపించాయి. బస్సులో నుంచి మృతదేహాలను పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వెలికి తీసి రోడ్డుపై వరుసగా పడోకోబెట్టారు. అక్కడ నుంచి చేవెళ్ల ప్రభుత్వాసుపత్రికి పోలీస్ వాహనంలో తరలించారు. పోస్టుమార్టం గది మృతదేహాలతో నిండిపోయింది.

**దారిపై గుంతను తప్పించబోయి..**

హైదరాబాద్–బీజాపూర్ రహదారిపై ఏర్పడిన గుంతలు ప్రమాదంగా మారాయి. మీర్జాపూర్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం వద్ద రోడ్డుపై పెద్ద గుంత ఉంది. టిప్పర్ డ్రైవర్ గుంతను తప్పించబోయి ఓవర్ లోడ్‌తో ఉన్న లారీ.. అదుపు తప్పి బస్సును ఢీకొట్టి ఉండవచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**ట్రాపిక్‌కు అంతరాయం..**

ఘోర రోడ్డు ప్రమాదంతో ట్రాపిక్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ట్రాఫిక్ పోలీసులు చేవెళ్లలోని ఇంద్రారెడ్డి చౌరస్తా వద్ద వాహనాలను దారి మళ్లించారు. వికారాబాద్, తాండూరు, పరిగి వెళ్లే వాహనాలను శంకర్‌పల్లి మీదుగా పంపించేశారు. ప్రమాదం జరిగిన స్థలం నుంచి రెండు వైపులా సుమారు 4 కిలో మీటర్ల మేర రోడ్డుకై వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. జేసీబీల సహాయంతో టిప్పర్, బస్సును రోడ్డు పక్కకు తొలగించి రోడ్డుపై ఉన్న కంకరను తొలగించి ట్రాపిక్‌ను క్లియర్ చేశారు.

**బస్సులో 72 మంది ప్రయాణికులు**



సుమారు సుమారు 48 మంది ప్రయాణికులు ఎక్కించుకోవాల్సి ఉండగా ఏకంగా 72 మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నారు. తాండూరు డిపోకు చెందిన టీఎస్ 34 టీఏ 6354 నంబరు గల బస్సు ఉదయం తాండూరు నుంచి ఉదయం 4.40 గంటలకు బయలు దేరింది. అక్కడ 30 మందికిపైగా ఉద్యోగులు, కళాశాలకు వెళ్లే ఉద్యోగులు, విద్యార్థులు ఎక్కారు. మొత్తం మొత్తం బస్సులో 72 మంది ప్రయాణికులతో బస్సు హైదరాబాద్‌కు బయలు దేరింది.

**15 మంది ప్రయాణికులను రక్షించిన పోలీసులు**



ప్రమాదం జరిగిన వెంటనే ఘటనా స్థలానికి పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకు న్నారు. సహాయక చర్యలు చేపట్టి 15 మంది ప్రయాణికులతో పాటు బస్సు కండక్టర్ రాధను రక్షించారు. కండక్టర్‌కు గాయాలు కావడంతో ఆమెను ప్రభుత్వాసుపత్రికి తరలించారు. సహాయక చర్యలు జరుగుతున్న సమయంలో చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్‌పైకి జేసీబి ఎక్కడంతో ఆయన ఎడమ కాలిక గాయమైంది. సీఐను చేవెళ్ల మండల కేంద్రంలోని లలిత ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.ముగ్గురు అక్కా చెల్లెళ్లు దుర్మరణం.. టిప్పర్ రూపంలో కబళించిన మృత్యువు చేవెళ్లలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్కా చెల్లెళ్లు దుర్మరణం చెందారు. తాండూరుకు చెందిన ఎల్లయ్యగౌడ్‌కు ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. డిగ్రీ పస్టియర్ చదువుతున్న నందిని, డిగ్రీ థర్డ్ ఇయర్ చదువుతున్న సాయి ప్రియ, ఎంబీఏ చేస్తున్న తనూష ప్రమాదంలో దుర్మరణం చెందారు. వీరందరు హైదరాబాద్‌లో చదువుతున్నారు. ఇటీవల అక్క వివాహ మహోత్సవం ఉంటంతో సొంతూరు తాండూరుకు వెళ్లారు. 20రోజుల క్రితం అక్క పెళ్లిలో సంతోషంతో నిండిన ఇంట్లో ముగ్గురి మృతితో విషాదం నెలకొంది. తిరుగు ప్రయాణంలో సోమవారం ఉదయం టిప్పర్ రూపంలో వచ్చిన మృత్యువు ముగ్గురిని కబళించింది. ఒకే కుటుంబంలో ముగ్గురు ఆడపిల్లలు మృతి చెందటంతో తాండూరులో విషాదాన్ని నింపింది. కుటుంబానికి కుడుపుకోత మిగిల్చింది.

**కర్నూల్ బస్సు ప్రమాదం మరువక ముందే..**



కర్నూల్ బస్సు ప్రమాద ఘటన మరువక ముందే మరో బస్సు ప్రమాదం నెలకొంది. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడలో చోటు చేసుకుంది. టిప్పర్ డ్రైవర్ అతివేగం, అజాగ్రత్తతో 19 మంది ప్రాణాలు బలిగొనడంపై రాష్ట్ర వ్యాప్తంగా విషాదాన్ని నింపింది.

### ప్రమాదంలో మృతి చెందిన వారి వీరే..

| పేరు | అడ్రస్ |
|---|---|
| కల్పన(45) | బోరబండ |
| థారీఫ్‌బాయి (44) | ధన్నారం తండ, శ్రీరాంనగర్ |
| జి.అఖిల (21) | యాలాల |
| నాగమణి(55) | భానూరు |
| గున్నమ్మ | బోరబండ |
| మంగాల హన్మంతు(44) | నిటూర్‌గ్రామం, దౌల్తాబాద్ మండలం |
| శైక్‌అలీ హుస్సేన్ | తాండూరు |
| తమస్సుమ్ | తాండూర్, మర్ఫద్ దర్గా |
| నందిని | |
| దస్తగిరి బాబ(బస్సు డ్రైవర్) | మంథటిగ్రామం,బషీరాబాద్ |
| తలియాబేగం | తాండూరు |
| 40 రోజుల బేబి | |
| కుందుగుంట బందెప్ప(42) | హజీపూర్‌గ్రామం,యాలాల |
| లక్ష్మి(35) | హజీపూర్ గ్రామం, యాలాల |
| ముస్కాన్ బేగం | తాండూరు |
| ఆకాశ్ కామ్లే | టిప్పర్ డ్రైవర్, మహారాష్ట్ర |
| సాయి ప్రియ | తాండూరు |
| తనూష | తాండూరు |
| మహిళ (గుర్తించాల్సి ఉంది) | |

### గాయపడ్డ వారు వీరే..

| | |
|---|---|
| వెన్నల | మల్కాగిగిరి |
| రవి | వికారాబాద్ |
| మహమ్మద్ యూనిస్ | తాండూరు(సన్‌సిటీలో నివాసం) |
| అనుసూజ | గొంగుపల్లి |
| సుజాత | హస్తేపూర్ |
| రాధా | తాండూరు (బస్సు కండక్టర్) |
| వెంకటయ్య | వికారాబాద్ |
| అబ్దుల్ రజాక్ | వికారాబాద్ (హైదరాబాద్‌లో నివాసం) |
| బుజ్జిబాయి | దన్నారం తండా |
| అశోక్ కుమార్‌రెడ్డి | దౌల్తాబాద్ మండలం, నీటూర్ |
| నవీన్ | యాలాల్ |
| నందిని | దారూర్ |
| శ్రీను | తాండూరు |
| బస్వరాజ్ | కోకట్, తాండూరు |
| ప్రేరణ | వికారాబాద్ |
| శ్రీసాయి | తాండూరు |
| అస్లాం | తాండూరు |
| అక్రం | తాండూరు |
| జయసుధ | కెరెల్లి |
| జగదీష్ | బీరరెడ్డిపల్లి, తాండూరు |
| అబ్దుల్ వాజిద్ | తాండూరు |

**బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండ :** మంత్రి దుద్దిళ్ల శ్రీదర్‌బాబు



బాధితుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని జిల్లా ఇంచార్జి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌రాబు తెలిపారు. చేవెళ్ల రోడ్డు ప్రమాదంపై ఆయన దిగ్ర్భాంతి వ్యక్తం చేశారు. గాయపడిన వారికి సాధ్యమైనంత వరకు మెరుగైన చికిత్స అందించాలని వైద్య, ఆరోగ్యశాఖ సీనియర్ అధికారులను ఆదేశించారు. పరిస్థితిని సమీక్షించేందుకు ఆయన సంబంధితశాఖ అధికారులతో టెలికాన్ఫరెన్స నిర్వహించారు.

**రోడ్డు ప్రమాదాన్ని రాజకీయం చేయొద్దు :** మంత్రి పొన్నం ప్రభాకర్



రోడ్డు ప్రమాదాన్ని రాజకీయం చేయొద్దని మంత్రి పొన్న ప్రభాకర్ అన్నారు. మీర్జాగూడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం దురదృష్టకమని తెలిపారు. మృతుల కుటుంబ సభ్యులతో మాట్లాడి వారి కుబుంబ స్థితిగతులను తెలుసుకున్నారు. బాధలో ఉన్న కుటుంబాలకు తన సానుబూతి వ్యక్తం చేశారు. ప్రభుత్వం తరపున అవసరమైన సాయం అందేలా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ప్రమాదంలో మృతి చెందిన మృతుల కటుంబాలకు ప్రభుత్వం తరపున రూ. 5 లక్షలు, ఆర్టీసీ తరపున రూ.2 లక్షలు ఎక్స్‌గ్రేషియ ప్రకటించారు. తక్షణమే అన్ని రకాల చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, మాజీ ఎంపి గడ్డం ప్రసాద్‌కుమార్, తాండూర్ ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి తదితరులున్నారు.

**బస్సు ప్రమాదంపై విచారణకు ఆదేశం..**

బస్సు ప్రమాదంపై విచారణకు ఆదేశించినట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. టిప్పర్ అతివేగం కారణంగా ప్రమాదం జరిగిందన్నారు. ఇంత పెద్ద ప్రమాదం జరగడం దురదృష్టకరమని పేర్కొన్నారు. రోడ్డు భద్రత అవగాహన కల్పిస్తామన్నారు. డేంజర్ స్పాట్లను గుర్తించేందుకు చర్యలు తీసుకోనున్నట్లు ఆయన చెప్పారు. ప్రమాదంలో గాయపడి పట్నం మహేందర్‌రెడ్డి మెడికల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగ్రాలతో మాట్లాడారు.

**విచారణ ప్రారంభం..**

ఘోర రోడ్డు ప్రమాదంపై పోలీసులు విచారణ ప్రారంభించారు. లాండ్ అర్డర్ డీజీ మహేష్ భగవత్ ప్రత్యేకంగా ఈ కేసును టేకప్ చేస్తున్నారు. ప్రమాదం జరిగిన తీరుపై పోలీసులు విచారిస్తున్నారు. రాజేంద్రనగర్ డీసీపీ నేతృత్వంలో విచారణ కొనసాగుతుంది. ఘటన స్థలం వద్ద క్లూస్ టీం ఆధారాలను సేకరించింది.

**ఆర్టీసీ బస్సు, లారీపై చలాన్లు..**

రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం, మీర్జాగూడ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదానికి గురైన బస్సు, టిప్పర్‌పై చలాన్లు ఉన్నట్లు ట్రాఫిక్ పోలీసులు వెల్లడించారు. ప్రమాదానికి గురైన ఆర్టీసి బస్సుపై రూ.2,305, టిప్పర్‌పై రూ.3,270 ఉన్నట్లు నిర్ధారించారు. ఈ చలాన్లు ప్రధానంగా రాంగ్ రూట్, సిగ్నల్ జంప్ చేయడంతో విధించడం జరిగిందన్నారు.

**రోడ్డు ప్రమాదం దురదృష్టకరం :** మంత్రి దామోదర రాజనర్సిహ



మీర్జాగూడ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం దురదృష్టకరమని మంత్రి దామోదర రాజనర్సింహా అన్నారు. సోమవారం ఆయన ఘటన స్థలాన్ని చేరుకుని ప్రమాదం జరిగిన తీరును పరిశీలించారు. చేవెళ్లలోని ప్రభుత్వాసుపత్రిలో చికిత్సపొందుతున్న రోడ్డు ప్రమాద బాధితులను ఆయన పరామర్శించారు.

**బీఆర్ఎస్ నిర్లక్ష్యం వల్లే రోడ్డు ఆగింది :** ఎంపి విశ్వేశ్వర్‌రెడ్డి



బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి కారణంగానే బీజాపూర్–హైదరాబాద్ రోడ్డు విస్తరణ పనులు నిలిచిపోయాయని ఎంపి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. సోమవారం చేవెళ్ల ప్రభుత్వాసుపత్రిలో మృతుల కుటుంబాలను పరామర్శించారు. పోస్టుమార్టమ్ గదిలో మృతదేహాలను చూసిన ఆయన కన్నీటి పర్యంతమయ్యారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. నిజాం సర్కార్ నాడు వేసిన రోడ్డు ఒంకర తింకరగా ఉందన్నారు. ఇప్పటికే నేషనల్ హైవే రోడ్లన్నీ విస్తరించడం జరిగిందని, హైదరాబాద్–బీజాపూర్ రహదారి మాత్రం పాలకుల నిర్లక్ష్యం కారణంగా పనులు నిలిచిపోయినట్లు, పర్యవరణ వేత్తలు కేసు వేయడంతో పనులు ఆగాయని, కేసు వీడినట్లు, పనులకు అడ్డంకులు తొలిగినట్లు, త్వరగా విస్తరణ పనులు అయ్యేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.

**ప్రధాని మోదీ ప్రగాడ సానుభూతి**



చేవెళ్లలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై ప్రధాని నరేంద్రమోదీ తీవ్ర దిగ్ర్భాంతి వ్యక్తం శారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. మృతుల కుటుంబాలకు రూ. 2లక్షలు, గాయపడిన వారికి రూ.50 వేల చొప్పున ఆర్థిక సాయం అందించనున్నట్లు తెలిపారు.

**ప్రమాదంపై సీఎం రేవంత్‌రెడ్డి దిగ్ర్భాంతి..**



రంగారెడ్డి జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్ర్భాంతి వ్యక్తం చేశారు. ప్రమాద వివరాలను ఎప్పటికప్పుడు తెలియజేయాలని జిల్లా అధికారులకు సూచించారు. క్షతగాత్రులను హైదరాబాద్‌కు తరలించి మెరుగైన వైద్యం అందించాలని సీఎస్, డీజీపీని అదేశించారు. క్షతగాత్రులకు తగిన వైద్యం అందించేందుకు గాంధీ, ఉస్మానియా ఆసుపత్రుల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పరిస్థితి విషమంగా ఉన్న వారందరినీ కాపాడేందుకు వైద్య బృందాలను అందుబాటులో ఉంచాలని, హెల్త్ ఎమర్జెన్సీ తరహాలో అత్యదిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

**ఫోటోరైటప్‌లు**

(03ఆర్‌ఆర్01) మీర్జాగూడ వద్ద బస్సును ఢీకొన్న టిప్పర్
(03ఆర్‌ఆర్02) రోడ్డు ప్రమాదంలో మృతి చెందిను ప్రయాణికులు
(03ఆర్‌ఆర్03) మృత దేహాలను కంకర నుంచి వెలికితీస్తున్న పోలీసులు, ఫైర్ సిబ్బంది, స్థానికులు
(03ఆర్‌ఆర్04) ప్రయాణికులు, స్థానికులతో ఘటన స్థలం
(03ఆర్‌ఆర్05) మృతి చెందిన 40 రోజుల బేబి
(03ఆర్‌ఆర్06) మృతి చెందిన ముగ్గురు అక్కా చెల్లెళ్లు
(03ఆర్‌ఆర్07) మృతి చెందిన అత్తా కోడళ్లు
(03ఆర్‌ఆర్08) కంకరలో ఇరుక్కుపోయిన టీచర్
(03ఆర్‌ఆర్09) గాయపడ్డ చేవెళ్ల సీఐ భూపాల్ శ్రీధర్
(03ఆర్‌ఆర్10) మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్
(03ఆర్‌ఆర్11) మాట్లాడుతున్న జిల్లా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు
(03ఆర్‌ఆర్12) మాట్లాడుతున్న మంత్రి దామోదర రాజ నర్సింహా







## అంతర్జాతీయ లఘుచిత్రోత్సవం

### లోగోను ఆవిష్కరించిన గవర్నర్




తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ఈ సంవత్సరం డిశంబరు 19 వ తేదీ నుండి 21వ తేదీ వరకూ ప్రసాద్ ఐమాక్స్‌లో జరగనున్న తొలి హైదరాబాద్ అంతర్జాతీయ లఘుచిత్రోత్సవం లోగోను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మ సోమవారం నాడు గవర్నర్ దర్బార్ హాలులో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ అంతర్జాతీయ లఘుచిత్రోత్సవం ఛీఫ్ పాట్రన్ జాతీయ అవార్డు గ్రహీత, ప్రముఖ సినీ దర్శకులు సి ఉమా మహేశ్వరరావు, లఘు చిత్రోత్సవ నిర్వాహకులు దాదా సాహెబ్ ఫాల్కే స్కూల్ ఆఫ్ ఫిలిం స్టడీస్ ప్రిన్సిపల్ నందన్ బాబు, తెలంగాణ రాష్ట్ర చలన చిత్ర అభివృద్ధి సంస్థ కార్యనిర్వహక అధికారి ప్రియాంకలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ లఘుచిత్రాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దేశవ్యాప్తంగా పలు చలనచిత్రోత్సవాలు జరుగుతున్నా ఈ స్థాయిలో అంతర్జాతీయ లఘు చిత్రోత్సవం నిర్వహించబూనుకోవటం పట్ల గవర్నర్ నిర్వాహకులను అభినందించారు. హైదరాబాద్ సంస్కృతీ సాంప్రదాయాలకు ఈ లోగో దర్పణం పడుతోందని ఆయన ప్రశంసించారు. భారతీయ చలన చిత్ర పరిశ్రమలో హైదరాబాద్కు విశేషమైన స్తానం ఉందని, ఈ లఘుచిత్రోత్సవాల ద్వారా నగరం కొత్తదనాన్ని సంతరించుకోవాలని ఆయన ఆకాంక్షించారు. దేశం ఎదుర్కొంటున్న అనేక సమస్యల గురించిన ప్రాధమిక అవగాహన కల్పించేందుకు లఘుచిత్రాలు కీలకమైన సాధనంగా మారాలని గవర్నర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ చలనచిత్ర అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రియాంక మాట్లాడుతూ దేశంలో ఈ స్థాయిలో లఘుచిత్రాలకు ప్రాధాన్యత ఇచ్చి ప్రత్యేకంగా మూడు రోజులపాటు ఉత్సవాలు నిర్వహించటం ఇదే మొదటిసారని, రానున్న కాలంలో హైదరాబాద్ను అంతర్జాతీయ చలనచిత్ర యవనికలో ఓ ప్రాధాన్యత కలిగిన కేంద్రంగా అభివృద్ధి చేయటానికి ఈ లఘుచిత్రోత్సవాలు ఉపయోగపడతాయని అన్నారు. రానున్న కాలంలో భారదేశంలోనే హైదరాబాద్ను చలనచిత్ర హబ్గా అభివృద్ధి చేసేందుకు చలన చిత్ర అభివృద్ధి సంస్థ నిర్విరామంగా కృషి చేస్తోందని, దేశంలోనే అత్యధిక సంఖ్యలో ఫిలిం స్క్రీన్లు హైదరాబాద్లోనే ఉన్నాయని ఆమె అన్నారు. ఈ అంతర్జాతీయ లఘుచిత్రోత్సవాల నిర్వహణలో తెలంగాణ చిలన చిత్ర అభివృద్ధి సంస్థ ప్రధాన భాగస్వామిగా ఉండటం ఎంతో సంతోషించదగ్గ విషయమని, ఈ ఉత్సవాలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు.లఘుచిత్రోత్సవం ఛీఫ్ పాట్రెన్ సి ఉమా మహేశ్వరరావు మాట్లాడుతూ, డిశంబరు 19 నుండి 21 మధ్య నిర్వహించబోతున్న ఈ లఘు చిత్రోత్సవాలు ఆధునిక ప్రపంచ సంస్కృతితో తెలంగాణ సంస్కృతి పెనవేసుకోవడానికి ఓ వేదికగా ఉంటుందనీ, తెలంగాణ రాష్ట్రంలో విస్తృతంగా సాంస్కృతిక ఉత్పత్తులు, లఘుచిత్రాలు నిర్మించే యువతకు. ఈ ఉత్సవాలు అద్భుతమైన అవకాశాలను కల్పించనున్నాయని, ఈ సందర్భంగా సినీ రంగ నిపుణులతో జరిగే ప్యానెల్ చర్చల్లో చలన చిత్ర కౌశలానికి సంబంధించిన ఎన్నో విషయాలు చర్చించనున్నట్లు ఉమా మహేశ్వరరావు తెలిపారు.

# ఏమిటీ వెట్టిచాకిరి

● ప్రభుత్వ శాఖల్లో నడిపే అద్దె వాహనాల డ్రైవర్ల వేతనాలు నిలపివేత ● వాహనాల యజమానుల బకాయిలు చెల్లించాలి
● 9 నెలల వేతనాలు, బకాయి బిల్లులు వెంటనే విడుదల చేయాలి
● బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య



తెలంగాణ బ్యూరోప్రతినిధి : కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అద్దె వాహనాల యజమానుల బిల్లులు బకాయిలు పెట్టి డ్రైవర్లతో వెట్టిచాకిరి చేయించుకోవడం అత్యంత దుర్మార్గమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం విద్యానగర్లోని బీసీ భవన్ వద్ద ప్రభుత్వ శాఖల్లో నిర్వహించే అద్దె వాహనాల యజమానులు, డ్రైవర్లు బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్యను కలిసి తమ గోడును వెళ్లబుచ్చుకున్నారు. అనంతరం వాణిజ్య పన్నుల శాఖ కార్యాలయం ముందు అద్దె వాహనాల డ్రైవర్లు, యజమానులు, పది నెలలుగా పెండింగ్ బిల్లులు కోసం నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజు, రాంబాబు, గోవింద్, నవీన్, శ్రావణ్, సతీష్, ముజాహిద్, జానయ్య, అశోక్ , కుమార్, మురళి, నరసింహ, వెంకటయ్య, శ్రీనివాస్ రెడ్డి, చెల్మాపూర్ రాజు, వలిమెల బాల్ నరసింహ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ గత 9నెలలుగా అద్దె వాహనాలు నడిపే డ్రైవర్ల వేతనాలు ఇవ్వకపోవడం ప్రభుత్వ వైఫల్యాన్ని తెలియజేస్తుందన్నారు. ప్రభుత్వ శాఖల్లోని లక్షలాది పోస్టులు ఖాళీగా ఉన్నా..వాటిని భర్తీ చేయకపోగా..మరో వైపు ప్రైవేటు రంగంలో ఉద్యోగాలు రావడం లేదని ప్రభుత్వాని అద్దె వాహనాలు నిర్వహించే డ్రైవర్లకు వేతనాలు ఇవ్వకుంటే..వారి కుటుంబాలు ఎలా గడుస్తాయని ప్రశ్నించారు. కాంట్రాక్టర్లకు కోట్లాది రూపాయల బిల్లులు చెల్లిస్తున్న ప్రభుత్వం అద్దెవాహనాల డ్రైవర్ల వేతనాలు నిలిపివేయడం సిగ్గుచేటని వమర్శించారు. వేతనాల బకాయిలతో ఆయా డ్రైవర్ల కుటుంబాలు పస్తులుంటున్నాయని తెలిపారు. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతూ..నూతన ప్రాజెక్టులకు శంఖుస్థాపనలు చేయడం అభినందనీయమైనా..ఈ అద్దె వాహనాల డ్రైవర్ల వేతనాల బకాయిలు చెల్లించకపోవడం అత్యంత బాదాకరమని తెలిపారు. ఇప్పటికైనా వారి బకాయి బిల్లులు వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని, వాహనాలను సైతం నిలిపివేస్తామని కృష్ణయ్య హెచ్చరించారు.

## జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ విజయం ఖాయం

● ఏ ఒక్క నాయకులు కూడా ఎలాంటి నిర్లక్ష్యం వద్దు ● ఎన్నికల వ్యూహాలు పకడ్బందీగా ఉండాలి టీపీసీసీ అధ్యక్షులు మహేశ్ గౌడ్




తెలంగాణ బ్యూరోప్రతినిధి : జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయం అని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. గాంధీ భవన్లో జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఇన్చార్జ్‌తో ఆయన సమావేశమై, ఎన్నికల వ్యూహాలపై కీలక సూచనలు చేశారు. మహేశ్ గౌడ్ మాట్లాడుతూ.. "ఇది చాలా కీలకమైన సమయం. ఈ వారం రోజులు ఎన్నికల ఫలితాలను నిర్ణయించే రోజులు. ప్రతి నాయకుడు తన బాధ్యతను పూర్తిగా నిర్వర్తించాలి. చిన్న నిర్లక్ష్యం కూడా చేయకూడదు," అని స్పష్టం చేశారు. రెండు సంవత్సరాలుగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసిందని తెలిపారు. "మనం చేసిన అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజల్లో పెద్ద ఎత్తున ప్రచారం చేస్తే, మన విజయాన్ని ఎవరూ ఆపలేరు," అని ఆయన అన్నారు. అలాగే, ఇంటింటి ప్రచారం, వీధి స్థాయి ప్రచారంలో పార్టీ నాయకులు మరింత చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. "మీరందరూ అనుభవజ్ఞులైన నాయకులు. ప్రజలను కాంగ్రెస్ వైపు ఎలా నడిపించాలో మీకు బాగా తెలుసు. గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ అభ్యర్థిలా పని చేయాలి. ఫలితం మనకు అనుకూలంగానే వస్తుంది, మంచి మెజారిటీతో గెలుస్తాం," అని మహేశ్ గౌడ్ విశ్వాసం వ్యక్తం చేశారు.



"ఆత్మలో నివసించే ఈకలతో కూడినది ఆశ."
- ఎమిలి డికిన్సన్



ఒకరిని ప్రేమించడం అంటే దేవుడు వారిని ఉద్దేశించిన విధంగా చూడటం.
- ఫ్యూచర్ దోస్తోవ్ స్కీ



"చీకటి రాత్రి కూడా ముగుస్తుంది మరియు సూర్యుడు ఉదయిస్తాడు."
- విక్టర్ హ్యూగో






# నిజామాబాద్ పార్లమెంట్ ముఖచిత్రం



# పరిష్కారానికి నోచుకోని ప్రధాన సమస్యలు



నిజామాబాద్ పార్లమెంటు పరిధిలో ప్రధాన సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. బిజెపి పార్టీ నుండి రెండుసార్లు ఎంపీగా గెలుపొందిన ధర్మపురి అరవింద్ ప్రతిపక్ష పార్టీల నాయకులను ఘాటుగా విమర్శించడమే తప్ప సమస్యల పరిష్కారానికి చొరవ చూపడం తక్కువే అన్న ఆరోపణలు పార్లమెంటు పరిధిలో వినిపిస్తున్నాయి. నిజామాబాద్ పార్లమెంటులో 7 అసెంబ్లీ నియోజక వర్గాలు ఉన్నాయి. యాదృచ్ఛికంగా అన్ని స్థానాలు జనరల్ కు కేటాయించారు. జగిత్యాల, కోరుట్ల, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యేలు ప్రముఖ వైద్యులుగా కొనసాగుతున్నారు. బోధన్, బాల్కొండ ఎమ్మెల్యేలకు గతంలో మంత్రులుగా పనిచేసిన అనుభవం ఉంది. కోరుట్ల, ఆర్మూర్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో మొదటిసారి అడుగు పెట్టారు. నిజామాబాద్ అర్బన్, ఆర్మూర్ ఎమ్మెల్యేలు బిజెపి నుండి గెలుపొందారు. జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ బిఆర్ఎస్ నుండి గెలిచి అభివృద్ధి కోసం ముఖ్యమంత్రితో కలిసి పనిచేస్తానని కాంగ్రెస్ లో చేరారు. బిఆర్ఎస్ పార్టీ నుండి ఇద్దరు ఎమ్మెల్యేలు పనిచేస్తున్నారు. ఏడు అసెంబ్లీ స్థానాల్లో ముగ్గురు

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ఎమ్మెల్యేలు ఇద్దరు, ఎంపీ ధర్మపురి అరవింద్ బిజెపి నుండి గెలుపొందారు. అయినప్పటికీ కేంద్రం నుండి నిధులు కేటాయించడానికి ఎంపీ అరవింద్, రాష్ట్రం నుంచి అభివృద్ధి కోసం నిధులు తీసుకురావడానికి ముగ్గురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు విఫలమవడంతో నిజామాబాద్ పార్లమెంట్ పరిధిలో అభివృద్ధి అంతంత మాత్రమే ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. పసుపు బోర్డు ఏర్పాటు చేసి తీరుతామని 2019 లో మొదటిసారి ఎంపీగా గెలిచిన ధర్మపురి అరవింద్ రెండవసారి గెలుపొందిన తర్వాతే పసుపు బోర్డు తీసుకురాగలిగారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కోరుట్ల నుండి బిజెపి అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిపాలైన ధర్మపురి అరవింద్ పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీగా గెలుపొందినప్పటికీ పార్లమెంట్ పరిధిలో పూర్తిస్థాయిలో పట్టు సాధించి సమస్యలు గుర్తించి పరిష్కరించడంలో విఫలమవుతున్నారని, స్థానిక బిజెపి నాయకులకు అందుబాటులో ఉండకపోవడంతో పార్టీ కార్యకర్తల్లో అంతర్గత కుమ్ములాటలు ఎక్కువై పార్లమెంటు పరిధిలోని అసెంబ్లీ స్థానాల్లో బిజెపి పార్టీ మనుగడ ప్రశ్నార్థకంగా మారే పరిస్థితులు నెల కొన్నాయి. ఎంపీ ధర్మపురి అరవింద్ వైఖరితో బిజెపి లో సీనియర్ నాయకులు కూడా పార్టీ కార్యక్రమాల్లో అంటి ముట్టనట్టు వ్యవహరిస్తున్నారని చర్చ కొనసాగుతుంది.

**సూర్య నిజామాబాద్ జిల్లా బ్యూరో, జగిత్యాల జిల్లా బ్యూరో**

## నిజామాబాద్ రూరల్ - రేకులపల్లి భూపతిరెడ్డి



నిజామాబాద్ రూరల్ అసెంబ్లీ స్థానానికి ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్ రేకులపల్లి భూపతి రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుండి తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. బిఆర్ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ పై గెలుపొందిన భూపతి రెడ్డి 2015లో బిఆర్ఎస్ పార్టీ నుండి నిజామాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2018లో బిఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరి ఎమ్మెల్యేగా ఓటమిపాలయ్యారు. 2023లో కాంగ్రెస్ నుండి పోటీ చేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. అయితే నియోజకవర్గ పరిధిలో రోడ్లు, డ్రైనేజీ సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదని విమర్శలు ఉన్నాయి. ఇక్కడ రైతులు పంటలు పండించే దానికి బోరు బావులే దిక్కు కాగా సిరికొండ మండలం కొండపూర్ అటవీ ప్రాంతంలో ప్రాజెక్టు నిర్మిస్తే రైతులకు మేలు చేసినట్లు అవుతుందని అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ కూడా తీసుకొని చెరువులు నింపినట్లైతే పంటల సాగు ఎక్కువ అవుతుంది ఆ దిశగా పాలకులు చొరవ చూపాలని స్థానికులు కోరుతున్నారు.

## జగిత్యాల (జనరల్) - డాక్టర్ సంజయ్ కుమార్



బిఆర్ఎస్ పార్టీ నుండి రెండుసార్లు ఎమ్మెల్యేగా సంజయ్ కుమార్ గెలుపొం దారు. 2023లో కాంగ్రెస్ హవా కొనసాగుతున్న నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు టి. జీవన్ రెడ్డి పై గెలుపొంది నియోజకవర్గ అభివృద్ధి కోసం అని చెప్పుకుంటూ కాంగ్రెస్ పార్టీలో చేరారు. అయితే ఇక్కడ జీవన్ రెడ్డి, సంజయ్ కుమార్ ల మధ్య కొనసాగుతున్న వార్ నేపథ్యంలో కాంగ్రెస్ కార్యకర్త ల్లో అయోమయ పరిస్థితులు నెలకొన్నాయి. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ వెంట ఉన్న వారందరూ బిఆర్ఎస్ పార్టీకి చెందినవారు కావడం వల్ల నియోజకవర్గంలో బిఆర్ఎస్ పాలన కొనసాగుతుందనే విధంగా ఇక్కడ పరిస్థితులు కనిపిస్తున్నాయి. నియోజకవర్గ కేంద్రంలో యావర్ రోడ్డు విస్తరణ, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం, నిలిచిపోయిన మెడికల్ కళాశాల భవన నిర్మాణం పనులు, సొంత భవనాలు లేని హాస్టల్లు, మాస్టర్ ప్లాన్ అమలుకు అవరోధాలు వంటి ప్రధాన సమస్యలు పరిష్కరించడంలో ఎమ్మెల్యే ఫెయిల్ అయ్యారన్న వాదన వినిపిస్తోంది.

## నిజామాబాద్ అర్బన్ (జనరల్) ధన్ పాల్ సూర్యనారాయణ



నిజామాబాద్ అర్బన్ అసెంబ్లీ స్థానానికి ధన్‌పాల్ సూర్య నారాయణ బిజెపి నుండి పోటీ చేసి బిఆర్ఎస్ అభ్యర్థి బీగాల గణేష్ గుప్తపై గెలుపొందారు. కేంద్రంలో అధి కారంలో ఉన్న బిజెపి నుండి ధర్మపురి అరవింద్ ఎంపిగా గెలిచినప్పటికీ నియోజకవర్గంలో అభివృద్ధి అంతంత మాత్రమే కొనసాగు తుందని విమర్శలు ఉన్నాయి. మామిడిపల్లి రైల్వే బ్రిడ్జి, నిజామాబాద్ నగరంలో నిర్మిస్తున్న రైల్వే బ్రిడ్జి నిర్మాణం పనులు నత్త నడకన కొనసాగుతున్నాయి. వర్షాలు కురిస్తే నిజామాబాద్ పట్టణంలో ఇండ్లలోకి నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గత సంవత్సరం పట్టణంలోని మెయిన్ సిటీ సాయినగర్‌లో భారీ వర్షాలు కురిసి డ్రైనేజీ నీరు రోడ్లపై చేరడంతో మూడు సంవత్సరాల పాప డ్రైనేజీలో కొట్టుకుపోయి మృతి చెందింది. అయినప్పటికీ డ్రైనేజీల నిర్మాణం చేపట్టడంలో ప్రజాప్రతినిధులు విఫలమయ్యారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బిజెపి ఎమ్మెల్యే కావడంతో సీఎంఆర్ఎఫ్ కూడా దరఖాస్తు చేసిన వారిలో 10% మందికి మాత్రమే వస్తున్నాయని ఇది కనీసం 50% వరకు పెంచడంలో స్థానిక ఎమ్మెల్యే వైఫల్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుందని వాదన వినిపిస్తోంది.

## బోధన్ (జనరల్) - ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి



ఇక్కడి ఎమ్మెల్యే ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి 1999, 2004, 2009 లో వరుసగా ఎమ్మెల్యేగా గెలుపొంది హ్యాట్రిక్ సాధించారు. 2009లో వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పు డు నీటిపారుదల శాఖ మంత్రిగా పని చేసిన అనుభవం ఉంది. తాజా గా శుక్రవారం ప్రభుత్వ సలహాదారుగా కూడా నియమించారు. 2023లో బిఆర్ఎస్ అభ్యర్థి షకీల్‌పై గెలుపొందిన ప్రొద్దుటూరి సుదర్శన్ రెడ్డి నియోజకవర్గంలో దీర్ఘకాలిక సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపలేకపోయారని అపవాదు మూటకట్టుకున్నారు. నిజాం షుగర్ ఫ్యాక్టరీ పునః ప్రారంభం కోసం ఎన్నో నెలలుగా ఎదురుచూస్తున్నప్పటికీ అది కలగానే మిగిలిపోయే పరిస్థితి నెలకొంది. నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజీలు ప్రధాన సమస్యలుగా మిగిలిపోయాయి. రాష్ట్ర సరిహద్దు నియోజకవర్గమైన బోధన్‌కు మహారాష్ట్ర నుండి రవాణా, వ్యాపార లావాదేవీలు ఎక్కువగా ఉంటాయి. అధికార కాంగ్రెస్‌లో ఎమ్మెల్యేగా ఉండి గతంలో మంత్రిగా పనిచేసిన అనుభవం ఉన్న సుదర్శన్ రెడ్డి స్థానిక సమస్యల పరిష్కారానికి బడ్జెట్ కేటాయిం చడంలో వెనుకంజలోనే ఉండటం వల్లనే ఇంకా ప్రధాన సమస్యలు అలాగే మిగిలిపోయాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

## కోరుట్ల(జనరల్)-డాక్టర్ కల్వకుంట్ల సంజయ్



కోరుట్ల నియోజకవర్గం నుండి మూడుసార్లు ఎమ్మెల్యే గా గెలుపొంది హ్యాట్రిక్ సాధించిన కల్వకుంట్ల విద్యా సాగర్ రావు తనయుడు డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ 2023లో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ అభ్యర్థి జువ్వాడి నర్సిం గ రావుపై ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఎన్నికల్లో పోటీ చేయకముందు నుండే నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకునేవారు. అయితే ఎమ్మెల్యేగా గెలుపొం దినప్పటికీ ప్రతిపక్షంలో ఉండటం వల్ల కోరుట్ల నియోజకవర్గానికి అభివృద్ధి నిధులు అంతంత మాత్రమే కేటాయిం పు జరుగుతుందని నియోజకవర్గంలో చర్చ కొనసాగుతుంది. ఎమ్మెల్యేగా ఓడిన జువ్వాడి నరసింగరావు అతని సోదరుడు కృష్ణరావులు నియోజక వర్గంలో అన్నదికార ఎమ్మెల్యేలుగా కొనసాగుతున్నారన్న వాదన వినిపిస్తోం ది. అభివృద్ధి నిధుల కేటాయింపు నుండి సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ వరకు ఎమ్మెల్యే కంట్రోల్లో లేకుండా పోతున్నాయని విమర్శలు వినిపిస్తు న్నాయి. షాడో ఎమ్మెల్యేల కనుసన్నల్లో పాలన అస్తవ్యస్తంగా మారింది.

## బాల్కొండ (జనరల్) వేముల ప్రశాంత్ రెడ్డి



బాల్కొండ నియోజకవర్గంలో వేముల ప్రశాంత్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి ముత్యాల సునీల్ రెడ్డిపై ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2018లో బిఆర్ఎస్ నుండి ఎమ్మెల్యేగా గెలుపొంది రోడ్డు భవనాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రిగా పనిచేశారు. గతంలో మంత్రిగా పనిచేసినప్పటికీ ఇక్కడి ప్రధాన సమస్యలకు పరిష్కారం చూపించలేకపోయారు. ప్రస్తుతం ప్రతిపక్ష బిఆర్ఎస్ ఎమ్మెల్యేగా అభివృద్ధి కోసం నిధులు రాబట్ట లేకపోతున్నారని నియోజకవర్గంలో విమర్శలు వినిపిస్తున్నాయి. నియోజకవర్గ కేంద్రంలో మినీ స్టేడియం ఏర్పాటు కాగితాలకే పరిమితమయ్యింది. ఈ నియోజకవర్గ పరిధిలోనే పోచంపాడు ప్రాజెక్టు ఉన్నప్పటికీ మిషన్ భగీరథ నీళ్లు కూడా ఇక్కడి ప్రజలు పొందలేక తాగునీరు డబ్బులు వెచ్చించి కొనుగోలు చేస్తున్నారు. బీమ్‌గల్‌లో బస్ డిపో ఏర్పాటు కలగానె మిగిలింది.

## ఆర్మూర్ (జనరల్) పైడి రాకేష్ రెడ్డి



ఆర్మూర్ నియోజకవర్గం నుండి పైడి రాకేష్ రెడ్డి తొలిసారి ఎమ్మెల్యేగా గెలుపొందారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొద్దుటూరు వినయ్ రెడ్డి పై బిజెపి నుండి గెలిచిన పైడి రాకేష్ రెడ్డికి రాజకీయపరంగా అంతగా అనుభవం లేకపోవడంతో నియోజకవర్గ సమస్యల పరి ష్కారం దిశగా దృష్టి సారించడం లేదని లేకపో తున్నారన్న వాదన వినిపిస్తోంది. ఎంపీ అరవింద్ పైడి రాకేష్ రెడ్డి ఇద్దరు బిజెపికి చెందిన వారే అయినప్పటికీ కేంద్ర ప్రభు త్వం నుండి అభివృద్ధికి నిధుల కేటాయింపు సాధించడంలో విఫలమవు తున్నారని నియోజకవర్గంలో చర్చ కొనసాగుతోంది. మరోవైపు ఆర్మూర్ నియోజక వర్గం వాణిజ్య పంటలకు పెట్టింది పేరు కాగా ఈ ప్రాంత రైతులు పసుపు ఎక్కువగా పండిస్తారు. అయితే పసుపు బోర్డు నిజామాబాదులో ఏర్పాటు చేయడంతో ఇక్కడి రైతులకు ఇబ్బందిగా మారింది. పసుపు బోర్డు ఇక్కడ ఏర్పాటు చేసినట్లయితే రైతులకు సౌకర్యవంతంగా ఉండేదన్న అభిప్రా యాలు వ్యక్తమవుతున్నాయి.



Muthoottu Mini Financiers

Registered Office: 65/623-K, Muthoottu Royal Towers, Kaloor, Kochi, Kerala - 682017

CIN: U65910KL1998PLC012154 GSTIN: 36AABCM5994M1ZS

**GOLD AUCTION NOTICE**

దిగువ ఇవ్వబడిన శాఖలలో పేర్కొన్న గోల్డ్ లోన్ నంబర్ల ద్వారా తమ ఆభరణాలను తాకట్టు పెట్టిన సంబంధిత, నిర్దిష్ట రుణగ్రహీతల సమాచారం కోసం ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది.
పలు సార్లు రిమైండర్లు పంపినప్పటికీ, మరియు రిజిస్టర్డ్ లేఖలా ద్వారా సమాచారం ఇచ్చినప్పటికీ వారి మీరిన రుణ ఖాతాలను రెడీమ్ చేయడంలో విఫలమైన డిఫాల్ట్ వినియోగదారుల బంగారు ఆభరణాల వేలం క్రింది విధంగా నిర్వహించబడుతుంది. వేలం సంబంధిత శాఖలో(శాఖ వేలం తేదీ) ఉదయం 10.00 గంటలకు నిర్వహించబడుతుంది. నిర్దేశించిన తేదీన శాఖ స్థాయిలో వేలం విజయవంతంగా జరగనట్లయితే, అదే జిల్లా వేలం కేంద్రాల్లో ఆమోదిత వేలం నిర్వాహకుల సమక్షంలో ప్రజా వేలం / ఈ-వేలం రూపంలో క్రింది తేదీలలో నిర్వహించబడుతుంది, తద్వారా బాకీ మొత్తాన్ని వసూలు చేయగలము.
ఈ షెడ్యూల్ ప్రకారం వేలం పూర్తికాకపోతే, ఎటువంటి అదనపు నోటీసు లేకుండా, అదే నిబంధనలు మరియు షరతుల ప్రకారం తదుపరి తేదీలలో కొనసాగించబడుతుంది. వేలం తేదీలలో మార్పులు ఉన్నచో, సంబంధిత శాఖలు / వేలం కేంద్రాలలో ప్రదర్శించబడతాయి.

**BHADRADRI KOTHAGUDEM DISTRICT AUCTION:** MUTHOOTTU MINI FINANCIERS LIMITED 12-2-109/1 GROUND FLOOR, BUS STAND ROAD, OPP:VIJAYA BHASKARA THEATRE MAIN ROAD BHADRACHALAM,KOTHAGUDEM DISTRICT TELANGANA 507111 **AUCTION DATE: 01.12.2025**
**TLG-BHADRACHALAM:** 512618515, 512618569, 512618618, 512618632, 512618712, 512618738, 512618752, 512618768, 512618769, 512618775, 512618810, 512618839, 512618864, 512618877, 512618914, 512618915, 512618943, 512618980, 512619000, 512619091, 512619130, 512619143, 512619144, 512619160, 512619164, 512619167, 512619256, 512619294, 512619295, 512619334, 512619346, 512619463, 512619485, 512619497, 512619559, 512619573, 512619578, 512619588, 512619667, 512619673, 512619689, 512619718, 512619745, 512619758, 512619779, 512619815, 512619839, 512619861, 512619873, 512619874, 512619884, 512619892, 512619901, 512619903, 512619941, 512620017, 512620030, 512620048, 512620081, 512620087, 512620096, 512620122, 512620188, 512620265, 512620391, 512620432, 512620477, 512620495, 512620548, 512620687, 512620711, 512620715, 512620716, 512620791, 512620820, 512620859, 512620866, 512620908, 512621032, 512621085, 512621114, 512621195, 512621249, 512621251, 512621274, 512621287, 512621323, 512621374, 512621446, 512621465, 512621516, 512621553, 512621564, 512621652, 512621667, 512621695, 512621714, 512621723, 512621727, 512621743, 512621751, 512621767, 512621780, 512621848, 512621870, 512621892. **TLG-MANUGURU:** 733. **TLG-PALONCHA:** 37501, 37670, 38087, 38125, 38153, 38169, 38184, 38306, 38512, 38546, 39023, 39131, 39386, 39490, 39510.
**HANAMKONDA DISTRICT AUCTION:** MUTHOOTTU MINI FINANCIERS LIMITED H NO 2/11/314 1ST FLOOR SHRIRAMA NILAYAM GOPALAPURAM ROAD 100 FT ROAD HANAMKONDA WARANGAL TELANGANA HANAMKONDA WARANGAL TELANGANA 506009 **AUCTION DATE: 02.12.2025**
**TLG-DABALA CROSS RD:** 36651, 36666, 36689, 36716, 36720, 36746, 36800, 36885, 37042, 37045, 37092, 37105, 37109, 37167, 37177, 37264, 37267, 37268, 37276, 37291, 37297, 37311, 37414, 37423, 37520, 37552, 37611, 37626, 37695, 37704, 37748, 37801, 37803, 37806, 37858, 37932, 37933, 37972, 37974, 37994, 38033, 38038, 38093, 38146, 38157, 38255, 38454, 38479, 38506, 38507, 38593, 38641, 38723, 38740, 38791, 38806, 38851, 38890, 38918, 39056, 39058, 39156, 39240, 39264, 39279, 39282, 39283, 39351, 39357, 39358, 39359, 39360, 39373, 39393, 39409, 39428, 39453. **TLG-GOPALAPURAM RD:** 23786, 23957, 24092, 24243, 24532, 24547, 24562, 24618, 24631, 24851, 24888, 24903, 24943, 24962, 25011, 25077, 25223, 25245, 25249, 25251, 25325, 25344, 25424, 25427. **TLG-KAZIPET:** 7934, 8085, 8184, 8257, 8419, 8425, 8431, 8480, 8679, 8734, 9144, 9162, 9183. **TLG-MULAGU ROAD:** 14621, 14622, 14658, 14752, 14771, 14826, 14839, 14858, 15022, 15156, 15187, 15206. **TLG-NAIM NAGAR:** 44528, 44557, 44631, 44647, 44797, 44839, 44921, 44967, 44991, 45010, 45057, 45063, 45081, 45118, 45393, 45407, 45435, 45451, 45502, 45603, 45631, 45836, 45951, 46072, 46087, 46188, 46269, 46330, 46378, 46437, 46551, 46688, 46699, 46764, 46991, 47045, 47083, 47085. **TLG-NAKAL GUTA RD:** 19154, 19155, 19184, 19187, 19225, 19317, 19367, 19388, 19446, 19822, 20104.
**HYDERABAD DISTRICT AUCTION:** MUTHOOTTU MINI FINANCIERS LIMITED SHOP NO 5 AND 8 KANAKADURGA COMPLEX K P H B COLONY 3RD PHASE KUKATPALLY HYDERABAD HYDERABAD TELANGANA 500072 **AUCTION DATE: 24.11.2025**
**TLG-AMBERPET** : 30002066, 30002110, 30002144. **TLG-HIMAYAT NAGAR:** 30007946, 30008052. **TLG-JAWAHAR NAGAR:** 705209399, 705209451, 705209453, 705209454, 705209456, 705209530, 705210476. **TLG-KPHB PHASE-I:** 705306154, 705306155, 705306156, 705306224, 705306273, 705306375, 705306490, 705306529, 705306543, 705306639. **TLG-LAXMI NAGAR:** 18650, 18684, 18686, 19044, 19257, 19337, 19391, 19397, 19516. **TLG-NEW BOWENPALLY:** 7862, 7896, 7960, 8035, 8132, 8133, 8172. **TLG-PADMA RAO NAGAR:** 706211473, 706211535, 706211637, 706211645, 706211771, 706211969, 706212002, 706212019, 706212042, 706212057, 706212173, 706212355, 706212410, 706212463, 706212860, 706213121. **TLG-PG-ROAD:** 55203723, 55203730, 55203738, 55203775, 55203886, 55204085, 55204158, 55204171, 55204200, 55204208, 55204266. **TLG-SANATH NAGAR:** 15641, 15679, 15706, 15771, 15773, 15788, 15819, 15854, 15863, 15878, 15919, 15944, 15952, 15984, 16002, 16004, 16031, 16075. **TLG-SOMAJIGUDA:** 11476, 11583, 11697, 11771, 11774, 13258, 13278, 13291, 13292, 13293, 13299, 13578, 13580, 13581, 13584, 13644, 13770, 13805, 13870, 13874, 13963, 14275, 14276, 14295, 14298, 14406, 14414, 14475, 14478, 14505, 14513, 14514, 14552, 14568, 14579, 14606. **TLG-WEST MARREDPALY:** 8987, 9052, 9151, 9173, 9225, 9246, 9273, 9274.
**JANGAON DISTRICT AUCTION:** MUTHOOTTU MINI FINANCIERS LIMITED H NO:2-6-5,ALLADI MAHESHWAR RAO COMPLEX,NEHRU PARK ROAD,JANGAON-TELANGANA 506167 **AUCTION DATE: 03.12.2025**
**TLG-JANGAON:** 25773, 25783, 25847, 26150, 26221, 26317, 26367.
**JOGULAMBHA GADWAL DISTRICT AUCTION:** MUTHOOTTU MINI FINANCIERS LIMITED H NO 7 10 23 LINGAMBHAG COLONY RAJIV MARGH GADWAL MAHABUB NAGAR TELANGANA 509125 **AUCTION DATE: 20.11.2025**
**TLG-GADWAL:** 593
**KAMAREDDY DISTRICT AUCTION:** MUTHOOTTU MINI FINANCIERS LIMITED,D NO 5-8-70,NEW BUS STAND OPPOSITE,SRIRAMNAGAR COLONY,KAMAREDDY,TELANGANA-503111 **AUCTION DATE: 21.11.2025**
**TLG-BANSWADA:** 95. **TLG-KAMAREDDY:** 129, 204, 229.
**KARIMNAGAR DISTRICT AUCTION:** MUTHOOTTU MINI FINANCIERS LIMITED; D.NO 7-2-401, GROUND FLOOR, PAVAN COMPLEX,, VEMULAWADA ROAD, OPP : VASARA HOSPITAL, MANKAMMATHOTA,KARIMNAGAR DISTRICT, TELANGANA - 505001 **AUCTION DATE: 04.12.2025**
**TLG-HUZURABAD:** 79. **TLG-JAMMIKUNTA:** 9979, 9996, 10004, 10021, 10022, 10075, 10211, 10247, 10278, 10314, 10322, 10336, 10369, 10387, 10427, 10446, 10448, 10483, 10520, 10537, 10562, 10574, 10599, 10600, 10620, 10628, 10630, 10631, 10637, 10656, 10672, 10691, 10692, 10802, 10822, 10824, 10829, 10852, 10864, 10909, 10933, 10941, 10951, 10960, 10961, 10992, 10996, 10998, 11025, 11029, 11032, 11034, 11048, 11085, 11138, 11337, 11524, 11535, 11564, 11583, 11594, 11599, 11613, 11620, 11623, 11640, 11651, 11652, 11664, 11671, 11738, 11841, 11982, 12026, 12101. **TLG-KAMAN CHOWRASTA:** 739, 761, 1003, 1013, 1094. **TLG-MANKAMMATHOTA:** 5934, 6156, 6189, 6261, 6315, 6433, 6602, 6652, 6726, 6736.
**KHAMMAM DISTRICT AUCTION:** MUTHOOTTU MINI FINANCIERS LIMITED H NO 8 -3- 216 1ST FLOOR WYRA ROAD NEAR HDFC BANK WYRA ROAD KHAMMAM KHAMMAM TELANGANA 507001 **AUCTION DATE: 05.12.2025**
**TLG-GANDHI CHOWK:** 5937, 5972, 5974, 6019, 6057, 6061, 6093, 6183, 6257, 6295, 6335, 6352, 6361, 6363, 6463, 6526. **TLG-JAMMIBANDA:** 41703, 41729, 41788, 41810, 41817, 42067, 42070, 42189, 42230, 42231, 42443, 42483, 42630, 42693, 42972, 43096, 43203, 43316, 43317, 43371, 43372, 43410, 43517, 43585, 43611. **TLG-KAVIRAJ NAGAR:** 37374, 37420, 37451, 37739, 37766, 37794, 37804, 37850, 37858, 38370, 38402, 38475. **TLG-KHAMMAM:** 16259, 16342, 16343, 16365, 16370, 16420, 16485, 16514, 16546, 16557, 16572, 16597, 16648, 16955, 16956, 16960, 17080, 17121. **TLG-VINOD MAHAL:** 4924, 4997, 5100, 5108, 5256, 5360, 5393, 5457, 5546, 5729, 5747. **TLG-WYRA:** 1110, 1142, 1147, 1219, 1227, 1233, 1262, 1264, 1269, 1270, 1280, 1292, 1377, 1379, 1386, 1393, 1426, 1434, 1452, 1457, 1478, 1481, 1482, 1518, 1527, 1529, 1539, 1557, 1559, 1560, 1561, 1562, 1565, 1568, 1580.
**MAHABUB NAGAR DISTRICT AUCTION:** MUTHOOTTU MINI FINANCIERS LIMITED,DOOR NO 2-6-91, FIRST FLOOR, CLOCK TOWER, MAHABUB NAGAR, TELEGANA - 509001 **AUCTION DATE: 22.11.2025**
**TLG-CLOCK TOWER:** 1322, 1622, 1904, 1906. **TLG-HANUMAN NAGAR MAHABUBNAGAR:** 1284, 1545. **TLG-JADCHERLA:** 74, 110, 124, 126, 163, 166, 234, 241, 272, 320, 509.
**MAHABUBABAD DISTRICT AUCTION:** MUTHOOTTU MINI FINANCIERS LIMITED,H NO:2-2-25/6, 1ST FLOOR, BUS STAND ROAD, BESIDE AXIS BANK,OPP : FISH MARKET,MAHABUBABAD DIST, TELANGANA-PIN:506101. **AUCTION DATE: 06.12.2025**
**TLG-MAHABUBABAD:** 3496, 5175, 5396, 5476, 5511, 5582, 5599. **TLG-MARIPEDA BANGLAW:** 322, 368. **TLG-THORRUR:** 612, 613, 679, 717, 863, 896.
**MANCHERIAL DISTRICT AUCTION:** MUTHOOTTU MINI FINANCIERS LIMITED H.NO 28-1-22,OPP:TWO TOWN POLICE STATION,CALTEX,BELLAMPALLY,MANCHERIAL,504251 **AUCTION DATE: 29.11.2025**
**TLG-BELLAMPALLY:** 512613426, 512613437, 512613583, 512613584, 512613615, 512613616, 512613701, 512613742, 512613848, 512613856, 512613938, 512614087, 512614143, 512614605, 512614823, 512615064, 512615107, 512615355, 512615356, 512615426, 512615457, 512615647, 512615696. **TLG-CCC CORNER:** 40395, 40396, 40397, 40474, 40628, 40687, 40689, 40714, 40720, 40756, 40781, 40801, 40836, 40838, 40912, 40924, 40968, 41025, 41054, 41095, 41131, 41211, 41269, 41424, 41519, 41521, 41935, 42171, 42172, 42696. **TLG-LUXETTIPET:** 36115, 36124, 36169, 36299, 36391, 36425, 36428, 36483, 36502, 36512, 36543, 36748, 36765, 37031, 37040, 37043. **TLG-MANCHERIAL:** 20467, 20545, 20699, 20711, 20731, 20812, 20821, 20870, 20923, 21044, 21097, 21149, 21507.
**MEDCHAL-MALKAJGIRI DISTRICT AUCTION:** MUTHOOTTU MINI FINANCIERS LIMITED.,SRT 229, JAWAHAR NAGAR, RTC CROSS ROAD, HYDERABAD - TELANGANA 500020 **AUCTION DATE: 19.11.2025**
**TLG-AS RAO NAGAR:** 3115, 3644, 3669, 3762. **TLG-BALANAGAR:** 34143, 34269. **TLG-BOWENPALLY** : 706209459, 706209483, 706209501, 706209503, 706209504, 706209563, 706209578, 706209597, 706209649, 706209688, 706209699, 706209736, 706209745, 706209768, 706209789, 706209793, 706209944, 706209962, 706210028, 706210098, 706210104, 706210221, 706210272, 706210274, 706210300, 706210319, 706210325, 706210414, 706210425, 706210426, 706210435, 706210465, 706210482, 706210483, 706210557, 706210668, 706210694, 706210702, 706210710, 706210724, 706210737, 706210746, 706210796, 706210805, 706210861, 706210872, 706210878, 706210889, 706210892. **TLG-DAMMAIGUDA:** 14795, 15022, 15073, 15183, 15273, 15345, 15375. **TLG-DINAKAR NAGAR:** 9059, 9063. **TLG-ECIL CROSS ROAD:** 30009244. **TLG-GHATKESAR HYDERABAD:** 867, 1083, 1167, 1178, 1205, 1208, 1591. **TLG-HYDER NAGAR:** 43863, 43905, 43925, 43926, 43961, 43962, 43963, 43965, 43966, 44068, 44086, 44124, 44125. **TLG-J.J.NAGAR:** 33447. **TLG-JAGADHGIRI GUTTA:** 25338, 25352, 25391, 25449, 25450, 25452, 25467, 25480, 25534, 25563, 25582, 25585, 25595, 25602, 25608, 25611, 25688, 25689, 25690, 25780, 25801, 25833, 25835, 25847, 26039, 26066, 26105, 26126, 26129, 26136, 26137, 26270, 26280, 26283, 26292, 26321, 26324, 26339, 27278. **TLG-KANAJIGUDA:** 36658, 36681, 36695, 36742. **TLG-KEESARA:** 24961, 24995, 25018, 25034, 25063, 25097, 25470, 25474, 25498, 25583, 25630, 25677. **TLG-KUKATPALLY:** 512622129, 512622156, 512622166, 512622308, 512622334, 512622336, 512622350, 512622410, 512622510, 512622512, 512622516, 512622521, 512622600, 512622615. **TLG-LOTHKUNTA:** 12902, 12903, 12920, 12967, 12974, 12975, 13012, 13013, 13014, 13015, 13021, 13114, 13128, 13130, 13177. **TLG-MALLIKARJUNA CLNY:** 35352, 35407, 35446, 35455, 35471, 35498. **TLG-OLD ALWAL:** 512608096, 512608112, 512608115, 512608116, 512608138, 512608142, 512608144, 512608147, 512608215, 512608366, 512608595, 512608601, 512608628, 512608694, 512608755. **TLG-PADMA NAGAR PH2:** 23044, 23114, 23198, 23446. **TLG-PEERZADIGUDA:** 10404, 10548, 10561. **TLG-PIPE LINE ROAD:** 512624099, 512624147, 512624222, 512624235, 512624244, 512624271, 512624434, 512624511, 512624566, 512624589. **TLG-PRASHANTH NAGAR:** 12858, 12867, 12927, 12970, 13022, 13105, 13155, 13157. **TLG-RAMANTHPUR:** 17430, 17492, 17529, 17543, 17553, 17558, 17588, 17613, 17623, 17625, 17636, 17652, 17687, 17688, 17743, 17799. **TLG-SAINATHPURAM:** 14521, 14548, 14730, 14775, 14779, 14822. **TLG-SANJAY NAGAR:** 9112, 9173, 9389. **TLG-SHAPUR NAGAR:** 21320, 21321, 21322, 22188, 22207, 22245, 22267, 22283, 22305, 22313, 22346. **TLG-WEST ANANDH BAGH:** 65912034, 65912204, 65912205, 65912235.
**NAGAR KURNOOL DISTRICT AUCTION:** MUTHOOTTU MINI FINANCIERS LIMITED,D.NO.11-74/10/A/1,GROUND FLOOR ,NEAR PULLAREDDY HOSPITAL,NAGARKURNOOL,TELANGANA,PINCODE 509209 **AUCTION DATE: 25.11.2025**
**TLG-ACHAMPET:** 788. **TLG-KALWAKURTHY:** 100, 172. **TLG-NAGAR KURNOOL:** 1417, 1496, 1516, 1639, 1646, 1681, 1692, 1847, 1854, 1887, 1899, 1910, 1953, 2023, 2027, 2109, 2160, 2162, 2179, 2191, 2209, 2220, 2230, 2258, 2280, 2284, 2338, 2342, 2376, 2508, 2511.
**NALGONDA DISTRICT AUCTION:** MUTHOOTTU MINI FINANCIERS LIMITED DOOR NO 7/77 GROUND FLOOR SAGARHIGHWAY MAINROAD MALL NALGONDA TELANGANA 508250 **AUCTION DATE: 26.11.2025**
**TLG-MALL:** 479, 988.
**NARAYANPET DISTRICT AUCTION:** MUTHOOTTU MINI FINANCIERS LIMITED,NO.4-8-74/20,21, MAIN ROAD, OPP.GOVT. HIGH SCHOOL, NARAYANPET, MAHABUBNAGAR DIST, TELANGANA-509210 **AUCTION DATE: 27.11.2025**
**TLG-NARAYANPET:** 176, 260, 473, 519.
**NIZAMABAD DISTRICT AUCTION:** MUTHOOTTU MINI FINANCIERS LIMITED, DOOR NO 11-1-1322/1,FIRST FLOOR, WARD NO 11 BLOCK NO 2 SY NO.28/AA,29/AA&30 KANTESHWAR , NIZAMABAD ,TELANGANA-503002 **AUCTION DATE: 28.11.2025**
**TLG-KANTESWAR NIZAMABAD:** 45.
**RAJANNA SIRICILLA DISTRICT AUCTION:** MUTHOOTTU MINI FINANCIERS LIMITED, DOOR NO:-5-7-26 & 5-7-27, 1ST FLOOR,WARD: 5 - BLOCK: 7, GANDHI ROAD SIRICILLA, RAJANNA SIRCILLA, TELANGANA -505301 **AUCTION DATE: 08.12.2025**
**TLG-GANDHI ROAD SIRICILLA:** 24, 52, 137, 151, 175, 181, 193.
**RANGAREDDY DISTRICT AUCTION:** MUTHOOTTU MINI FINANCIERS LIMITED PLOT NO 4/9/325 RTC COLONY BUS STOP HAYATHNAGAR K V RANGAREDDY TELANGANA 501505 **AUCTION DATE: 19.11.2025**
**TLG-BN REDDY NAGAR:** 8910, 9173. **TLG-CHANDA NAGAR:** 706206297, 706210921, 706210983, 706211081, 706211096, 706211097, 706211108, 706211112, 706211126, 706211157, 706211188, 706211221, 706211240, 706211355, 706211357, 706211466, 706211484, 706211490, 706211557, 706211611, 706211616, 706211682, 706211724, 706211739. **TLG-HAYATH NAGAR:** 25364, 26001, 26035, 26098, 26104, 26118, 26130, 26153, 26175, 26206, 26248, 26252, 26265, 26318, 26352, 26359. **TLG-IBRAHIMPATNAM:** 9260. **TLG-KARMAN GHAT:** 8778, 8947, 8973, 8996, 9003, 9027, 9061, 9289, 9294, 9357. **TLG-KURMAGUDA:** 707505089, 707505160, 707505170. **TLG-MIYAPUR:** 43187, 43213, 43306, 43471. **TLG-RTC COLONY:** 11785, 11826, 11884, 11961, 11962. **TLG-SHADNAGAR:** 12774, 12997, 13009, 13017, 13021, 13048, 13083, 13139, 13426, 13602, 13603, 13818, 14082. **TLG-SHAMSHABAD:** 11117. **TLG-SHANKARPALLY:** 543, 648, 836. **TLG-SRK PURAM:** 22013, 22086, 22114, 24240. **TLG-VANASTHALIPURAM:** 7864, 7875, 7876, 7984, 8328, 8350.
**SANGAREDDY DISTRICT AUCTION:** MUTHOOTTU MINI FINANCIERS LIMITED,3-5-32,FIRST FLOOR,SRI MALLIKARJUNA COMPLEX,VEERA BADRA NAGAR, SANGAREDDY,TELANGANA -502001 **AUCTION DATE: 24.11.2025**
**TLG-SANGAREDDY:** 557, 665.
**SIDDIPET DISTRICT AUCTION:** MUTHOOTTU MINI FINANCIERS LIMITED,H NO 12-46, 1 ST FLOOR, BHUPATHI KANAKAIAH COMPLEX, MAIN ROAD, NEAR BUS STAND,HUSNABAD, SIDDIPET(DISTRICT) TELANGANA, PIN-505467 **AUCTION DATE: 03.12.2025**
**TLG-HUSNABAD:** 10956, 11035, 11039, 11047, 11278, 11279, 11297, 11375, 11393, 11395, 11471, 11499, 11512, 11559, 11564, 11576, 11577, 11581, 11582, 11728, 11737, 11742, 11791, 11807, 11814, 11819, 11857, 11897, 11904, 11907, 11912, 11930, 11941, 12316, 12330, 12630, 12803, 12804.
**SURYAPET DISTRICT AUCTION:** MUTHOOTTU MINI FINANCIERS LIMITED, FIRST FLOOR, RUDRANGI COMPLEX, NEAR HEAD POST OFFICE, MAIN ROAD, SURYAPET, TELANGANA-508213 **AUCTION DATE: 06.12.2025**
**TLG-HUZUR NAGAR:** 85, 980, 1138, 1217. **TLG-SURYAPET MAIN ROAD:** 2281, 2314, 2315, 2320, 2325, 2326, 2387, 2388, 2523, 2524, 2615, 2620, 2643, 2656, 2658, 3657.
**VIKARABAD DISTRICT AUCTION:** MUTHOOTTU MINI FINANCIERS LIMITED,4-3-32, SHIVAJI CHOWK, TANDUR, K V RANGAREDDY DIST, TELANGANA-501141 **AUCTION DATE: 26.11.2025**
**TLG-PARIGI:** 613, 714. **TLG-TANDUR:** 1181, 1199.
**WARANGAL DISTRICT AUCTION:** MUTHOOTTU MINI FINANCIERS LIMITED,19-119, NEKKONDA ROAD, NARSAMPET, WARANGAL TELANGANA -506132 **AUCTION DATE: 02.12.2025**
**TLG-ANGADI NARSAMPET:** 1722, 1814, 1892, 1982, 2023, 2050, 2096, 2165, 2201, 2207, 2484, 2608, 2693, 2785, 2898, 2921, 3042, 3194. **TLG-KASIBUGGA:** 27572, 27577, 27589, 27638, 27646, 27652, 27663, 27712, 27743, 27780, 27861, 27922, 28060, 28140, 28162, 28163, 28164, 28166, 28169, 28181, 28188, 28392, 28410, 28519, 28568, 28571, 28589, 28593, 28664, 28746, 28814, 29018, 29069. **TLG-NARSAMPET:** 512629552, 512631076, 512631077, 512631120, 512631204, 512631417, 512631439, 512631453, 512631604, 512631662, 512631694, 512631697, 512631714, 512631724, 512631837, 512631845, 512631846, 512631871, 512631872, 512631916, 512632077, 512632189, 512632291, 512632325, 512632429, 512632445, 512632446, 512632450, 512632453, 512632461, 512632484, 512632730, 512632753, 512632802, 512632822, 512632846, 512633034, 512633087, 512633119, 512633129, 512633150, 512633202, 512633206, 512633223, 512633231, 512633250, 512633309, 512633310, 512633351, 512633355, 512633368, 512633376, 512633490, 512633515, 512633589, 512633605, 512634006, 512634134, 512634143, 512634397, 512634398, 512634436, 512634458, 512634481, 512634534, 512634668, 512634686, 512634687, 512634722, 512634739, 512634740, 512634857, 512634899, 512634903, 512634942, 512635003, 512635031, 512635032, 512635076, 512635105, 512635167, 512635202, 512635238, 512635290, 512635291, 512635314, 512635346, 512635357, 512635409, 512635410, 512635422, 512635439, 512635459, 512635543, 512635554, 512635564, 512635573, 512635594, 512635618, 512635619, 512635661, 512635662, 512635663. **TLG-S V N ROAD:** 25469, 25590, 25864, 26152, 26188, 26277, 26348, 26382, 26395, 26467, 26516, 26529, 26563, 26589, 26601, 26604, 26628, 26658, 26665, 26696, 26782, 26830, 26839, 26914, 26916, 26958, 26984, 27024, 27124, 27134, 27136, 27140. **TLG-STATION ROAD:** 38587, 38664, 38668, 38856, 38863, 38953, 39064, 39080, 39092, 39132, 39170, 39227, 39280, 39325, 39360, 39860, 39867, 40044, 40069, 40186, 40198, 40200, 40204, 40310, 40350, 40508, 40599, 40784, 40786.
**YADADRI BHUVANAGIRI DISTRICT AUCTION:** MUTHOOTTU MINI FINANCIERS LIMITED,DOOR NO: 14-186/2, MAIN ROAD, NEAR BUS STAND, ALERU, YADADRI BHUVANAGIRI DISTRICT.TELANGANA-508101 **AUCTION DATE: 09.12.2025**
:**TLG-ALERU:** 744

తదుపరి సమాచారం, నిబంధనలు మరియు షరతులు తెలుసుకోవడానికి, అలాగే వేలంలో పాల్గొనడానికి నమోదు చేసుకోవడానికి ఆసక్తి గల కొనుగోలుదారులు, నేరుగా ముత్తూట్ మినీ ఫైనాన్సియర్స్ లిమిటెడ్ వేలం విభాగాన్ని సంప్రదించవచ్చు. ఇమెయిల్ ఐడి: auction@muthoottumini.com
గమనిక: వేలంలో పాల్గొనదలచిన వ్యక్తులు తమ గుర్తింపు కార్డు / అధికారం పత్రం / పాన్ కార్డ్ నంబర్ / జిఎస్‌టి సర్టిఫికేట్ మరియు Rs.2,00,000/- మొత్తాన్ని సంస్థ ఖాతాలో EMD రూపంలో జమ చేయాలి. విజయవంతమైన బిడ్డర్లు పూర్తి మొత్తాన్ని RTGS ద్వారా సంస్థ ఖాతాలో బదిలీ చేయాలి.

Place: Kaloor,
Date: 04/11/2025.

Authorised Officer,
Muthoottu Mini Financiers Ltd

సూర్య
హైదరాబాద్
మంగళవారం
4 నవంబర్ 2025



# సంపాదకీయం

suryaeditpage@gmail.com

## చరిత్ర తిరగరాసిన భారతమహిళా క్రికెట్ టీం!

భారత మహిళా క్రికెట్ జట్టు తమ చిరకాల స్వప్నాన్ని సాకారం చేసుకుంది! ఐసీసీ మహిళల వన్డే ప్రపంచకప్ టైటిల్ను తొలిసారిగా గెలుచుకుని, మన 'విమెన్ ఇన్ బ్లూ' చరిత్ర సృష్టించారు. 1978లో తొలి మహిళల ప్రపంచకప్ మొదలైనప్పటి నుం చి సుదీర్ఘకాలం పాటు కొనసాగిన 47 ఏళ్ల నిరీక్షణకు తెరదించుతూ, ఫైనల్లో దక్షిణాఫ్రికాను చిత్తు చేసి విశ్వవిజేతగా నిలిచింది హర్మన్ప్రీత్ కౌర్ నేతృత్వంలోని టీమ్ ఇండియా. నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియం వేదికగా జరిగిన తుది పోరులో భారత మహిళలు సమష్టిగా రాణించి 52 పరుగుల తేడాతో అద్భుత విజయాన్ని అందుకున్నారు. గతంలో 2005, 2017 ఫైనల్స్లో ఓటమి పాలైన నిరాశను చెరిపే స్తూ, మూడో ప్రయత్నంలో ఈ చారిత్రక విజయాన్ని సాధించడం పట్ల దేశమంతా సంతోషంలో మునిగిపోయింది. ఈ అద్భుతమైన విజయంలో ఇద్దరు యువ తారల ప్రదర్శన అత్యంత కీలకం. వారే యువ ఓపెనర్ షెఫాలీ వర్మ మరియు ఆల్రౌండర్ దీప్తి శర్మ. షెఫాలీవర్మ కేవలం 21 ఏళ్ల వయస్సులోనే ఫైనల్లో ధైర్యంగా ఆడి 87 పరు గులు చేసి జట్టుకు పటిష్టమైన శుభారంభం అందించింది. దీంతోపాటు పార్ట్-టైమ్ స్పిన్నర్గా రెండు కీలక వికెట్లు కూడా తీసి ఆల్రౌండ్ సత్తా చాటింది. ఇక, ఫైనల్లో అసలైన హీరోయిన్ దీప్తి శర్మ. బ్యాటింగ్లో జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు కీలకమైన 58 పరుగులు చేసి ఆదుకుంది. అంతేకాకుండా బౌలింగ్లో అద్భుతం చేసి కీలకమైన లారా వోల్వార్డ్ వికెట్తో సహా మొత్తం 5 వికెట్లు పడగొట్టి దక్షిణాఫ్రికా పతనానికి కారణమైం ది. దీప్తి శర్మ ఆల్రౌండ్ ప్రదర్శనతో 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డును గెలుచుకుంది. ఒకే ప్రపంచకప్ ఫైనల్లో 50కి పైగా పరుగులు, 5 వికెట్లు తీసిన ప్రపంచంలోనే మొట్ట మొదటి క్రీడాకారిణిగా ఆమె అరుదైన రికార్డును నెలకొల్పింది. భారత మహిళా క్రికెట్ జట్టు ఈ ప్రపంచకప్ను గెలుచుకోవడానికి సుమారు నాలుగు దశాబ్దాలకు పైగా తీవ్రంగా పోరాడింది. 1978లో మొట్టమొదటిసారి ప్రపంచ కప్లో పాల్గొన్న నాటి నుంచి, జట్టుకు సరైన గుర్తింపు మరియు మద్దతు లభించలేదు. గత కాలంలో, మహిళల క్రీడలు కేవలం ఒక హాబీగా మాత్రమే చూడబడ్డాయి కానీ వృత్తిపరమైన రంగంగా పరిగణించబడలేదు. అంతర్జాతీయ పర్యటనలకు వెళ్లాలంటే ఆటగాళ్లే సొం తంగా నిధులు సేకరించుకోవాల్సిన దుస్థితి ఉండేది. సరిపడా ఆర్థిక సహాయం లేకపోవడం వల్ల, మెరుగైన శిక్షణ సౌకర్యాలు, పోషకాహారం, లేదా సహాయక సిబ్బంది వంటి వాటికి నోచుకోలేదు. విదేశీ పర్యటనల్లో ఆటగాళ్లు దాతల ఇళ్లలో బస చేయ డం, కిట్లు, సామానులు తమ వీపుపై మోసుకెళ్లడం వంటి ఎన్నో కష్టాలను ఎదుర్కొ న్నారు. పురుషుల క్రికెట్కు లభించినంత ఆదరణ, పెట్టుబడి లేకపోవడం కారణంగా క్రీడాకారుల ప్రయాణం అంతా పోరాటంతో నిండి ఉండేది. గతంలో రెండుసార్లు (2005 మరియు 2017లో) ప్రపంచ కప్ ఫైనల్కు చేరుకున్నప్పటికీ, తుది మెట్టుపై విజయాన్ని అందుకోలేకపోవడానికి ప్రధానంగా ఒత్తిడి మరియు అనుభవ లేమి కారణమయ్యాయి. 2017లో ఇంగ్లాండ్తో జరిగిన ఫైనల్లో కేవలం 9 పరుగుల తేడాతో ఓటమి పాలవ్వడం భారత క్రీడాభిమానుల గుండెల్లో నిలిచిపోయింది. కీలక సమ యాల్లో ఒత్తిడిని తట్టుకోలేకపోవడం, ముఖ్యంగా ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ వంటి పటిష్ట మైన జట్లతో తలపడినప్పుడు సమష్టి ప్రదర్శన లోపించడం వంటి లోపాలు కనిపించేవి. పాత తరాల ఆటగాళ్లలో ప్రతిభ ఉన్నప్పటికీ, ఆధునిక క్రీడా విధానాలకు అనుగుణంగా సరైన శిక్షణ, దేశీయ క్రికెట్లో లోతైన పోటీతత్వం లేకపోవడం కూడా విజయాన్ని అడ్డుకుంది. ముఖ్యంగా, క్లిష్ట పరిస్థితుల్లో కీలకమైన భాగస్వామ్యాలు నెల కొల్పలేకపోవడం, అనుభవజ్ఞులైన ఆటగాళ్ల వైఫల్యం జట్టును నిరాశపరిచాయి.

అయితే, ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారింది. ప్రస్తుతం భారత మహిళా క్రికెట్కు బోర్డు నుంచి పూర్తి మద్దతు లభించింది. మహిళల ప్రీమియర్ లీగ్ ఏర్పాటుతో యువ ప్రతిభకు ప్రపంచస్థాయి శిక్షణ, అనుభవం లభించింది. ఆటగాళ్లకు పురుషులతో సమాన వేతనాలు ప్రకటించడం, మెరుగైన ప్రయాణ, వసతి సౌకర్యాలు కల్పించడం వల్ల వారు కేవలం ఆటపైనే దృష్టి పెట్టగలుగుతున్నారు. షెఫాలీ వర్మ, దీప్తి శర్మ వంటి యువతరం క్రీడాకారులు లీగ్లలో ఆడి, ఒత్తిడిని తట్టుకునే మానసిక స్థైర్యాన్ని మరియు అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలను అలవర్చుకున్నారు. ఈసారి, టోర్నమెంట్ అంతా సమష్టిగా రాణించడం, ముఖ్యంగా అత్యంత కీలకమైన సెమీ ఫైనల్లో పటిష్టమైన ఆస్ట్రేలియాను ఓడించి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకున్నారు. పాత తరం పోరాటం, కొత్త తరం సామర్థ్యం కలసి రావడంతో 47 ఏళ్ల కల ఈసారి నిజమైంది. ఈ ప్రపంచ కప్ విజయం క్రికెట్ను కేవలం పురుషుల ఆటగా మాత్రమే పరిగణించే సాంప్రదాయ ఆలోచనలను బద్దలు కొట్టింది. ఇంతకాలం మహిళల క్రికె ట్కు పెద్దగా గుర్తింపు, పెట్టుబడి లభించకపోవడానికి ప్రధాన కారణం, దీనిని పురుషుల క్రికెట్కు ఉప-విభాగంగా లేదా తక్కువ స్థాయి ఆటగా చూడడమే. కానీ, ఈ విశ్వవిజేత హోదా ద్వారా, భారత మహిళల జట్టు తన అస్తిత్వాన్ని, సమాన స్థాయిని గట్టిగా నిరూపించింది. అత్యంత ముఖ్యంగా, ఈ విజయం మహిళల క్రికెట్కు మరింత ఆర్థిక వనరులను మరియు మీడియా కవరేజ్ను తెస్తుంది. మహిళల ప్రీమి యర్ లీగ్ (డబ్ల్యు.పి.ఎల్) తర్వాత వచ్చిన ఈ విజయం, ఈ క్రీడా విభాగాన్ని ఒక శక్తివంతమైన, పెట్టుబడికి విలువైన మార్కెట్గా మారుస్తుంది. ఆటగాళ్లకు మెరుగైన వేతనాలు, స్పాన్సర్షిప్లు, శిక్షణా సదుపాయాలు లభిస్తాయి, తద్వారా వారు వృత్తిపరంగా అభివృద్ధి చెందడానికి పూర్తి అవకాశం దక్కుతుంది. భారత మహిళా జట్టు విజయం దేశంలోని కోట్లాది మంది బాలికలు, యువతులకు ఒక శక్తిమంతమైన స్ఫూర్తినిస్తుం ది. దీప్తి శర్మ, షెఫాలీ వర్మ వంటి విజయ గాథలు, క్రీడలను కేవలం అభిరుచిగా కాకుండా, గౌరవప్రదమైన వృత్తి మార్గంగా ఎంచుకోవడానికి వారిని ప్రోత్సహిస్తాయి. ఒకప్పుడు క్రీడా నేపథ్యం లేని కుటుంబాల నుంచి వచ్చిన యువతులు కూడా అత్యున్న త శిఖరాలను చేరుకోగలరనే నమ్మకాన్ని ఈ విజయం కలుగజేస్తుంది. మైదానంలో వారు చూపిన ధైర్యం, పట్టుదల, దేశం కోసం పోరాడే స్ఫూర్తి, పాఠశాలలు, కళాశాలల్లో మహిళల క్రీడా విభాగాల పట్ల ఆదరణను పెంచుతుంది. ఇది క్రీడా రంగంలోనే కాకుండా, విద్య, సాంకేతికత, వ్యాపారం వంటి ఇతర రంగాలలో కూడా మహిళలు ధైర్యంగా అడుగు పెట్టడానికి ప్రోత్సాహాన్ని అందిస్తుంది. ఈ విజయం భారతీయ సమాజంలో లింగ సమానత్వం మరియు సాధికారత దిశగా కీలకమైన అడుగు. మహిళలు తమ సామర్థ్యాన్ని, పట్టుదలను నిరూపించుకుంటే, అగ్రస్థానాన్ని సాధించగలరని ఈ విజయం గట్టిగా చాటుతుంది. ఇటువంటి ఉన్నత స్థాయి విజయాలు, మహిళలను ఇంటి పనులకే పరిమితం చేయాలనే లేదా క్రీడలు, వృత్తి పరమైన లక్ష్యాలు వారికి తగవనే సాంప్రదాయ ఆలోచనలను సవాలు చేస్తాయి. ఈ క్రికెటర్లు కేవలం క్రీడాకారులు మాత్రమే కాదు, కోట్లాది మందికి ఆదర్శ మూర్తులు. వారి విజయం మహిళల గురించి సమాజం యొక్క దృక్పథాన్ని మార్చడంలో సహాయ పడుతుంది మరియు లింగ వివక్ష లేని సమాజాన్ని నిర్మించడానికి ఉత్ప్రేరకంగా పనిచేస్తుంది. మహిళా అథ్లెట్లకు సమాన అవకాశాలు, సమాన గౌరవం దక్కాలనే డిమాండ్ను ఈ విజయం మరింత బలంగా వినిపిస్తుంది. ఈ ప్రపంచకప్ విజయం కేవలం ఒక క్రీడా విజయం మాత్రమే కాదు, భారతీయ సమాజంలో మహిళల క్రీడల భవిష్యత్తుకు ఒక మైలురాయి వంటిది. అంతర్జాతీయ స్థాయిలో సాధించిన ఈ ఘనత, మన మహిళలకు సరైన ప్రోత్సాహం, మద్దతు అందిస్తే వారు గొప్ప విజయాలు సాధించగలరని నిరూపించింది. ఈ విజయంతో మహిళల క్రికెట్కు ఆదరణ, గుర్తింపు గణనీయంగా పెరుగుతాయి, తద్వారా వారికి మెరుగైన ఆర్థిక ప్రయోజనాలు, మౌలిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయి. షెఫాలీ, దీప్తి వంటి యువ క్రీడాకారిణుల ప్రదర్శన దేశంలోని కోట్లాది మంది బాలికలకు, యువతులకు స్ఫూర్తిదాయకమైన పాత్రలుగా నిలుస్తుంది. ఇది ధైర్యంగా క్రీడలను కెరీర్గా ఎంచుకోవడానికి వారిని ప్రోత్సహిస్తుంది. మొత్తంగా, ఈ విజయం భారత క్రీడా చరిత్రలో సువర్ణాధ్యాయాన్ని లిఖించింది మరియు దేశంలో మహిళల క్రీడా రంగానికి గొప్ప ప్రోత్సాహాన్ని అందించడానికి పునాదిగా మారుతుంది. భారత మహిళా క్రికెట్ జట్టు సాధించిన ఈ చారిత్రక ప్రపంచకప్ విజయం కేవలం క్రీడా ఘనత మాత్రమే కాదు, సాంఘిక, సాంస్కృతిక మార్పుకు నాంది పలికిన అద్భుత ఘట్టం. ఇది దశాబ్దాలుగా క్రికెట్ను పురుషుల ఆటగా మాత్రమే పరిగణించిన సాంప్రదాయ ఆలోచనలను ధైర్యంగా ప్రశ్నించింది, తమ అత్యున్నత ప్రదర్శన ద్వారా సమాన స్థాయి మరియు గుర్తింపును సాధించింది. మహిళల క్రికెట్కు ఊహించని ప్రోత్సాహం మరియు ఆర్థిక వనరులను తెచ్చిన ఈ విజయం, దేశంలోని లక్షలాది మంది యువతులకు క్రీడలను ఒక వృత్తిపరమైన మార్గంగా ఎంచుకోవడానికి స్ఫూర్తిని ఇచ్చింది. మొత్తంగా, ఈ విజయం భారతీయ సమాజంలో లింగ సమానత్వం మరియు మహిళా సాధికారతకు ఒక శక్తివంతమైన చిహ్నంగా నిలిచి, భవిష్యత్తులో బాలికలు ఏ రంగంలోనైనా ఉన్నత శిఖరాలను అధిరోహించగలరనే నమ్మకాన్ని బలంగా పెంచింది



## కేరళ స్ఫూర్తి... భారత్ కి కొత్త దిశ!

■ పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించామని సిఎం అధికారిక ప్రకటన ■ ఆర్థికంగా, సామాజికంగా ఈ అద్భుతమైన విజయం సాధించిన కేరళ ■ ఉన్నత స్థాయి అభివృద్ధి బలమైన సామాజిక న్యాయ వ్యవస్థకు గట్టి నిదర్శనం ■ 2021 లో ప్రారంభించిన 'తీవ్ర పేదరిక నిర్మూలన ప్రాజెక్ట్' కృషితోనే సాధ్యం ■ ప్రాథమిక అవసరాలను తీర్చడం ద్వారా సంపూర్ణ పేదరిక నిర్మూలన చేసామన్న సర్కారు ఉన్నత స్థాయి

**తేజస్వి**
**హైదరాబాద్**

భారతదేశం అనేక దశాబ్దాలుగా అభివృద్ధి చెందుతున్న దేశంగా ప్రపం చానికి పరిచయం చేయబడింది, కానీ పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందిన దేశంగా మారేందుకు ఇంకా కృషి చేయవలసి ఉంది. ఈ నేపథ్యంలో, దేశంలోనే మొట్టమొదటిసారిగా కేరళ రాష్ట్రం తీవ్ర పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించామని అధికారికంగా ప్రకటించడం అనేది సామాన్య విష యం కాదు. ఇది కేవలం ఒక రాజకీయ ప్రకటన మాత్రమే కాదు, ఆ రాష్ట్రం యొక్క ఉన్నత స్థాయి అభివృద్ధి ప్రమాణాలు మరియు బలమైన సామాజిక న్యాయ వ్యవస్థకు గట్టి నిదర్శనం. ఆర్థికంగా, సామాజికంగా కేరళ సాధించిన ఈ అద్భుతమైన విజయం, దేశంలోని ఇతర రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలకు ఆచరించదగిన నమూనాగా నిలుస్తుంది.

ఈ చారిత్రక ఘనత, సంపద పంపిణీలో సమతుల్యత సాధించడం, ప్రతి పౌరుడికి కనీస జీవన ప్రమాణాలను అందించడం మరియు సమర్థవంతమైన ప్రభుత్వ యంత్రాంగం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతుంది. కేరళ ప్రభుత్వం చేపట్టిన పటిష్టమైన క్షేత్రస్థాయి ప్రణాళికలు మరియు నిర్దిష్టమైన నిర్మూలన కార్యక్రమాల ద్వారా లక్షలాది మంది జీవితాలలో వెలుగు నింపగలిగింది. ఈ విజయం, దేశంలోని ఏ ప్రాంతంలోనైనా చిత్తశుద్ధి, పట్టుదల ఉంటే పేదరికం అనే సంకెళ్లను తెంచుకోగలమని నిరూపిస్తూ, భారతదేశ ప్రగతి పథంలో ఒక కొత్త ఆశకు, నమ్మకానికి నాంది పలికింది.

కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ నవంబర్ ఒకటవ తేదీన, రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శాసనసభ ప్రత్యేక సమావేశంలో ఈ చారిత్రక ప్రకటనను చేశారు. రాష్ట్రంలో తీవ్ర పేదరికం పూర్తిగా నిర్మూలించబడిందని ఆయన అధికారికంగా ప్రకటించారు. ఈ ఘనత సాధించిన భారతదేశంలోని మొదటి రాష్ట్రంగా కేరళ నిలిచిందని ముఖ్యమంత్రి నేతృత్వంలోని ఎల్డీఎఫ్ ప్రభుత్వం సగర్వంగా ప్రకటించిం ది. ప్రపంచ బ్యాంకు నిర్వచనం ప్రకారం, ఒక వ్యక్తి రోజుకు దాదాపు రూపాయలు 180 కంటే తక్కువ ఆదాయంతో జీవించడాన్ని తీవ్ర పేదరికంగా పరిగణిస్తారు. అటువంటి అత్యంత దుర్భర పరిస్థితుల్లో ఉన్న ప్రజలను గుర్తించి, వారిని ఆ స్థితి నుంచి పూర్తిగా బయటకు తీసుకురావడంలో కేరళ ప్రభుత్వం విజయం సాధించింది. ఈ చారిత్రక విజయం, కేరళ ప్రభుత్వం 2021వ సంవత్సరంలో ప్రారంభించిన 'తీవ్ర పేదరిక నిర్మూలన ప్రాజెక్ట్' యొక్క కృషితోనే సాధ్య మైంది. ఈ ప్రాజెక్టును అమలు చేయడానికి ముందు రాష్ట్ర ప్రభుత్వం క్షేత్రస్థాయిలో విస్తృతమైన సర్వేలు నిర్వహించింది. స్థానిక స్వపరిపాలనా శాఖ మంత్రి ఎం.బి. రాజేష్ తెలిపిన వివరాల ప్రకారం, ఆహారం, ఆరోగ్యం, గృహ వసతి మరియు జీవనోపాధి వంటి ముఖ్యమైన సూచికలను ఆధారంగా చేసుకుని ఈ సర్వేలు నిర్వహించబడ్డాయి. ఈ సర్వేల ద్వారా మొత్తం 64,006 కుటుంబాలకు చెందిన 1,03,099 మంది వ్యక్తులు తీవ్ర పేదరికంలో ఉన్నట్లు గుర్తించారు. ఈ కుటుం బాలను నాలుగు సంవత్సరాల పాటు కొనసాగే ఈ ప్రత్యేక ప్రాజెక్టు కిం ద లబ్ధిదారులుగా చేర్చారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఆయా కుటుంబాల యొక్క ప్రాథమిక అవసరాలు తీర్చబడ్డాయి, తద్వారా వారు తీవ్ర పేదరికం నుండి బయటపడగలిగారు. కేరళ ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ప్రారంభించడానికి ఒక ముఖ్య కారణం ఉంది. నీతి ఆయోగ్ నిర్వహిం చిన అధ్యయనంలో కేరళ రాష్ట్రంలో అప్పటికే భారతదేశంలోనే అత్యల్పం గా 0.7% మాత్రమే పేదరికం ఉందని తేలింది. ఈ తక్కువ సంఖ్య ఉన్నప్పటికీ, మిగిలి ఉన్న ఈ ప్రజలకు చేరువ కావడం మరియు వారి ప్రాథమిక అవసరాలను తీర్చడం ద్వారా సంపూర్ణ పేదరిక నిర్మూలన సాధ్యమని ప్రభుత్వం గుర్తించింది. బహుళ అంశాల పేదరిక సూచిక (ఎం.పి.ఐ) ప్రకారం కూడా 2023 నివేదికలో కేరళలో కేవలం 0.55% మంది మాత్రమే బహుమితీయ పేదరికంలో ఉ న్నట్లు వెల్లడైంది. ఈ గణాంకాలు కేరళ రాష్ట్రం సామాజిక అభివృద్ధిలో ఏ విధంగా ముందు ఉందో నిరూపిస్తున్నాయి.

ముఖ్యమంత్రి పినరయి విజయన్ చేసిన ఈ కీలక ప్రకటనపై ప్రతిపక్ష కాంగ్రెస్ నేతృత్వంలోని యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (యూ.డీ.ఎఫ్) తీవ్ర స్థాయిలో విమర్శలు చేసింది. ప్రతిపక్షం ఈ ప్రకటనను 'పూర్తి వంచన'గా అభివర్ణించింది. ప్రతిపక్ష నాయకుడు వి.డి. సతీశన్ ముఖ్య మంత్రి ప్రకటన సభ నియమాలను ఉల్లంఘించే విధంగా ఉందని మరియు ఇది ప్రజాసమస్యల పట్ల అగౌరవం చూపడమేనని ఆరోపిం చారు. ఈ ప్రకటనను నిరసిస్తూ వారు అసెంబ్లీ నుండి బహిష్కరిం చారు. ప్రతిపక్షం యొక్క ఈ నిరసనపై ముఖ్యమంత్రి విజయన్ ధీమాతో సమాధానం ఇచ్చారు. "మేము దేనినైతే అమలు చేయగలమో దానిని మాత్రమే చెబుతాము. మేము చెప్పిన దానిని చేసి చూపించాము. ఇదే ప్రతి పక్ష నాయకుడికి మా సమాధానం," అని ఆయన స్పష్టం చేశారు. వారి విజయం కేవలం ప్రకటన కాదని, సాధించి చూపిన సత్యం అని ఆయన ఈ విధంగా ప్రతిపక్షానికి బదులిచ్చారు. ఈ వాదోపవాదాలు ఉన్నప్పటికీ, గణాంకాల దృష్ట్యా, ఒక రాష్ట్రం తీవ్ర పేదరికాన్ని నిర్మూలించినట్లు ప్రకటించడం అనేది భారతదేశ చరిత్రలో ఒక మైలురా యి వంటిది. భారతదేశం ప్రస్తుతం ప్రపంచంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా నిలుస్తోంది, ఇటీవల జపాన్ను అధిగమించి నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించింది. అయినప్పటికీ, ఈ భారీ ఆర్థిక పురోగతి దేశవ్యాప్తంగా సమానంగా పంపిణీ జరగడం లేదు, ఫలితంగా పేదరికం మరియు సామాజిక అంతరాలు ఇంకా సవాలు విసురుతున్నాయి. ఈ నేపథ్యంలో, పేదరిక నిర్మూలన మరియు మెరుగైన మానవ అభివృద్ధి సూచీలలో దేశానికే ఆదర్శంగా నిలిచిన కేరళ అభివృద్ధి నమూనా యొక్క ప్రాధాన్య తను పరిశీలించడం అవసరం. ఈ నమూనా కేవలం స్థూల దేశీయోత్ప త్తి వృద్ధిపై కాకుండా, విద్య, ఆరోగ్యం మరియు సామాజిక సమానత్వం వంటి ముఖ్యమైన మానవ అభివృద్ధి అంశాలపై గట్టిగా దృష్టి పెట్టింది, ఇది ఇతర రాష్ట్రాలకు ఒక గుణపాఠం.

కేరళ అనుసరించిన విధానాల కారణంగానే అద్భుతమైన సామాజిక ఫలితాలు సాధించగలిగింది. ఇక్కడ అక్షరాస్యత రేటు 91 శాతానికి పైగా ఉండగా, జీవన కాల ప్రమాణం 73 సంవత్సరాలుగా నమోదైంది. ఈ మెరుగైన సామాజిక సూచికలు పేదరికం స్థాయిలను గణనీయంగా తగ్గించడంలో కీలకపాత్ర పోషించాయి. 1970లలో 69 శాతంగా ఉన్న గ్రామీణ పేదరికం 1990ల నాటికి కేవలం 19 శాతానికి తగ్గడం ఈ నమూనా విజయానికి నిదర్శనం. ఈ విజయం వెనుక ప్రజా ప్రణా ళిక అనే విధానం ఉంది. దీనిలో అభివృద్ధి ప్రణాళికలు కేవలం ఉన్నత స్థాయి నుండి కాకుండా, స్థానిక సంస్థలు మరియు ప్రజల భాగస్వామ్యం తో అమలు చేయబడతాయి. అలాగే, భూ సంస్కరణలను అమలు చేయడం ద్వారా భూమిలేని పేదలకు కొంతవరకు ఆర్థిక స్థిరత్వం లభిం చింది. ముఖ్యంగా, ప్రభుత్వ రంగంలో ఆరోగ్య మరియు విద్యా రంగా లపై భారీ పెట్టుబడులు పెట్టడం వలన, ధనిక పేద తేడా లేకుండా అందరికీ నాణ్యమైన సేవలు అందుబాటులోకి వచ్చాయి. ప్రస్తుతం, రాష్ట్రం దుర్భరమైన దారిద్ర్యంలో జీవిస్తున్నవారిని గుర్తించి, వారిని అభి వృద్ధి పథంలోకి తీసుకురావడానికి ప్రత్యేక వ్యవస్థలను అమలు చేస్తూ, పూర్తిగా పేదరికం లేని రాష్ట్రంగా అవతరించే లక్ష్యంతో కృషి చేస్తోంది.

భారతదేశం ప్రపంచంలో నాలుగవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా స్థిరపడినప్పటికీ, ఈ ఆర్థిక పురోగతి దేశంలోని అన్ని ప్రాంతాల్లోనూ సమానంగా లేకపోవడం ఒక పెద్ద సవాలుగా ఉంది. ముఖ్యంగా, ఉత్తర భారతదేశంలోని బీహార్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ వంటి రాష్ట్రాలు దశాబ్దాలుగా తీవ్రమైన పేదరికం, తక్కువ మానవ అభివృద్ధి సూచికలు , మరియు అతి తక్కువ తలసరి స్థూల దేశీయోత్పత్తి సమస్యల తో సతమతమవుతున్నాయి.

ఈ ప్రాంతాలలో పేదరికం కొనసాగడానికి గల కారణాలలో అతి ముఖ్యమైనది అధిక జనాభా వృద్ధి రేటు. జనాభా వేగంగా పెరగడం వలన ఆర్థిక వృద్ధి ఫలితాలు పలచబడి, తలసరి ఆదాయం పెరగడం లేదు. దీనికి తోడు, రోడ్లు, విద్యుత్ సరఫరా, రవాణా వంటి కీలకమైన మౌలిక సదు-పాయాలు సరిగా లేకపోవడం వలన ఈ రాష్ట్రాలు పెట్టుబడులను ఆకర్షించలేకపోతున్నాయి, ఫలితంగా పారిశ్రామిక అభివృద్ధి మందగిస్తోంది. విద్య మరియు ప్రజారోగ్యం వంటి మానవ మూలధన రంగాలపై ప్రభుత్వ పెట్టుబడులు తక్కువగా ఉండటం, అక్షరాస్యత మరియు నైపుణ్యాల స్థాయిలు తగ్గడానికి దారితీసింది. అంతేకాక, పరిపాలనా సమస్యలు, అవినీతి, మరియు ఆర్థిక వ్యవస్థ సాంప్రదాయిక వ్యవసాయ రంగంపై అతిగా ఆధారపడటం వంటి అంశాలు నిరుద్యోగాన్ని పెంచి, వృద్ధిని అడ్డుకుంటున్నాయి.

మరోవైపు, దక్షిణ భారతదేశంలో కేరళ, తమిళనాడు వంటి రాష్ట్రాలు సామాజిక అభివృద్ధిలో ముందున్నప్పటికీ, ఈ ప్రాంతంలో కూడా కొన్ని రాష్ట్రాలు లేదా రాష్ట్రాలలోని కొన్ని నిర్దిష్ట ప్రాంతాలు ప్రత్యేకమైన సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. ఉదాహరణకు, ఆంధ్రప్రదేశ్, కర్ణాటకలోని లోతట్టు ప్రాంతాలు (రాయలసీమ, ఉత్తర కర్ణాటక వంటివి) ప్రాంతీయ అసమానతలకు నిదర్శనంగా ఉన్నాయి. తీర ప్రాంతాలు మరియు రాజధాని కేంద్రాలు ఐటీ, సేవల రంగాలతో దూసుకుపోతుంటే,

(మిగతా రేపటి సంచికలో)

## మనో వికాసం కోల్పోతున్న 'గురు' వర్యులు

■ వృత్తి ధర్మాన్ని మరుస్తున్న ఉపాధ్యాయులు ■ గురువు అంటే జ్ఞానాన్ని పంచి, విలువలను నేర్పించే మార్గదర్శి ■ గౌరవప్రధమైన వృత్తిలో ఉండి కొందరి గలీజు చేష్టలు ■ దేవాలయాల లాంటి పాఠశాలల్లో రక్షణ కరువు ■ తరగతి గదుల్లోనే ఆకృత్యాలకు ఒడిగడుతున్న ప్రబుద్ధులు ■ మనోధైర్యం కోల్పోతున్న విద్యార్థినులు ■ కఠిన చర్యలే తగిన శిక్ష



**ధీరన్ కొడారి**
**8008200664**

గురుబ్రహ్మః, గురువిష్ణుః, గురుదేవో మహేశ్వరః అంటారు.లి ఇది విద్యాబుద్ధులు నేర్పే ఉపాధ్యాయుల విలువను, సమాజంలో వారి స్థానాన్ని ఎంతటి ఉన్నతమైనదో తెలియజేస్తుంది. అంతటి గౌరవ ప్రధమైన గురువు స్థానానికి మకిలి అంటిస్తూ, లిఉపాధ్యాయ వృత్తికే కలంకం తెస్తున్న ప్రబుద్ధులు ఉన్న కాలంలో భావితరాలకు భరోసా సాధ్యమా అనే సందేహం కలుగక మానదు.లి గడచిన కాలం ఎంతో ఘనమైనది. పురాతన కాలంలో విద్యావిధానం కేవలం జ్ఞానాన్ని అందించడమే కాకుండా విద్యార్థుల సమగ్ర అభివృద్ధిపై దృష్టి సారించేది. నైతిక, భౌతిక, అధ్యాత్మిక,మేథోపరమైన అంశాల మేలవింపుతో ఉండేది. అలాగే మన దేశంలో ప్రాచీన కాలంలో విద్య గురుకులాల పద్దతిలో కొనసాగింది. ఇక్కడ విద్యార్థులు గురువుల వద్దే ఉండి విద్యాబుద్ధులు నేర్చుకునేవారు. గురువులు జ్ఞానంతోపాటు నైపుణ్యాలను పెంపొందించడానికి నిబద్ధతతో పని చేసేవారు. వేదాలు, లలితకళలతో పాటు వైద్యం, ఖగోళ శాస్త్రాలను బోధించేవారు. ఇక లిమన (హిందూ) సాంప్రదాయంలో గురువు కేవలం ఉపాధ్యాయుడు మాత్రమే కాదు, జ్ఞానాన్ని పంచే వ్యక్తి. జీవిత విలువలను నేర్పించి సన్మార్గంలో నడిపించే మార్గదర్శి. ఉన్నతమైన స్థానం కలిగిన ఆదర్శప్రాయుడు. అందుకే దేవదేవుళ్ళకే బృహస్పతిని గురువుగా చెపుతారు.లి ఇదందా గడిచిన కాలాన్ని మదిస్తే మనకు తెలిసే విషయాలు. కానీ ప్రస్తుత కాలం అందుకు కడుభిన్నంగా అనిపిస్తుంది. ఉపాధ్యాయ వృత్తిని సంపద పోగేసే ఒకవనరుగా చూస్తూ, గురువు స్థానాన్ని అపహాస్యం చేస్తూ, పాఠశాల పరిసరాలను పరిహాసం చేస్తూ, మస్తిష్కంలో మారేదో నింపుకొని మదమెక్కిన మనిషి గురువు స్థానాన్ని, ఉపాధ్యాయవృత్తిని దిగజార్చుతున్న కాలానికి మనం చేరామా అని సందేహం కలుగక మానదు. విద్యాబుద్ధులు నేర్పాల్సిన గురువులు పసి హృదయాలతో పరిహాసమాడుతుంటే ప్రాణం పోతోంది. లిచీకటి నుండి వెలుగు వైపు, అజ్ఞానం నుండి విజ్ఞానం వైపు నడిపించే నిత్య సత్యమే గురువు అంటారు.లి కానీ ఇక్కడ లిఎన్ని చదువులు చదివి ఎంత విన్నను గాని హీనుడైగుణంబు మానలేడు అన్న వేమన మాటలు నిజమనిపిస్తోంది.లి పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పి, సన్మార్గంలో నడిపించి ఉన్నతంగా తీర్చిదిద్దాల్సిన బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్న కొందరు ఉపాధ్యాయులు గతితప్పి ఉన్నతమైన ఉపాధ్యాయ వృత్తికే తమ వికృత చేష్టలతో విలువ లేకుండా చేస్తున్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల ప్రవర్తన ఎంతో ఉన్నతంగా ఉండాలి. కానీ కొందరు ఉపాధ్యాయ వృత్తి ధర్మాన్ని వదిలి, పిల్లల పట్ల వికృతంగా ప్రవర్తిస్తున్న ఉన్మాదుల విపరీత ధోరణి గురించి పట్టించుకునే నాధుడేడి.? తల్లిదండ్రులు తమ పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దుతారని నమ్మి పాఠశాలలకు పంపిస్తే, తల్లిదండ్రుల తర్వాత స్థానంలో ఉన్న ఉపాధ్యాయులు విద్యార్థులకు నేర్పుతున్నది ఏంటి.? వారి పట్ల ప్రవర్తిస్తున్న తీరు ఏంటి.? కొందరు ఉపాధ్యాయుల ప్రవర్తన చూస్తుంటే ఆందోళన కలుగుతుంది. చిన్నారులకు దేవాలయాల లాంటి పాఠశాలల్లోనూ రక్షణ కరువవుతోంది. వికారాబాద్ జిల్లా తాండూర్ మండలంలో పదవ తరగతి చదువుతున్న ఒక విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తించాడని ఉపాధ్యాయుడిని గ్రామస్తులు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. మొన్నటికి మొన్న నిర్మల్ జిల్లా బాసర మండలంలోని ఒక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు విద్యార్థిని పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్న తీరును కొందరు యువకులు గమనించి తల్లిదండ్రులతో కలిసి ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయగా, సాక్షాత్తు ఆమండల విద్యాశాఖ అధికారి ఆ ఉపాధ్యాయున్ని కాపాడడానికి ప్రయత్నించినట్టు ఆరోపణలు రావడం విస్మయం కలిగించింది. అలాగే ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలంలో విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని విధుల నుండి తొలగించగా, కొద్ది రోజుల్లోనే మరల ఉద్యోగంలో చేరిన సదరు ఉపాధ్యాయుడు మరో విద్యార్థిని పట్ల అలాగే ప్రవర్తించినట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. అలాగే ఖమ్మం రూరల్ మండలంలో సెల్ ఫోన్ లో అశ్లీల చిత్రాలు చూపుతుండటంతో భయపడిన విద్యార్థినిలు పాఠశాలకు రావటమే మానేశారు. తల్లిదండ్రులు ఆరా తీయగా ఉపాధ్యాయుడి నిర్వాకం బయటపడటంతో ఆగ్రహించిన గ్రామస్తులు చితకబాదారు. కామేపల్లి మండలంలో ఉపాధ్యాయుడు విద్యార్థినిని లైంగిక వేధింపులకు గురి చేశాడనే విషయం తల్లిదండ్రులు పాఠశాల వద్ద ఆందోళనకు దిగడంతో బయటపడింది. ఖమ్మం అర్బన్ మండలం పాండురంగాపురంలో ఉపాధ్యాయుడు పాఠాలు చెపుతున్నట్లు నటిస్తూ, విద్యార్థిని పట్ల అసహ్యంగా ప్రవర్తించిన సంఘటన వెలుగులోకి వచ్చింది. వైరా మండలంలో మరో విచిత్రమైన సంఘటన వెలుగు చూసింది. గాంధీ సినిమా ప్రదర్శనలో విద్యార్థినుల మధ్యన కూర్చున్న సదరు ప్రధానోపాధ్యాయుడు వారి పట్ల అసభ్యంగా ప్రవర్తించడం సభ్య సమాజం సిగ్గుపడేలా చేసింది. ఇలా వృత్తి ధర్మాన్ని విస్మరించిన కొందరు ఉపాధ్యాయులు తరగతి గదుల్లోనే ఆకృత్యాలకు ఒడిగడుతున్నారు. పిల్లలను సన్మార్గంలో నడిపించాల్సిన వారే దారి తప్పి వారిని లోబర్చుకోవడం, అశ్లీల చిత్రాలు చూపడం, నమ్మించి మోసం చేయడం, అసభ్యంగా ప్రవర్తించడం లాంటి ఘటనలు రాష్ట్రంలో పరిపాటిగా మారాయి. ఇలాంటి కీచక ఉపాధ్యాయుల పట్ల ఉన్నతాధికారులు ఉదాసీనత ప్రదర్శించకుండా, సస్పెన్షన్ లాంటి చిన్న శిక్షలు కాకుండా, విధులనుండి శాస్వతంగా తొలగించడమే కావాలి. అప్పుడే నిగూడంగా వక్రబుద్ధి కలిగిన మరి కొందరు ఉపాధ్యాయులకు హెచ్చరికలా ఉంటుంది. దానితోపాటుగా అర్ధబలం, అంగబలంతో అమాయకపు తల్లిదండ్రులను పక్కదారి పట్టిస్తూ, వారి లేమిడి తనాన్ని ఆసరాగా చేసుకొని, కేసులనుండి తప్పించడానికి కీచక ఉపాధ్యాయులను వెనుకేసుకొస్తున్న సదరు శాఖలోని కొందరు అధికారుల్లో కూడా భయం కలిగేలా తీవ్రమైన శిక్షలతో కూడిన చట్టాలు రావాలి. అప్పుడే విద్యార్థినులకు పూర్తి రక్షణ ఉంటుంది. స్వేచ్ఛగా ఉన్నత లక్ష్యం వైపు ముందుకు పోగలుగుతారు. ఎందుకంటే ఉపాధ్యాయుల పాత్ర సమాజ నిర్మాణంలో అత్యంత కీలకం. ఎప్పుడైతే ఉపాధ్యాయులు జీతం కోసమే కాకుండా, పిల్లల జీవితం కోసం పాఠాలు చెపుతారో అప్పుడే సమాజంలో నిజమైన మార్పులు మనకు గోచరిస్తాయి.

## నిర్లక్ష్యపు నీడలో మానవత్వం మార్చురీకి

అక్కడ, ఇక్కడ అని లేకుండా ఎక్కువగా ప్రభుత్వ రంగంలో ఈ నిర్లక్ష్యమనేది ప్రజలకు నరకంగా మారుతోంది. ఏ వ్యక్తికైనా, ఏ ప్రభుత్వ రంగానికైనా సొంత ఎజెండా తప్ప ప్రజా సంక్షేమం పట్టదు. అనేక పుణక్షేత్రాల్లో దర్శనాలకు, స్నానాలకు, వెళ్ళిన వాళ్ళు, అనేక పార్టీ మీటింగుల్లో అభిమానంతో నాయకుడి జెండా మోయడానికి వెళ్ళిన వాళ్ళు మృత్యువాత పడడం చూస్తున్నాం. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ప్రజల్ని గాలికొదిలేసిన ప్రభుత్వాలను చూస్తున్నాం. పరిశ్రమల్లోను, రోడ్డు ప్రమాదాలు, విమాన ప్రమాదాలకు ఎక్కువభాగం కారణం నిర్లక్ష్యమే. కరోనా సమయంలో ప్రపంచవ్యాప్తంగా అధికార యంత్రాంగాల నిర్లక్ష్య ధోరణే కోట్ల మంది ప్రాణాలు హరించింది. ప్రభుత్వ రికార్డులైన ఆధార్ కార్డ్ లాంటి వాటిల్లో అడ్రసు నమోదు చేసే సమయంలో ఇష్టా రీతిన తప్పులు రాసి దాన్ని సరిదిద్దడానికి మరలా వారి చుట్టే తిరగాల్సి రావడం ప్రజల దౌర్భాగ్యం. అనేక ప్రభుత్వాసుపత్రుల్లోను, బ్యాంకుల్లోను వచ్చే జనంకోసం ఎక్కువ కౌంటర్లు ఏర్పాటు చేయకుండా చిన్నస్థాయి ఉద్యోగి నుండి అధికార్లదాకా అందరూ ప్రజల్ని విసుక్కుంటూ మహిళలు, పిల్లలు, పెద్దవాళ్ళు అనేది లేకుండా, ప్రతిపనికి గంటల తరబడి క్యూలో నిలబెడుతూ వారి సహనానికి పరీక్ష పెడతారు. ఏ వ్యవస్థ అయినా అది ప్రజలవల్లే నడుస్తుందనేది గుర్తించరు. చెమటోడ్చి రూపాయి రూపాయి కూడగట్టిన సొమ్ము అనారోగ్య సమయంలో కొన్ని హాస్పిటల్స్లో నిర్లక్ష్యం వల్ల డబ్బు, ప్రాణాలు రెండూ పోతున్నాయి. ఇటీవల అంతులేని ఆశ్చర్యపోయే నిర్లక్ష్యం ఓ వ్యక్తి ప్రాణాల మీదకు తెచ్చిన సంఘటన తెలంగాణాలో చూశాం. హైదరాబాద్ ఏరియా హాస్పిటల్లో ఓ.పి. చీటి రాయడానికి ఒక వ్యక్తిని రూల్స్ కారణంగా నిరాకరించి నిర్లక్ష్యం చేయడమే కాక అదే వ్యక్తి స్పృహకోల్పోయిన సందర్భంలో సిబ్బంది చనిపోయినట్లుగా నిర్ధారించి మార్చురీకి పంపడం వారం తర్వాత అదృష్టం కొద్ది అతను బయట పడడం జరిగితే ఆ విలువైన ప్రాణం ఖరీదు చిన్న పొరపాటుగా చెప్తున్నారు. మన రాష్ట్రంలో ఒక కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో సకాలంలో ట్రీట్మెంట్ జరగక ఒక గర్భవతి ప్రాణాలు కోల్పోయింది. ఒరిస్సాలోని ఒక మెడికల్ కాలేజీ హాస్పిటల్లో తప్పుగా ఇంజక్షన్ ఇచ్చినా కారణంగా ఏడు మంది మృతిచెందారు. మధ్యప్రదేశ్లో కరెంటు స్థంభాన్ని ముట్టుకున్న చిన్నారి కరెంట్ షాకుకు గురై మృతిచెందింది. ఈ ప్రమాదాలన్నీ బయటపడ్డవి. దేశవ్యాప్తంగా ఇంకా బయటికి రాని ఇలాంటివి లక్షలు, కోట్లు. ఒక నిర్లక్ష్యం ఎందరి ప్రాణాలు తీసుకున్నా తామరాకు మీద నీటిబొట్టులా తమకు అంటకుండా చూసుకుంటారు అందుకు బాధ్యులు. దీనికి ప్రైవేటు, ప్రభుత్వ, ఏ రంగము మినహాయింపు కాదు. ఇక రోడ్డు ప్రయాణాల్లో అన్ని రకాల వాహన చోదకుల నిర్లక్ష్యం వారి ప్రాణాలతోపాటు మరెందరినో బలితీసుకుంటోంది. ప్రభుత్వాల విధి విధానాలను అమలుపరిచే విద్యుత్తు, నీరు, విద్య వైద్య రంగాల్లో నిర్లక్ష్యం నిండు ప్రాణాలను బలితీసుకుంటోంది. ఇక న్యాయ వ్యవస్థల్లో నిర్లిప్తతతో ఎంతోమంది నిందలు మోస్తూ తీర్పులకోసం దీర్ఘ కాలంగా ఎదురు చూస్తున్నారు. ప్రమాదాలు జరిగిన తర్వాత వెంటనే జరిమానాలు, ప్రాణాలు నేలకొరిగిన తర్వాత పారితోషికాలు. లక్షలాది కుటుంబాల ఆరోగ్యాన్ని హరిస్తున్న మద్యపానాన్ని ప్రోత్సహిస్తాం, దాంతో సంభవించే మరణాలన్నిటికీ కాంపన్సేషన్స్ ఇస్తాం. మద్యంతో ప్రభుత్వాలకు వచ్చే ఆదాయం ముందు ఈ కాంపన్సేషన్ ఒక లెక్క కాదు. ప్రజలు ఎంత అప్రమత్తంగా ఉన్నా మన ప్రాణాలకు గ్యారెంటీ లేదు. వేల కోట్ల అప్పులతో ఇస్తున్న ఉచిత పథకాల్లో నిర్వహణా లోపంపై నిర్లక్ష్యపు నీడ ప్రజలకు పీడగా మారింది. ఇదంతా మనం చెప్పేదే కాదు. పార్టీలు, ప్రతిపక్షాలు, ప్రభుత్వాలు ఒకరి నిర్లక్ష్యాన్ని మరొకరు వారే ఎండగడుతూ నిందిస్తూనే ఉన్నారు. ఏతావాతా ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. పర్యావరణ నిర్లక్ష్యం ప్రపంచాన్ని విలయాలతో నాశనం చేస్తోంది. తద్వారా ప్రభుత్వాలకు ఆర్థిక మాంద్యం ఏర్పడి మరలా పన్నుల రూపంలో ప్రజలే కట్టాల్సి వస్తోంది. ఈ భూమ్మీద ప్రతి ప్రాణం విలువైనది, నిర్లక్ష్యం అనేది క్యాన్సర్ వ్యాధి కంటే ప్రాణాంతకమైనది. చిన్న తప్పే పెద్ద ప్రమాదమై ఏదైనా జరగవచ్చు. ప్రజల ఓట్లతో ప్రభుత్వాలు, ప్రజల డబ్బుతో వ్యాపార రంగాలు నడుస్తున్నాయి. వారికి అధికారం, సంపాదన తప్ప ప్రజా క్షేమం పట్టదు. నిర్లక్ష్యమనేది ప్రతి వ్యక్తికీ నిబద్ధతగా మారితే ఈ ప్రపంచం రూపు రేఖలు మారుతుంది. ముఖ్యంగా అధికారంలో ఉన్న వారికి ప్రపంచ భౌగోళిక స్వరూపం మీద, ప్రజా సంక్షేమం మీద అగవాహన ఉండి, అది ప్రజల్లో పెంచితే ప్రమాదాలు తగ్గుతాయి. నిర్లక్ష్యం ఎప్పుడూ లక్ష్యాన్ని ఛేదించలేదు. రహదారుల రక్తసిక్తం, కొన్ని ఆసుపత్రుల అమానుషత్వం, విద్యా సంస్థల ధనదాహం అధికార యంత్రాంగాలకు మందగించిన మానవత్వం, ప్రతి పనిలో నిర్లక్ష్యం ఇవి మనిషిని మానవత్వం లేని శిలగా మారిస్తే, ఇది మానవ జాతి మనుగడకు, దేశాభివృద్ధికి ఆటంకం కలిగిస్తాయి

**– జోస్యుల వేణుగోపాల్, 9440436806**

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

బిజినెస్

సూర్య
హైదరాబాద్
మంగళవారం
4 నవంబర్ 2025

5

# భారత మహిళా అంధ క్రికెట్ జట్టు జెర్సీ ఆవిష్కరణ

భారత అంధ క్రికెట్ మహిళా జట్టు 2025లో నిర్వహించే తొలి టి20 వర్ల్డ్ కప్ కోసం అధికారిక జెర్సీని ఇండస్ఇండ్ బ్యాంక్ మరియు క్యాబి ఆవిష్కరించింది. ఈ వేడుక ముంబైలో జరిగింది, ఇందులో జట్టు కెప్టెన్, వైస్-కెప్టెన్, క్యాబి అధికారులు మరియు అనేక ప్రముఖ అతిథులు పాల్గొన్నారు. జెర్సీ ఆవిష్కరణ దేశానికి గర్వకారణంగా నిలిచిన ఘటనా క్షణం.

ఇండస్ఇండ్ బ్యాంక్ అంధ క్రికెట్‌ను దశాబ్దాలుగా మద్దతు ఇస్తూ, సామాజిక బాధ్యత కార్యక్రమాల ద్వారా సమాన అవకాశాలను కల్పించడం మరియు క్రీడ ద్వారా సశక్తీకరణను ప్రోత్సహిస్తోంది. జెర్సీ ఆవిష్కరణ ద్వారా యువత అంధ మహిళల క్రీడాకారులకు ప్రేరణ కల్పించబడుతుంది మరియు సమాజంలో సామాజిక చైతన్యం పెరుగుతుంది.

ఈ ప్రపంచ కప్ నోవెంబర్ 11%-%23, 2025 మధ్య న్యూఢిల్లీ, బెంగళూరు, కొలంబోలో నిర్వహించబడుతుంది. ఆస్ట్రేలియా, భారత్, నేపాల్, పాకిస్థాన్, శ్రీలంక, యూఎస్ఎ మొత్తం ఆరు దేశాలు పాల్గొంటాయి. 15 లీగ్ మ్యాచ్‌లు, రెండు సెమీ ఫైనల్స్ మరియు గ్రాండ్ ఫైనల్ ఈ పోటీలలో నిర్వహించబడతాయి. పాకిస్థాన్ జట్టు అన్ని మ్యాచ్‌లను కొలంబోలో న్యూట్రల్ వెన్యూ వద్ద ఆడుతుంది.

జెర్సీ ఆవిష్కరణ సమయంలో కెప్టెన్ దీపికా టి.సి., క్యాబి చైర్మన్ డాక్టర్ మహంతేష్ గి.కివడసన్నవర్ మరియు ఇతర ప్రముఖ అతిథులు క్రీడాకారుల దీర్ఘకాల కృషి, పట్టుదల మరియు స్ఫూర్తిని అభినందించారు.



ఈ కొత్త ప్రారంభం మహిళల అంధ క్రికెట్‌లో భారతకీ అత్యున్నత స్థానం సాధించడానికి దోహదం చేస్తుంది మరియు క్రీడలో సమాన అవకాశాలను ప్రోత్సహిస్తుంది.

## సౌదీ అరేబియాలో ప్రకాశించిన భారత వైవిధ్య ఉత్సవం



రియాద్‌లో భారత రాయబార కార్యాలయం ఆధ్వర్యంలో అక్టోబర్ 28 నుండి నవంబర్ 3 వరకు నిర్వహించిన మూడవ 'ప్రవాసి పరిచయ్' సాంస్కృతిక మహోత్సవం భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, కళల వైభవాన్ని ప్రతిబింబించింది. ప్రారంభ రాత్రి బాలీవుడ్ సంగీత సాయంత్రంతో మొదలైన ఈ ఉత్సవం, రెండో రోజు సూఫీ ఖవ్వాలి రాత్రితో మంత్రముగ్ధం చేసింది. తమిళనాడు, తెలంగాణ, మహారాష్ట్ర, గోవా, ఆంధ్రప్రదేశ్, జమ్మూ %డ% కాశ్మీర్ రాష్ట్రాలు తమ ప్రత్యేక సాంస్కృతిక వైభవాన్ని ప్రదర్శించాయి. ఆంధ్రప్రదేశ్ కూచిపూడి, అర్ధనారీశ్వర, వరాహ నృత్యాలతో ఆకట్టుకోగా, తమిళనాడు భరతనాట్యం, సిలంబం, జానపద నృత్యాలతో ఆకర్షించింది. మహారాష్ట్ర లావణి, దహిహాండీతో ఉత్సాహపరిచిందిబీ తెలంగాణ బోనాలు, బతుకమ్మ, గుసాడి నృత్యాలు, ధోళక్ పాటలు, ఖవ్వాలీలతో సాంప్రదాయ కాంతిని చాటింది. గోవా కున్బీ నృత్యం, జమ్మూ %డ% కాశ్మీర్ రౌఫ్ నృత్యం ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. తదుపరి రోజుల్లో గుజరాత్ గర్బా, డాండియా నృత్యాలతో ఉత్సాహాన్ని నింపగా, కర్ణాటక కోలాట, కమ్సాలే, టైగర్ డాన్స్, కోర్గ్ జానపద కళలతో కట్టిపడేసింది. ఒడిశా ఒడిస్సి, సంభల్పురి నృత్యాలు, దహి పఖాలా ప్రదర్శనతో ఆనందాన్ని పంచగా, పంజాబ్ భాంగ్రా, గిద్దా, రంగస్థల నాటకంతో ఉత్సవాన్ని కదిలించింది. ఉత్తరాఖండ్ పర్వత గీతాలు, నృత్యాలతో హృదయాలను తాకింది. నవంబర్ 3న 'గీతా మహోత్సవం'తో ముగిసిన ఈ వేడుకలో మహాభారత ఆధారిత సంగీత నాటకం ద్వారా భగవద్గీత సారాన్ని ఆధునిక రూపంలో అందించారు. భారతీయ ప్రవాసులకు తమ సంస్కృతిని సౌదీ ప్రజలతో పంచుకునే వేదికగా ఈ ఉత్సవం రెండు దేశాల సాంస్కృతిక బంధాలను మరింత బలపరిచిందని భారత రాయబార కార్యాలయం పేర్కొంది.

## విజయవాడలో జెకె పేపర్ వ్యాపార బంధం బలపరిచింది




విజయవాడలో అక్టోబర్ 15న జెకె పేపర్ లిమిటెడ్ నిర్వహించిన 'జెకె కనెక్ట్' కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. కాపియర్, బాండ్ విభాగంలో అగ్రగామిగా ఉన్న ఈ సంస్థ రీసెల్లర్లు, జాబర్లు, స్టేషనరీ వ్యాపారులు, డీలర్లతో సంబంధాలను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. మిత్రల్ పేపర్స్ ఎల్ఎల్‌పి, కుశాల్ చంద్ ప్రైవేట్ లిమిటెడ్, గోల్డెన్ ప్రొడక్ట్స్, ఆదను పేపర్స్, శ్రీకార్ రిటైల్ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో జరిగిన ఈ సమావేశంలో వందకు పైగా వ్యాపార భాగస్వాములు పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు, పి.వి. సిద్ధార్థ కళాశాల, ప్రియా పికిల్స్, ఏపీ సీడ్స్ కార్పొరేషన్, కెఎల్ విశ్వవిద్యాలయం వంటి ప్రముఖ సంస్థలకు సరఫరా చేస్తూ విజయవాడ మార్కెట్‌లో 24 శాతం వాటాతో జెకె పేపర్ బలమైన స్థానం కలిగి ఉంది. సేల్స్ చీఫ్ మేనేజర్ శేషేంద్ర కుమార్ మాట్లాడుతూ, సంస్థ విశ్వసనీయత, నాణ్యత, సేవలతో ముందంజలో ఉందని పేర్కొన్నారు. మార్కెటింగ్ హెడ్ దేవాశిష్ గంగూలీ జెకె కనెక్ట్‌ను భాగస్వాముల పట్ల కృతజ్ఞతగా పేర్కొంటూ, నాణ్యమైన పర్యావరణహిత పేపర్ పరిష్కారాలను అందించడంలో సంస్థ నిబద్ధతను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం విజయవంతమై, వ్యాపార భాగస్వాములను మరింత బలోపేతం చేసినట్లు పాల్గొన్నవారు ప్రశంసించారు.

## ఐఆర్ఈఈలో టాటా ఆటోకాంప్ నూతన రైలు పరిష్కారాలు



పుణెలో ప్రధాన కార్యాలయం కలిగిన టాటా ఆటోకాంప్ సిస్టమ్స్ లిమిటెడ్, భారత మాండపంలో జరిగిన అంతర్జాతీయ రైల్వే ఎక్విప్‌మెంట్ ఎగ్జిబిషన్ (ఐఆర్ఈఈ) 2025లో తమ ఆధునిక రైలు సాంకేతిక పరిష్కారాలను ప్రదర్శించింది. రవీందర్ సింగ్ (రాష్ట్ర రైల్వే మంత్రి), బిఇఎంఎల్ చైర్మన్ శంతను రాయ్ లు ఈ స్టాల్‌ను ప్రారంభించారు. రైల్వే మంత్రిత్వశాఖ, మెట్రో, అర్బన్ ట్రాన్స్‌పోర్ట్, పబ్లిక్ సెక్టార్ సంస్థలు మరియు ప్రైవేట్ ఓఇఎంల ప్రతినిధులు పాల్గొని విశేష ఆసక్తి చూపించారు. సంస్థ తేలికపాటి కాంపోజిట్ భాగాలు, శక్తి-సమర్థమైన ప్రపల్షన్ సిస్టమ్స్, ఆధునిక సీటింగ్ సొల్యూషన్స్, హేవాక్ టెక్నాలజీలను ప్రదర్శించింది. అల్స్టోమ్, హిటాచీ, టిటాగఢ్, బెక్బెల్ వంటి ప్రైవేట్ సంస్థలు కూడా పాల్గొన్నాయి. స్కోడా, కంపెనీ ఫైన్యా, ఎయిర్ ఇంటర్నేషనల్ థర్మల్ సిస్టమ్స్ వంటి అంతర్జాతీయ భాగస్వాములతో కలిసి టాటా ఆటోకాంప్ భారత మార్కెట్‌కి సరసమైన విధంగా నూతన సాంకేతికతలను స్థానికీకరిస్తోంది. వైస్ చైర్మన్ అర్వింద్ గోయెల్ మాట్లాడుతూ వందే భారత్ వంటి రైళ్లు భారత రైల్వేలను సాంకేతిక విప్లవ దశలోకి తీసుకెళ్తున్నాయని, ఆటోమొబైల్ అనుభవాన్ని రైల్వే రంగంలో ఉపయోగించడం తమ సహజ అభివృద్ధి అని అన్నారు. ఎం.డి. మను కొల్హాట్కర్ సంస్థ భారత రైల్వే ఆధునీకరణ ప్రయాణంలో నమ్మకమైన భాగస్వామిగా మారిందని చెప్పారు. స్కోడా ఎలక్ట్రిక్ సిఇఓ రాడెక్ స్ట్వోబోదా, కంపెనీ ఫైన్యా అధ్యక్షుడు మార్క్ జమ్మెట్ భారత రైలు రంగం వేగంగా అభివృద్ధి చెందుతోందని, ఆధునాతన, పర్యావరణహిత పరిష్కారాలు అందించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.

## పండుగ కాలంలో జెఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ విక్రయ వృద్ధి

MORRIS GARAGES
Since 1924

నవంబర్ 2025లో జెఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా ఆగస్టు నుండి అక్టోబర్ వరకు పండుగ కాలంలో 20 శాతం వార్షిక వృద్ధిని సాధించింది. జనవరి నుండి అక్టోబర్ 2025 వరకు గణనీయమైన 27 శాతం సంవత్సరాంతర వృద్ధిని కూడా నమోదు చేసింది. అక్టోబర్ నెలలో సంస్థ 6,397 యూనిట్ల విక్రయాలను నమోదు చేయడం గమనార్హం. ఈ స్థిరమైన పెరుగుదల బ్రాండ్ యొక్క బలమైన మార్కెట్ పనితీరును ప్రతిబింబిస్తోంది. ఎగ్జిట్ ఎలక్ట్రిక్ వాహన విభాగంలో ఎంజీ సెలెక్ట్ 62 శాతం నెలవారీ వృద్ధితో రెండవ స్థానాన్ని కొనసాగించింది, ఇది ప్రీమియం ఎలక్ట్రిక్ మొబిలిటీ రంగంలో సంస్థ స్థిరమైన స్థాయిని చాటుతుంది. ఎస్ఏఐసీ మోటార్ (గ్లోబల్ ఫార్చ్యూన్ 500 సంస్థ) మరియు భారత ప్రముఖ వ్యాపార సమూహం జెఎస్‌డబ్ల్యూ గ్రూప్ కలిసి 2023లో స్థాపించిన జాయింట్ వెంచర్ ద్వారా ఈ సంస్థ భారత ఆటోమొబైల్ రంగంలో ఆధునిక, పర్యావరణహిత సాంకేతికతలను ప్రోత్సహిస్తూ స్మార్ట్, సస్టైనబుల్ వాహన ఉత్పత్తి వ్యవస్థను నిర్మించడం లక్ష్యంగా పని చేస్తోంది. స్థానిక ఉత్పత్తి, సాంకేతిక నూతన మరియు ఉపాధి అవకాశాల విస్తరణకు సంస్థ కట్టుబడి ఉందని పేర్కొంది.

## ఏఎస్‌బిఎల్ స్పైర్‌లో శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థాన ప్రతిష్ఠ



హైదరాబాద్‌లోని ఏఎస్‌బిఎల్ స్పైర్, కోకాపేటలో అక్టోబర్ 31, 2025న ఉదయం 10:26 గంటలకు శ్రీ రుక్మిణీ సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి దేవస్థాన మహా కుంభాభిషేకం, ప్రాణ ప్రతిష్ఠ ఘనంగా నిర్వహించబడింది. తెన్నాచార్య సంప్రదాయం ప్రకారం శ్రీ పాంచరాత్ర, దివ్య ఆగమ శాస్త్ర విధానాలతో జరిగిన ఈ కార్యక్రమంలో వేద మంత్రోచ్ఛారణలు, మంగళ వాద్యాలు మార్మోగాయి. ఆధ్యాత్మిక వాతావరణంలో అనేక భక్తులు, నివాసితులు పాల్గొని ఆనందభరితంగా వేడుకను జరుపుకున్నారు. ఏఎస్‌బిఎల్ వ్యవస్థాపకుడు శ్రీ అజితేశ్ కొరుపోలు ఈ దేవాలయాన్ని భగవంతునికి సమర్పించడం గర్వకారణమని తెలిపారు. ఈ దేవస్థానం ఆధునిక జీవన విధానంలో ఆధ్యాత్మికతను, సంప్రదాయాన్ని సమన్వయం చేసే ఏఎస్‌బిఎల్ సంకల్పానికి ప్రతీకగా నిలుస్తుంది.

# ఒడుదొడుకులు ఎదుర్కొని.. ఫ్లాట్‌గా ముగిసిన సూచీలు

స్టాక్ మార్కెట్ సూచీలు రోజంతా లాభనష్టాల ఒడుదొడుకులు ఎదుర్కొని చివరికి ఫ్లాట్‌గా ముగిశాయి. ముఖ్యంగా ప్రైవేట్ బ్యాంకింగ్, ఎఫ్ఎంసీజీ స్టాక్స్ సూచీలపై ఒత్తిడి పెంచాయి. ప్రభుత్వరంగ బ్యాంకింగ్ షేర్లు రాణించడం, త్రైమాసిక ఫలితాలు, ఆటోమొబైల్ సేల్స్ డేటా దన్నుగా నిలిచాయి. దీంతో భారీ నష్టాలు తప్పాయి. సెన్సెక్స్ ఉదయం 83,835.10 పాయింట్ల వద్ద (క్రితం ముగింపు 83,938.71) నష్టాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 83,609.54 - 84,127.00 మధ్య కదలాడిన



సూచీ.. చివరికి 38.78 పాయింట్ల లాభంతో 83,978.49 వద్ద ముగిసింది. నిఫ్టీ 41.25 పాయింట్ల లాభంతో 25,763.35 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 88.77గా ఉంది.

సెన్సెక్స్ 30 సూచీలో మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా మోటార్స్ ప్యాసింజర్స్ వెహికల్స్, ఎటెర్నల్, ఎస్‌బీఐ, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు ప్రధానంగా లాభాల్లో ముగిశాయి. మారుతీ సుజుకీ, ఐటీసీ, టీసీఎస్, ఎల్‌అండ్‌టీ, బీఈఎల్ షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 64.70 డాలర్ల వద్ద కొనసాగుతుండగా.. బంగారం ఔన్సు 3998 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

# ఆంధ్రప్రదేశ్‌లో 1.04 గిగావాట్ల హైబ్రిడ్ విద్యుత్ ప్రాజెక్ట్

రెసెంట్‌గా రెక్ లిమిటెడ్ రూ. 7,500 కోట్ల సమర్థనతో బ్రూక్‌ఫీల్డ్ ద్వారా ఆంధ్రప్రదేశ్ కర్నూల్‌లో 1.04 గిగావాట్ల హైబ్రిడ్ విద్యుత్ ప్రాజెక్ట్ ప్రారంభించబడింది. ఇది ప్రైవేట్ రంగంలో రెక్ యొక్క అతిపెద్ద ఆర్థిక మద్దతు, భారతదేశంలో పునరుత్పత్తి విద్యుత్ రంగానికి గొప్ప ప్రోత్సాహం. ప్రాజెక్ట్ మొత్తం రూ. 9,910 కోట్ల పెట్టుబడి కలిగినది.

ఈ ప్రాజెక్ట్ 640 మెగావాట్లు గాలి విద్యుత్, 400 మెగావాట్లు సౌర విద్యుత్, మరియు బ్యాటరీ నిల్వ కలిగి 'ఫిర్మ్ డిస్పాచ్‌ఎబుల్ రిన్యూవబుల్ ఎనర్జీ' (ఎఫ్‌డిఆర్ఇ) నిర్మాణంలో ఉంటుంది. ముందుగా గ్యాస్ ద్వారా బలాన్సింగ్ చేయబడే విధంగా రూపొందించిన ప్రాజెక్ట్, ఇప్పుడు శిఖర



అవసరాలను తీరుస్తూ బ్యాటరీ నిల్వను ఉపయోగించుతుంది.

ప్రాజెక్ట్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన 'ఇంటిగ్రేటెడ్ క్లీన్‌ఎనర్జీ పాలసీ'ను ప్రతిబింబిస్తుంది. ఈ పాలసీ ద్వారా స్పష్టమైన అనుమతులు, కొత్త సబ్సిడీలు, మరియు పెద్దపరిధిలో పచ్చి పెట్టుబడులకు ఆహ్వానం లభిస్తోంది. ఎవ్రెన్ సంస్థ కర్నూల్ మరియు అనంతపురులో 3 గిగావాట్ల ప్రాజెక్ట్ పైప్‌లైన్ కలిగి ఉంది, 11 గిగావాట్ల జాతీయ ప్రణాళికలో భాగంగా.

ఎవ్రెన్ కంపెనీ సౌర మాడ్యూల్ తయారీ, ప్యాంప్డ్ స్టోరేజ్, బ్యాటరీ నిల్వ, ఈ-మొబిలిటీ, గ్రీన్ అమోనియా వంటి రంగాల్లో కూడా అవకాశాలను అన్వేషిస్తోంది. ఈ ప్రాజెక్ట్ ద్వారా ఆంధ్రప్రదేశ్ పచ్చి విద్యుత్ పెట్టుబడులకు ముందుండే రాష్ట్రంగా మారుతున్నదని, ప్రభుత్వం బహుళ రంగాల పెట్టుబడులకు అనుకూల వాతావరణాన్ని రూపొందిస్తున్నదని ప్రకటించింది.

# బ్లాక్ గోల్డ్ రీసైక్లింగ్ రిటెక్ షేర్‌ను సొంతం చేసుకుంది

హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు నిర్వహించే సర్క్యులర్ ఎకానమీ స్టార్టప్ బ్లాక్ గోల్డ్ రీసైక్లింగ్, రిటెక్ ఎన్విరోటెక్ ప్రైవేట్ లిమిటెడ్‌లో మెజారిటీ షేర్‌ను సొంతం చేసుకుంది. రిటెక్ లిటాంగ్ గ్రూప్ యొక్క భారతీయ శాఖగా ఉన్నది. ఈ మిళితంతో బ్లాక్ గోల్డ్ ఇ-వెస్ట్, బ్యాటరీలు, ప్లాస్టిక్స్, సౌర ప్యానెల్స్ రీసైక్లింగ్‌లో తన సామర్థ్యాలను విస్తరించనుంది.

ఈ పొందిక ద్వారా రిటెక్ ఎన్విరోటెక్‌లో ఉన్న ఆపరేషనల్ అనుభవాన్ని బ్లాక్ గోల్డ్ యొక్క సాంకేతిక ఆధారిత రికవరీ మోడల్స్‌తో కలపడం జరుగుతుంది. దీని ఫలితంగా, లిథియం-ఐయాన్ బ్యాటరీలు, ప్లాస్టిక్స్, సౌర ప్యానెల్స్, చివరి జీవితంలోని ఎలక్ట్రానిక్స్ రీసైక్లింగ్ పరిష్కారాలను



దేశవ్యాప్తంగా అందించడం సులభం అవుతుంది.

రిటెక్ ఎన్విరోటెక్ సీఈఓ పంకజ్ తిర్మణ్వర్ బ్లాక్ గోల్డ్ లో కో-ఫౌండర్ మరియు బోర్డు సభ్యుడిగా చేరగా, సంస్థ జాతీయ స్థాయిలో మరింత విస్తరణ సాధిస్తుంది. బ్లాక్ గోల్డ్ వ్యవస్థాపకుడు ప్రభు రామ్ ప్రకారం, స్థిరత్వం ను డిజైన్ ద్వారా విస్తరించడం లక్ష్యం, మరియు ఈ పొందికతో భారతదేశంలో ఇ-వెస్ట్ మేనేజ్మెంట్ కోసం బాధ్యతాయుతమైన మరియు సాంకేతికంగా ప్రబలమైన పరిష్కారం ఏర్పడుతోంది.

లిథియం-ఐయాన్ బ్యాటరీలు, ప్లాస్టిక్స్, సౌర ప్యానెల్స్ రీసైక్లింగ్ కోసం ఆధునిక ప్రాసెస్‌లలో పెట్టుబడి పెడుతూ, భారత్‌లో వ్యర్థాలను విలువైన, సర్క్యులర్ వృద్ధికి మారుస్తోంది. లిటాంగ్ గ్రూప్ చీఫ్ స్ట్రాటజీ ఆఫీసర్ లిండా లి ప్రకారం, రిటెక్ భారతీయం బ్లాక్ గోల్డ్ ద్వారా కొత్త ఆవిష్కరణ మరియు కంప్లయెన్స్ స్థాయిలకు చేరుతుంది.

# క్ట్రీఎల్ఎస్ డేటాసెంటర్స్-ఎన్‌టీపీసీ గ్రీన్ ఎనర్జీ ఒప్పందం

హైదరాబాద్ లో నవంబర్ 3, 2025 న క్ట్రీఎల్ఎస్ డేటాసెంటర్స్ లిమిటెడ్, ఆసియా లో అతిపెద్ద రేటెడ్-4 డేటాసెంటర్ నిర్వాహక సంస్థ, ఎన్‌టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ తో ఒక మేమోరాండం ఆఫ్ అండర్‌స్టాండింగ్ (అవగాహన ఒప్పందం) ను సంతకం చేసింది. ఈ ఒప్పందం ద్వారా రెండు సంస్థలు పునరుత్పత్తి శక్తి రంగంలో వ్యూహాత్మక భాగస్వామ్యం ఏర్పరుచుకోవాలని నిర్ణయించుకున్నాయి. అవగాహన ఒప్పందం ప్రకారం, క్ట్రీఎల్ఎస్ మరియు ఎన్‌టీపీసీ గ్రీన్ ఎనర్జీ కలసి గ్రీన్‌ఫీల్డ్ అభివృద్ధి లేదా కొనుగోళ్ల ద్వారా 2 జీడబ్ల్యూ లేదా అంతకంటే ఎక్కువ సామర్థ్యం గల గ్రిడ్ కనెక్టెడ్ పునరుత్పత్తి శక్తి ప్రాజెక్టులను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా




పెట్టుకున్నాయి. ఈ శక్తి ప్రధానంగా క్ట్రీఎల్ఎస్ డేటాసెంటర్స్ అవసరాలకు వినియోగం కోసం సరఫరా చేయబడుతుంది.

క్ట్రీఎల్ఎస్ వ్యవస్థాపకుడు %&% సిఇఓ శ్రీధర్ పిన్నాపురెడ్డి చెప్పారు, ఈ అవగాహన ఒప్పందం డిజిటల్ భవిష్యత్తుకు సుస్థిరత సాధించడానికి కీలకమైన అడుగు. ఎన్‌టీపీసీ గ్రీన్ ఎనర్జీ తో భాగస్వామ్యం ద్వారా డేటాసెంటర్స్ లో పునరుత్పత్తి శక్తిని ఉపయోగించడం, సామర్థ్యాన్ని పెంపొందించడం మరియు నెట్-జీరో లక్ష్యాలను చేరుకోవడం సులభం అవుతుంది. ఎన్‌టీపీసీ గ్రీన్ ఎనర్జీ సిఇఓ సరిత్ మహేశ్వరి చెప్పారు, ఈ అవగాహన ఒప్పందం ద్వారా భారతదేశానికి మరియు ప్రపంచానికి శుభ్రమైన, సుస్థిరమైన భవిష్యత్తును అందించడంలో సహాయం చేస్తుందని. ఎఐ ఆధారిత డిజిటల్ విస్తరణ వేగంగా జరుగుతున్నప్పుడు, ఈ ఒప్పందం తక్కువ కార్బన్ ఉత్పత్తి గల, మన్నికైన డిజిటల్ మౌలిక సదుపాయాలను నిర్మించడంలో కీలకంగా ఉంటుంది.

# జెఎస్‌డబ్ల్యూ ఎమ్‌జి భారత ఈవీ విక్రయ మైలురాయి

జెఎస్‌డబ్ల్యూ ఎమ్‌జి భారత్‌లో 1,00,000 ఈవీ కార్ల విక్రయాలను దాటినందున ఒక ప్రత్యేక మైలురాయిని అందుకున్నది. దేశీయ నాలుగు చక్రాల ఈవీ మార్కెట్లో ఇది రెండవ కంపెనీగా నిలిచింది. ఈ ఘట్టం సంస్థ యొక్క శక్తివంతమైన ఈవీ వర్గీకరణతో సాధించబడింది, ఇది వినియోగదారుల విభిన్న అవసరాలను తీర్చడానికి అనువుగా ఉంటుంది.

సంస్థ ఈవీ మార్కెట్‌లో తన వాటాను 26 శాతం నుండి 35 శాతానికి పెంచింది. ఎమ్‌జి ఈవీలు నెలవారీ మొత్తం అమ్మకాల్లో 70 శాతం పైగా కుంభకోణం సాధిస్తున్నాయి. వినియోగదారుల




మధ్య ఈవీల పట్ల నమ్మకం పెరుగుతున్నదని ఈ పెరుగుదల స్పష్టంగా చూపిస్తుంది.

ఎమ్‌జి సంస్థ వివిధ పర్యావరణ అనుకూల ప్రాజెక్టులు, కొత్త ఆవిష్కరణలను ప్రారంభించింది. ఇందులో ఈవీ సాహి హై ప్రచార కార్యక్రమం, ఈహబ్ బై ఎమ్‌జి యాప్, బ్యాటరీ-ఏజ్-అ-సర్వీస్, ఎమ్‌జి చార్జ్, ప్రాజెక్ట్ రివైవ్ వంటి విధానాలు ఉన్నాయి. ఇవి వినియోగదారులకు సౌకర్యవంతమైన ఈవీ అనుభవాన్ని అందించడంలో సహాయపడుతున్నాయి.

సంస్థ భవిష్యత్తులో మరిన్ని శక్తివంతమైన, పర్యావరణ అనుకూల మరియు స్మార్ట్ వాహనాలను పరిచయం చేయడానికి సిద్ధంగా ఉంది. భారతీయ వినియోగదారుల కోసం దీర్ఘకాల స్థిరమైన చలనశీలత సాధించడంలో ఎమ్‌జి తన ప్రతిష్ఠను కొనసాగిస్తూనే ఉంది.

# అక్షయకల్పా హై ప్రోటీన్ పాలు ప్రవేశపెట్టినది

అక్షయకల్పా ఆర్గానిక్, భారతదేశంలో ప్రసిద్ధ సర్టిఫైడ్ ఆర్గానిక్ డైరీ బ్రాండ్, హై ప్రోటీన్ పాలు ప్రారంభించింది. ఈ కొత్త ఉత్పత్తి ఇప్పటికే ఉన్న హై ప్రోటీన్ పన్నీరు, పీనటు-రాగి స్నాక్స్‌లను బలపరిచే విధంగా ఉంది. ఇది భారతీయ వినియోగదారులకు శుద్ధ, ఫంక్షనల్ పోషణను అందించడంలో కంపెనీ కృషిని కొనసాగిస్తుంది.

భారతీయుల ఆహారంలో ప్రోటీన్ కొరత ప్రధాన సమస్యగా ఉంది. అక్షయకల్పా హై ప్రోటీన్ పాలు 250 మిలీ లీటర్‌లో 25 గ్రాముల ప్రోటీన్ అందిస్తుంది. ఇది లాక్టోజ్-ఫ్రీ, యాంటీబయాటిక్స్, ప్రిజర్వేటివ్స్ మరియు హార్మోన్ల




నుండి ముక్తంగా తయారైనది. కడుపుకు సులభంగా జీర్ణమయ్యే విధంగా రూపొందించబడిన పాలు, స్మూథీలు, సీరియల్స్, ఇతర పానీయాలలో ఉపయోగించవచ్చు.

కంపెనీ ఇప్పటికే హై ప్రోటీన్ పన్నీరు, లాక్టోజ్-ఫ్రీ పాలు, ప్రోబయాటిక్ కర్డ్, ఫోర్టిఫైడ్ పన్నీరు మరియు స్నాక్స్‌లతో ఫంక్షనల్ డైరీ పోర్ట్‌ఫోలియోను విస్తరించింది. అక్షయకల్పా తన వినియోగదారులకు శుద్ధత, భద్రత మరియు సైన్స్-బేస్డ్ పోషణను అందించడంలో ప్రాధాన్యత ఇస్తోంది. అక్షయకల్పా 2,700 మంది సర్టిఫైడ్ ఆర్గానిక్ రైతులతో పని చేస్తూ, బెంగళూరు, చెన్నై, హైదరాబాద్‌లో 3 లక్షల పైగా వినియోగదారులకు డైరెక్ట్ డెలివరీ, క్విక్ కామర్స్ మరియు రీటైల్ ద్వారా ఉత్పత్తులను అందిస్తోంది. హై ప్రోటీన్ పాలు నవంబర్ 3, 2025 నుంచి ప్రధాన నగరాల్లో అందుబాటులో ఉంటాయి.

# హొండా ఎలివేట్ అడ్వాన్స్ ఎడిషన్ యువతకు ప్రవేశపెట్టింది




హొండా కార్స్ ఇండియా కొత్త ఎలివేట్ అడ్వాన్స్ ఎడిషన్‌ను ప్రారంభించింది. ఈ ఎస్‌యూవీ ప్రత్యేకంగా యంగ్, యాక్టివ్ లైఫ్‌స్టైల్ కలిగిన వినియోగదారుల కోసం రూపొందించబడింది. బోల్డ్ డిజైన్, ఉత్సాహభరిత ఐ-విటెక్‌ఇంజిన్ మరియు ఆధునిక హొండా సెన్సింగ్ సేఫ్టీ ఫీచర్లు కలిపి, బోల్డ్ మరియు స్పోర్టీ లుక్‌లో ఎస్‌యూవీను ప్రతిఫలింపజేస్తుంది. బాహ్య రూపం కొత్త అల్ఫా-బోల్డ్ ప్లస్ గ్రిల్, బ్లాక్ రూఫ్ రైల్స్, ఓఆర్వీఎంలు, షార్క్ ఫిన్ యాంటెన్నా, డోర్ మోల్డింగ్స్ వంటి ప్రత్యేకతలతో మరింత ఆకర్షణీయంగా మారింది. అడ్వాన్స్ ఎంబ్లమ్స్, ఆరెంజ్ ఫోగ్ లైట్ గార్నిష్, బ్లాక్ అల్లాయ్ వీల్స్ వంటి ప్రత్యేక అంశాలు ఎస్‌యూవీను ప్రత్యేక గుర్తింపుగా నిలుపుతున్నాయి. ఇంటీరియర్‌లో బోల్డ్ బ్లాక్ మరియు ఆరెంజ్ అక్సెంట్ కలిగి, అధునాతన పరిసర లైటింగ్ సిస్టమ్ మరియు అడ్వాన్స్ టెరైన్ బ్యాక్‌లిట్ ఇల్యూమినేటెడ్ ఇన్స్ట్రుమెంట్ ప్యానెల్‌తో సౌకర్యవంతమైన, స్టైలిష్ డ్రైవింగ్ అనుభవాన్ని అందిస్తుంది. సీట్స్, ఎసి నాబ్స్, డోర్ ట్రిమ్స్‌లో ప్రత్యేక ఆకర్షణలతో ఎస్‌యూవీ కి ప్రీమియం ఫీల్ ఉంది. అడ్వాన్స్ ఎడిషన్ 1.5లీ ఐ-విటెక్ పెట్రోల్ ఇంజిన్‌తో ఎంటీ మరియు సివిటి ట్రాన్స్మిషన్‌లలో లభిస్తుంది. హొండా సెన్సింగ్ ఆధారిత అదాస్ సేఫ్టీ ఫీచర్లు, 6 ఎయిర్‌బ్యాగ్స్, ఏస్ బాడీ స్ట్రక్చర్, ఐసోఫిక్స్ సీట్స్ వంటి సురక్షిత ఫీచర్లు ఎస్‌యూవీని భద్రంగా మారుస్తాయి. 3 సంవత్సర్ల అన్‌లిమిటెడ్ కిలోమీటర్ వారంటీతో అడ్వాన్స్ ఎడిషన్ వినియోగదారుల నమ్మకాన్ని పెంచుతుంది. ఎస్‌యూవీకి మెటీరాయిడ్ గ్రే మెటాలిక్, లూనార్ సిల్వర్ మెటాలిక్ రంగుల్లో సింగిల్ టోన్ మరియు డ్యువల్-టోన్ ఆప్షన్లు అందుబాటులో ఉంటాయి. అధిక గ్రౌండ్ క్లియరెన్స్, విశాల కారు లోపల, బిగ్ కార్గో స్పేస్ వంటి ఫీచర్లు దీన్ని నగర ప్రయాణాలు, పొడుగైన ట్రిప్‌లకు సౌకర్యవంతం చేస్తాయి. 360ఓ సర్ద్ వ్యూ కెమెరా, హిల్ స్టార్ట్ అసిస్టెంట్, వెహికల్ స్టేబిలిటీ అసిస్టెంట్ వంటి అదనపు సౌకర్యాలు డ్రైవింగ్ అనుభవాన్ని మరింత సురక్షితంగా అడ్వాన్స్ ఎడిషన్‌ను హొండా కనెక్ట్ ద్వారా 37ం స్మార్ట్ కనెక్టెడ్ ఫీచర్లతో అనుసంధానం చేయవచ్చు. వినియోగదారులు 3 నుంచి 10 సంవత్సరాల మధ్య విస్తృత వారంటీ మరియు రోడ్సైడ్ అసిస్టెన్స్ వంటి అదనపు సేవలను పొందవచ్చు.

## కెల్టన్ టెక్ యూఎస్‌డీ 40 మిలియన్ ఎఫ్‌సీసీబీ ఆమోదం

Kelton

హైదరాబాద్ కేంద్రంగా ఉన్న కెల్టన్ టెక్ సొల్యూషన్స్ లిమిటెడ్ బోర్డు నవంబర్ 3, 2025న జరిగిన సమావేశంలో 40 మిలియన్ అమెరికన్ డాలర్ల వరకు ఫారిన్ కరెన్సీ కన్వర్టిబుల్ బాండ్స్ (ఎఫ్‌సీసీబీలు) జారీకి ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం సెప్టెంబర్ 30, 2025న జరిగిన వార్షిక సాధారణ సమావేశంలో సభ్యులు ఇచ్చిన అనుమతి ప్రకారం తీసుకోబడింది. కెల్టన్ ఇటీవల ఐక్యరాజ్యసమితి జనాభా నిధి (యుఎన్ఎఫ్‌పిఎ)తో కలిసి జనరేటివ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత అనువర్తనాలను అభివృద్ధి చేయడానికి ఎంపికైంది, దీని ద్వారా ప్రపంచవ్యాప్తంగా డిజిటల్ నవీనత మరియు మానవ కేంద్రిత మార్పుకు మద్దతు ఇవ్వనుంది. ఈ భాగస్వామ్యం సామాజిక ప్రయోజనాల కోసం కృత్రిమ మేధస్సును వినియోగించాలన్న కెల్టన్ దృఢసంకల్పానికి నిదర్శనం. సంస్థ సిఇఓ కరంజిత్ సింగ్ ప్రకారం, యుఎన్ఎఫ్‌పిఎతో భాగస్వామ్యం ద్వారా సాంకేతికతను మరింత సానుభూతితో, పారదర్శకంగా, సమానంగా మార్చే దిశగా ముందడుగు వేసిందన్నారు. ఈ భాగస్వామ్యం కెల్టన్‌ను ప్రపంచ సంస్థలు మరియు ప్రభుత్వ రంగానికి నమ్మదగిన డిజిటల్ ట్రాన్స్‌ఫార్మేషన్ భాగస్వామిగా బలోపేతం చేసింది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ ఇంజినీరింగ్, డేటా అనలిటిక్స్, ఐఓటీ మరియు ఆటోమేషన్ రంగాల్లో నైపుణ్యంతో కెల్టన్ టెక్ ప్రపంచవ్యాప్తంగా బీఎఫ్ఎస్ఐ, హెల్త్‌కేర్, రిటైల్, ఎనర్జీ మరియు తయారీ రంగాలకి సాంకేతిక పరిష్కారాలను అందిస్తోంది.

## హైదరాబాద్‌లో జైస్ ఏడవ క్వాలిటీ ఎక్సలెన్స్ సెంటర్ ప్రారంభం



ప్రపంచ ప్రఖ్యాత ఆప్టికల్ మరియు కొలత పరిష్కార సంస్థ జైస్ నవంబర్ 3, 2025న హైదరాబాద్‌లో తన ఏడవ క్వాలిటీ ఎక్సలెన్స్ సెంటర్ ను ప్రారంభించింది. 4,500 చదరపు అడుగుల విస్తీర్ణంలో నిర్మితమైన ఈ కేంద్రం, 1,500 చదరపు అడుగులు భవిష్యత్ విస్తరణ కోసం కేటాయించి, అత్యాధునిక నాణ్యతా కొలత మరియు నిర్ధారణ సాంకేతికతలను ప్రదర్శిస్తోంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఏరోస్పేస్, రక్షణ మరియు లాజిస్టిక్స్ డైరెక్టర్ ప్రవీణ్ పి.ఎ. మరియు జైస్ ఇండియా నాయకత్వ బృందం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇండస్ట్రియల్ క్వాలిటీ సొల్యూషన్స్ వ్యాపారాధ్యక్షుడు అవీన్ పద్మప్రభ మాట్లాడుతూ, హైదరాబాదు జైస్‌కి వ్యూహాత్మక కేంద్రమని, ఇండస్ట్రీ 4.0 మరియు ఆటోమేషన్ కలయికే భవిష్యత్ తయారీ దిశ అని తెలిపారు. ఈ కేంద్రం సిఎంఎంలు, 3డి స్కానర్లు, ఎక్స్‌రే పరికరాలు, సర్ఫేస్ మరియు ఫామ్ కొలత వ్యవస్థలు వంటి ఆధునిక మెట్రాలజీ పరికరాలతో అమర్చబడింది. ఏరోస్పేస్ రంగం కోసం జైస్ ప్రిస్మో సిఎమ్ఎమ్ మరియు ఎయిరోఫోయిల్ సాఫ్ట్‌వేర్ వంటి అత్యున్నత ఖచ్చితత కలిగిన పరిష్కారాలు అందుబాటులో ఉన్నాయి. తెలంగాణలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఏరోస్పేస్ మరియు అధునాతన తయారీ రంగాలకు మద్దతుగా ఈ కేంద్రం పరిశ్రమ, విద్యా సంస్థలు, స్టార్టప్‌లకు ఓపెన్ ప్లాట్‌ఫారమ్‌గా రూపొందించబడింది. 'మేక్ ఇన్ ఇండియా' మరియు 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యాలకు అనుగుణంగా ఈ పెట్టుబడి స్థానిక తయారీ సామర్థ్యాలను, సాంకేతిక పరిజ్ఞాన ప్రాప్యతను బలోపేతం చేయనుంది.

## తెలంగాణలో మద్యం రంగం సంక్షోభంలో దీపావళి నిరుత్సాహం



తెలంగాణలో మద్యం పరిశ్రమ తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. ప్రభుత్వ చెల్లింపులు ఆలస్యమవడంతో డిస్టిలరీలు, బ్రూవరీలు తీవ్ర ఇబ్బందుల్లో ఉన్నాయని ఐఎస్డబ్ల్యూఏఐ, బీఏఐ, సీఐఏబీసీ వంటి ప్రముఖ పరిశ్రమ సంఘాలు నవంబర్ 3, 2025న వెల్లడించాయి. అక్టోబర్ నెలలో పండుగల డిమాండ్ కారణంగా విక్రయాలు పెరిగినా, సరఫరాదారులకు చెల్లింపులు గత నాలుగు నెలల సగటుతో పోలిస్తే 50 శాతం తగ్గాయని పేర్కొన్నారు. ప్రభుత్వ భరోసాలున్నప్పటికీ, మే 2024 నుండి ఆగస్టు 2024 వరకు బకాయి చెల్లింపులు ఇంకా పూర్తికాలేదని, ప్రస్తుతం మొత్తం బకాయి రూ.3366.21 కోట్లు చేరిందని వెల్లడించారు. లిక్కర్ లైసెన్సుల అప్లికేషన్ ఫీజుల రూపంలో ప్రభుత్వానికి రూ.3000 కోట్లకు పైగా వచ్చినప్పటికీ, ఆ నిధులను సరఫరాదారుల చెల్లింపులకు ఉపయోగించలేదని వారు విమర్శించారు. డిసెంబర్ 2025లో కొత్త రిటైల్ లైసెన్సులు అమల్లోకి రావడంతో పాటు పండుగ సీజన్‌లో డిమాండ్ సగటు కన్నా 1.75 రెట్లు పెరగవచ్చని, ప్రభుత్వ చెల్లింపులు లేకపోతే ఆ డిమాండ్ తీర్చడం అసాధ్యమవుతుందని హెచ్చరించారు. నవంబర్ 10లోపు ప్రభుత్వం బకాయిలను చెల్లించకపోతే సరఫరాలో తీవ్రమైన అంతరాయం ఏర్పడి ఉపాధి, రవాణా, సహాయక పరిశ్రమలు మరియు రాష్ట్ర ఆదాయంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని హెచ్చరికలు జారీ చేశారు. ఈ సంక్షోభం "బ్రాండ్ తెలంగాణా" ప్రతిష్ఠను దెబ్బతీసే ప్రమాదముందని పరిశ్రమ సంఘాలు ప్రభుత్వాన్ని తక్షణ చర్యలు తీసుకోవాలని కోరాయి.

## ఫోన్‌పే ప్రారంభించిన 'ఫోన్‌పే ప్రొటెక్ట్' భద్రతా వ్యవస్థ




భారతదేశంలో కోట్లాది వినియోగదారుల డిజిటల్ చెల్లింపులను రక్షించేందుకు ఫోన్‌పే సంస్థ నవంబర్ 2025లో 'ఫోన్‌పే ప్రొటెక్ట్' అనే నూతన భద్రతా ఫ్రేమ్‌వర్క్‌ను ప్రవేశపెట్టింది. ఈ ఫీచర్ అనుమానాస్పద మొబైల్ నంబర్లకు చెల్లింపులు చేయబోతున్నప్పుడు వినియోగదారులకు తక్షణ హెచ్చరికలు పంపి, "ఫోన్‌పే ప్రొటెక్ట్" అలర్ట్‌ను ప్రదర్శిస్తుంది. టెలికమ్యూనికేషన్స్ శాఖ రూపొందించిన "ఫైనాన్షియల్ ఫ్రాడ్ రిస్క్ ఇండికేటర్ " సిస్టమ్ ఆధారంగా ప్రమాదకర లావాదేవీలను గుర్తించి, "అత్యధిక ప్రమాదం" కలిగిన నంబర్లకు చెల్లింపులను నిలిపివేస్తుంది. "మధ్యస్థ ప్రమాదం" గల నంబర్లకు లావాదేవీకి ముందే వినియోగదారులకు హెచ్చరిక చూపిస్తుంది. 2025 భారత మొబైల్ కాంగ్రెస్‌లో డిఓటి ఆధ్వర్యంలో ఫోన్‌పే ఈ ఫీచర్‌కి గుర్తింపు పొందింది. ఫోన్‌పే ట్రస్ట్ అండ్ సేఫ్టీ హెడ్ అనుజ్ భంసాలి మాట్లాడుతూ, ఈ సాంకేతికత ద్వారా వినియోగదారులను తక్షణ మోసాల నుండి రక్షిస్తూ, భద్రమైన డిజిటల్ పేమెంట్స్ వాతావరణాన్ని ఏర్పరచడమే లక్ష్యమని తెలిపారు. ప్రస్తుతం 61 కోట్లకుపైగా వినియోగదారులున్న ఫోన్‌పే, ఈ ఫీచర్‌తో మోసపూరిత లావాదేవీలను తగ్గించి, వినియోగదారుల నమ్మకాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషించనుంది.

## భారత ఎం&ఎ మార్కెట్ స్థిరంగా, సాంకేతిక-శక్తి సెక్టార్లు ఆధిపత్యం




ప్రపంచంలో ఎం&ఎ మార్కెట్ 2025 లో కొద్దిగా పునరుద్ధరణ పొందినప్పటికీ, భారతదేశంలో స్థిరత్వం, వ్యూహాత్మక లోతు కనిపిస్తోంది. దేశీయ పెట్టుబడిదారులు డీల్‌ల 85% ఆధిపత్యం వహించగా, సాంకేతిక, శక్తి, ఆరోగ్య, ఆర్థిక సేవల రంగాలు చురుకైన అభివృద్ధికి ప్రధానంగా ఉన్నాయి. భారతదేశంలో ట్రాన్సాక్షన్‌ల పరిమాణం పెరిగి, డీల్ విలువలో కేవలం తక్కువ తగ్గుదల (-3%) మాత్రమే నమోదయింది, ఇది మార్కెట్ ఆరోగ్యాన్ని సూచిస్తుంది. గ్లోబల్ ఎం&ఎలో ఎఐ, డేటా విశ్లేషణలు కీలక సాధనంగా మారుతూ, డీల్ సిద్ధత, దయూదీల్, మరియు వ్యాపార సమర్థతను మెరుగుపరుస్తున్నాయి. అంతర్జాతీయ డీల్‌లు గ్లోబల్ విలువలో 30%కి తగ్గాయి, అయితే అనుభవజ్ఞులైన డీల్ వినియోగదారులు ఎక్కువ లాభాన్ని సాధిస్తున్నారు. సవాళ్ల మధ్య, సరళ వ్యూహాలు, అదే పరిశ్రమలో లక్ష్యాలు, సమీప అంతర్జాతీయ డీల్‌లు విజయవంతం కావడానికి ముఖ్యంగాప్రభావం పంటాయి, దీని ద్వారా భారత ఎం&ఎ మార్కెట్ భవిష్యత్తులో మౌలిక, డిజిటల్ సామర్థ్యం మరియు దీర్ఘకాలిక విలువను సృష్టించడంలో ప్రధాన పాత్ర పోషించగలదు. ఒప్పంద పరిమాణాలు, రంగాలు మరియు ప్రాంతాలలో, అనిశ్చితి కాలంలో (సగటున -0.4%) ఎం&ఎ లావాదేవీల యొక్క రెండు సంవత్సరాల ఆర్టీఎస్‌ఆర్లు తగ్గుతాయి. ఈ అస్పష్టతలో, ఒక నమూనా ఉద్భవిస్తుంది: లోతైన, సంస్థాగతీకరించిన ఎం&ఎ అనుభవం ఉన్న కంపెనీలు మెరుగ్గా పనిచేస్తాయి. $100 మిలియన్ల కంటే ఎక్కువ విలువైన ఒప్పందాలలో, అనుభవజ్ఞులైన కొనుగోలుదారులకు రెండు సంవత్సరాల ఆర్టీఎస్‌ఆర్ సుమారు 1.0% మరియు అనుభవం లేని కొనుగోలుదారులకు -7.5%.



"మంచిగా చెప్పడం కంటే బాగా చేయడం మంచిది."

బెంజమిన్ ఫ్రాంక్లిన్



"పరిశీలించబడని జీవితం జీవించడానికి విలువైనది కాదు."

సోక్రటీస్



"ధైర్యం అంటే మనం పదే పదే చేసేది. మనం చేసేది మనం. కాబట్టి, శ్రేష్ఠత అనేది ఒక చర్య కాదు, కానీ ఒక అలవాటు."

ప్లేటో



# మీ తండ్రి పేరు చెప్పడానికి భయం ఎందుకు?

- తేజస్వీని ప్రశ్నించిన ప్రధాని మోడీ
- 'బలహీనమైన కాంగ్రెస్తో కలికి ఆర్జేడీ పోటీ'
- విదేశీ నేతలకు మఖానా బాక్స్లే కానుకగా ఇస్తా
- బిహార్ ఎన్నికల ర్యాలీలో కాంగ్రెస్, ఆర్జేడీపై ప్రధాని విమర్శలు



పట్నా : బిహార్ ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ తన తండ్రిని పేరు ఎందుకు చెప్పడం లేదని ప్రధాని మోదీ ప్రశ్నించారు. ఆయన పాలన గురించి అందరికీ తెలుసని, ఈ దాగుడుమూతలు ఎందుకని అన్నారు. ఎన్డీఏ కూటమి వికాసానికి ప్రతీక అని, ఆర్జేడీ –కాంగ్రెస్ కూటమి విధ్వంసానికి నిదర్శనమని విమర్శించారు. 2005లో బిహార్లో నీతీశ్ కుమార్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన ప్రాజెక్టులను ఆర్జేడీ ఉద్దేశపూర్వకంగా అడ్డుకుందని ప్రధా ని ఆరోపించారు. ఆర్జేడీ తన అధికారాన్ని కోల్పోవడాన్ని ప్రతీకారం తీర్చుకోవడా నికే కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ప్రాజెక్టులను నిలిపివే సిందని ఆరోపించారు. సోమవారం బిహార్లోని సహార్సా, కటిహార్ జిల్లాల్లో జరిగిన ఎన్నికల ర్యాలీలో పాల్గొన్న ప్రధాని మోదీ, ఆర్జేడీ, కాంగ్రెస్పై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

'బిహార్లో 2005లో ఆర్జేడీ అధికారాన్ని కోల్పోయినప్పుడు, కాంగ్రెస్ కేంద్రంలో అధికారంలో ఉంది. అటల్ బిహారీ వాజపేయి ప్రభుత్వం ఆమోదించిన కోసీ మహాసేతు వంటి ప్రాజెక్టులను రాష్ట్ర ప్రజలు ఓడించారనే కోపంతో ఆర్జేడీ నిలిపివేసింది. వారు యూపీఏ ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి బిహార్ అభివృద్ధిని అడ్డుకున్నారు. కోసీ ప్రాంత ప్రజలు అనుభవించిన కష్టాలను ఆర్జేడీ ఎప్పటికీ అర్థం చేసుకోలేదు. మేం నదుల అనుసంధాన ప్రాజెక్టుపై కూడా పనిచేస్తున్నాం. మా ఎన్డీఏ మేనిఫెస్టోలో అందు కోసం కోసం స్పష్టమైన ప్రణాళిక ఉంది. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వం ఏర్పడేలా తొలిసారి ఓటువేసే వారు తమ హక్కును వినియోగించుకోవాలి. ఆర్జేడీ పాలనలో చట్టం అనే పదం లేకుండా పోయింది. విధిని నిజాయితీగా నిర్వర్తించాలనుకున్న పోలీసులు కూడా సురక్షితంగా లేరు. రహదారులు నిర్మిస్తున్న కార్మికులను హతమార్చారని, వెనుకబడిన, అత్యంత వెనుకబడిన వర్గాల ప్రజలు దారుణాలకు గురయ్యారు. చట్టాన్ని కాపాడేందుకు చర్యలు తీసుకున్న డీఎస్పీ సత్యపాల్సింగ్ను హత్య చేశారు' అని ప్రధాని మోదీ తెలిపారు.

ప్రస్తుతం జరగనున్న ఎన్నికల్లో బిహార్లో బలహీనమైన కాంగ్రెస్, ఆర్జేడీతో కలిసి పోటీ చేస్తోందని ప్రధాని మోదీ విమర్శించారు. 'ఆర్జేడీ చేసిన పాపాలకు శిక్ష విధించాలని బిహార్ ప్రజలను కోరారు. ఎన్డీఏ అభివృద్ధి కోసం నిలిస్తుంటే, జంగిల్ రాజ్ వాళ్లు వినాశనం కోసం నిలబడతారు. కాంగ్రెస్ తలపై ఆర్జేడీ వ్యక్తులు నాటు తుపాకీ పెట్టి, తేజస్వీ యాదవ్ను ఇండియా కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించమని ఒత్తిడి తెచ్చింది. కాంగ్రెస్ ఇప్పుడు ఆర్జేడీ ముంచేయాలనే సంకల్పం చేసింది. ఇక ఆర్జేడీ కాంగ్రెస్ కలయిక చొరబాటుదారుల పట్ల మృదువుగా ఉంటుంది. వారికి ప్రపంచ వ్యాప్తంగా పర్యటించడానికి సమయం దొరుకుతుంది. కానీ కానీ అయోధ్యలోని రామాలయాన్ని సందర్శించడానికి ఉండదు. అలాగే ఛత్ పండగను గౌరవం కూడా ఇవ్వరు. వారికి రాముడిపై అంత ద్వేషం ఉంటే, నిషాదరాజు, వాల్మీకి జ్ఞాపకార్థం నిర్మించిన స్మారకాలను చూసి రావచ్చు' అని ప్రధాని మోదీ చెప్పారు.

ఇక మిథిలా ప్రాంతం ప్రాచీన కాలంలో సీత, భారతి, గార్గి వంటి మహిళా దేవతల భూమిగా ప్రసిద్ధి చెందింది. ఈ పవిత్ర భూమి నుంచి, క్రికెట్ వరల్డ్ కప్ గెలిచిన మా కుమార్తెలకు అభినందనలు తెలుపుతున్నాను. మా దేశ మహిళలు వివిధ రంగాల్లో సాధించిన విజయాలపై అందరం గర్వపడాలి.బేటీ బచావో బేటీ పఢావోపై ఎగతాళి చేసిన వారు, ఇప్పుడు తన అభిప్రాయాలపై సిగ్గుపడుతున్నారు. ఎన్డీఏ పథకాల వల్ల లబ్ధిపొందిన తల్లులు, అక్కచెల్లెమ్మలు జాగ్రత్తగా ఉండాలి. జంగిల్ రాజ్ వాళ్లు అధికారంలోకి వస్తే, ఈ పథకాలన్నింటినీ నిలిపివేయాలని చూస్తారు. తను విదేశీ పర్యటనలకు వెళ్లినప్పుడు అక్కడి నేతలకు బిహార్ రైతులు శ్రమతో పండించిన మఖానా బాక్సును కానుకగా అందజేస్తా' అని ప్రధాని మోదీ అన్నారు.

## 'మీ విజయం కోట్లాది మందికి స్ఫూర్తిమంత్రం'

### మన టీమ్ను చూసి యావత్ దేశం గర్విస్తోంది

### భారత మహిళల క్రికెట్ టీమ్ ప్రపంచకప్ విజయంపై ప్రధాని మోడీ ప్రశంసలు



పట్నా : భారత మహిళల క్రికెట్ జట్టు ఘన విజయం దేశంలోని కోట్లాది మందిలో స్ఫూర్తిని రగిలుస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. యావత్ దేశం మన టీమ్ను చూసి గర్విస్తోందన్నారు. ఈ సదస్సు సైన్స్ అయినప్పటికీ, తాను తొలుత భారత మహిళల క్రికెట్ టీమ్ విజయం గురించే మాట్లాడుతానని ప్రధాని అన్నారు. తొలి మహిళా ప్రపంచ కప్పు భారత్ కైవసం చేసుకోవడాన్ని గొప్ప విషయంగా ఆయన అభివర్ణించారు. సోమవారం న్యూఢిల్లీలో 'ఎమర్జింగ్ సైన్స్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్ కన్క్లేవ్' (ఈఎస్టీఐసీ) సదస్సు వేదికగా ప్రధానమంత్రి మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈసందర్భంగా సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో భారత్ సాధించిన విజయాల వివరాలతో కూడిన కాఫీ టేబుల్ బుక్ను ఆయన ఆవిష్కరించారు. ఈ రంగంలో పురోగతిపై భారత సర్కారు రూపొందించిన 2047 విజన్ డాక్యుమెంట్ను ప్రధాని విడుదల చేశారు.

**రూ.1 లక్ష కోట్లతో 'ఆర్డీఐ ఫండ్'**రూ.1 లక్ష కోట్లతో 'రీసెర్చ్, డెవలప్మెంట్ అండ్ ఇన్నోవేషన్' (ఆర్డీఐ) ఫండ్ను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రకటించారు. దేశంలోని ప్రైవేటు రంగం పరిశోధనలపై పెట్టుబడులు పెట్టడాన్ని ప్రోత్సహించడానికి ఈ నిధిని వినియోగిస్తామని ఆయన వెల్లడించారు. ఎక్కువ రిస్క్తో కూడిన, ఎక్కువ ప్రభావవంతమైన పరిశోధనల కోసం ఈ నిధిని కేటాయిస్తామని తెలిపారు. ఆర్డీఐ ఫండ్కు నోడల్ శాఖగా కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం వ్యవహరిస్తుందని చెప్పారు. దేశంలోని యూనివర్సిటీల్లో పరిశోధనలతో పాటు వైవిధ్య భరిత ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు తమ ప్రభుత్వం 'అనుసంధాన్ రీసెర్చ్ ఫౌండేషన్'ను ఏర్పాటు చేసిందని ప్రధాని తెలిపారు. సైన్స్ కొత్త స్థాయిలను అందుకున్నప్పుడు, ఆవిష్కరణలు వైవిధ్యంగా ఉన్నప్పుడు, టెక్నాలజీ కొత్తరూపును సంతరించుకున్నప్పుడు గొప్ప విజయాలకు పునాదులు పడతాయన్నారు. అంతర్జాతీయ ఏఐ ఫ్రేమ్వర్క్ రూపకల్పనలో భారత్ కీలక పాత్ర పోషిస్తోందని చెప్పారు. నైతిక పద్ధతుల్లో ఏఐ వినియోగం, మానవ కేంద్రీకృత ఏఐ టెక్నాలజీ అనే అంశాలపై భారత్ ప్రధాన ఫోకస్ ఉంటుందన్నారు. మన దేశం కేవలం టెక్నాలజీ వినియోగదారు కాదని, టెక్నాలజీకి కొత్త రూపు ఇచ్చే నెలవుగా భారత్ మారుతోందని పేర్కొన్నారు. ప్రపంచ క్రమం కొత్త మలుపులు తీసుకుంటోందని, చాలావేగంగా ప్రపంచం మారుతోందని ప్రధాని అన్నారు.

**గత పదేళ్లలో ఆర్అండ్డీ వ్యయాలు డబుల్ :** "గత కొన్నేళ్ల మా పాలన వల్లే భారత్లో ఆవిష్కరణలకు ప్రోత్సాహం లభిస్తోంది. అన్ని రంగాల్లోనూ ఈ మార్పు స్పష్టంగా కనిపిస్తోంది. గత పదేళ్లలో మన దేశంలోని వివిధ రంగాల కంపెనీలు చేసే రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ (ఆర్అండ్డీ) వ్యయాలు రెట్టింపు అయ్యాయి. దేశంలో రిజిస్టర్ అయ్యే పేటెంట్ల సంఖ్య దాదాపు 17 రెట్లు పెరిగింది. ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా భారత్ అవతరించింది. స్వచ్ఛ ఇంధనం, అడ్వాన్స్ మెటీరియల్స్ వంటి కీలకమైన టెక్ విభాగాల్లో 6వేలకుపైగా డీప్టెక్ స్టార్టప్లు పనిచేస్తున్నాయి. భారత్లోని సెమీకండక్టర్ రంగం రెక్కలు తొడిగింది" అని ప్రధాని మోదీ తెలిపారు.

**కరోనా సంక్షోభ కాలంలోనూ భారత్ సత్తాను చాటుకుంది :** "కరోనా సంక్షోభ కాలంలోనూ భారత్ సత్తాను చాటుకుంది. భారత మార్కెట్ సామర్థ్యం ఏంటో ప్రపంచానికి తెలిసొచ్చింది. మన ఫార్మా కంపెనీలు కరోనా వ్యాక్సిన్లను చాలా తక్కువ సమయలోనే తయారు చేసి యావత్ ప్రపంచ దేశాలకు సప్లై చేశాయి. అత్యంత విజయవంతమైన ప్రపంచంలోనే తొలి డిజిటల్ పబ్లిక్ మౌలిక వసతుల వల్లే ఇవన్నీ సాధ్యమయ్యాయి. ఇకపై కూడా మరిన్ని సైన్స్ అండ్ టెక్నాలజీ ఆవిష్కరణలతో భారత్ ముమ్ముందుకు సాగుతుంది" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# రాహుల్, లాలూ పార్టీలు తుడిచిపెట్టుకుపోతాయ్

- కిసాన్ సమ్మాన్ నిధి సాయం రూ.9,000కు పెంపు
- సీతామఢి నుంచి అయోధ్యకు వందే భారత్ రైలును ప్రారంభిస్తాం
- బిహార్లో సీతా మందిర్కు ప్రాణప్రతిష్ఠ చేసిన రోజే ముహూర్తం
- కేంద్ర హెూంమంత్రి అమిత్ షా వెల్లడి

పట్నా : మహాగఠ్బంధన్పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు బీజేపీ అగ్రనేత, కేంద్ర హోం మంత్రి అమిత్ షా. నవంబర్ 14న బిహార్లో మరోసారి ఎన్డీఏ గెలుస్తుందన్న ఆయన, లాలు ప్రసాద్, రాహుల్ గాంధీ పార్టీలు తుడిచిపెట్టుకుపోతాయని జోస్యం చెప్పారు. నాయకత్వలేమితో పాటు విధానపర నిర్ణయాలు తీసుకోవడంలో క్లారిటీ లేదని దుయ్యబట్టారు. ఎన్డీఏ ఐక్యంగా ఉందన్న ఆయన, కూటమిని మహాభారతం లోని పంచ పాండవులతో పోల్చారు. బిహార్లో సీతామందిర్కు ప్రాణప్రతిష్ఠ చేసిన రోజే సీతామఢి నుంచి అయోధ్యకు వందే భారత్ రైలును ప్రారంభిస్తామని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా వెల్లడిరారు.

"సీతా మందిర్కు ప్రాణప్రతిష్ఠ చేసిన రోజే సీతామఢి నుంచి అయోధ్య వరకూ వందే భారత్ రైలును ప్రారంభిస్తాం. అప్పుడు అయోధ్యకు వచ్చేవారు సీతామఢికి కూడా వస్తారు. తద్వారా బిహార్ పర్యాటకానికి చాలా లాభం కలుగుతుంది. పునౌర ధామ్ బాగా అభివృద్ధి చెందడానికి కారణంగా అవుతుంది. బిహార్ ఎన్నికలు ముగిశాక ఏం అవుతుందో తెలుసా. నా మాటలు గుర్తుపెట్టుకోండి. నవంబర్ 14న 12గంటలకు బ్యాలెట్ బాక్సు తెరుస్తారు. 1గంటలకు వరకూ లాలు ప్రసాద్, రాహుల్గాంధీ పార్టీలు తుడిచిపెట్టుకపోతాయి. బిహార్లో ఎన్డీఏ కూటమి మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతుంది. మహాగఠ్బంధన్కు నాయకత్వంతో పాటు విధానపర నిర్ణయాల్లో క్లారిటీ లేదు. వారికి కనీసం ఏ స్థానంలో ఎవరు పోటీ చేస్తున్నారో కూడా తెలియదు. మరోవైపు ఎన్డీఏలోని ఐదు పార్టీలు పంచ పాండవుల్లా ఐక్యంగా ఉన్నారు. కలిసికట్టుగా బిహార్లోని 243 స్థానాల్లో పోటీ చేస్తున్నాం." అని కేంద్ర హెూంమంత్రి ఎఅమిత్ షా అన్నారు.

బిహార్లో వరదలను అరికట్టేందుకు 11వేల కోట్లతో పనులు చేపట్టామని అమిత్ షా తెలిపారు. సోనబర్షా నాన్పుర్లో 505 కోట్లతో పారిశ్రామిక పార్క్ ఏర్పాటు చేస్తామని వివరించారు. మిథిలాంచల్కు నాలెడ్జ్ హబ్ వస్తుందన్నారు. డిఫెన్స్ కారిడార్తోపాటు బిహార్లోని పలు జిల్లాల్లో %మీవీజు% పరిశ్రమలు నిర్మిస్తామని షా పేర్కొన్నారు. లాలూ ప్రసాద్ పాలనలో బిహార్ మొత్తం కుంభకోణాలతో నిండి పోయిందని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోదీ, నీతీశ్కుమార్ నేతృత్వంలో మాత్రమే బిహార్ అభివృద్ధి చెందుతోందని అమిత్ షా వెల్లడించారు.

**కిసాన్ఆసమ్మాన్ఆనిధి సాయం రూ.9,000కు పెంపు**

కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద రైతులకు ఇచ్చే రూ. 6,000ను ఏకంగా రూ.9,000కు పెంచనున్నట్లు కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ప్రకటించారు. "రాహుల్ గాంధీ ఇప్పుడే ఛాతి మైయాను అవమానించారు. రాహుల్ గాంధీ మోదీజీని, ఛాతీ మైయాను అవమానిస్తున్నారు. ప్రధాని మోదీకి ఎప్పుడు అవమానం చేసినా ప్రజలు రాహుల్ను ఓడిస్తూనే ఉంటారు. ఈసారి మోదీతో పాటు ఛాతి మైయాను కూడా అవమానించారు. వచ్చే ఎన్నికల్లో సీతామఢీ ప్రజలు ఈ విషయాన్ని గుర్తుకుపెట్టుకోవాలి. కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వ 10 ఏళ్ల కాలంలో బిహార్కు కోవలం రూ.



2.80లక్షల కోట్లు మాత్రమే వచ్చాయి. అదే మోదీ ప్రభుత్వ వచ్చిన పదేళ్లలో బిహార్కు ఏకంగా 18.70లక్షల కోట్లు కేటాయించారు. కిసాన్ సమ్మాన్ నిధి పథకం కింద రైతులకు ఇచ్చే రూ. 6,000ను ఏకంగా రూ.9,000కు పెంచనున్నాం. ధర్భంగాతో పాటు పూర్ణియా, భగల్పుర్లోని అంతర్జాతీయ విమానాశ్రయాలను ఆధునీకరిస్తాం." అని అమిత్ షా అన్నారు.

# అనవసర విషయాలే మోడీ అస్త్రాలు

- అవమానించేందుకు కూడా మోదీ ఒక మంత్రిత్వ శాఖ పెట్టుకోవాలి'
- ప్రధానికి కాంగ్రెస్ఎంపీ యాంకా గాంధీ సలహా
- గత 20 ఏళ్లలో ఎన్డీఏ ప్రభుత్వం బిహార్కు ఏం చేసిందో చెప్పాలని డిమాండ్



పట్నా : ప్రతిపక్ష నేతలందరినీ ఎగతాళి చేస్తూ దేశాన్ని, బిహార్ను ప్రధాని నరేంద్ర మోదీ అవమానిస్తున్నారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ ఆరోపించారు. అందుకే అవమానించేందుకు కూడా మోదీ ఒక మంత్రిత్వ శాఖ పెట్టుకోవాలని ఎద్దేవా చేశారు. బిహార్ సోనాబర్సాలో ఎన్నికల ర్యాలీలో ఆమె పాల్గొన్నారు. మోదీ అనవసరమైన మాటలు మాట్లాడుతున్నారు తప్ప, బిహార్లోని ఎన్డీఏ ప్రభుత్వం అవినీతి, అరాచకాల గురించి మాట్లాడటం లేదని ఆక్షేపించారు. బిహార్ అభివృద్ధి గురించి బదులుగా, ప్రతిపక్ష నేతలను ఎగతాళి చేస్తున్నారని మండిపడ్డారు. గత 20 ఏళ్లలో ఎన్డీఏ ప్రభుత్వం బిహార్కు ఏం చేసిందో చెప్పాలని ప్రియాంక గాంధీ డిమాండ్ చేశారు. నీతీశ్కుమార్ నేతృత్వంలోని బిహార్ సర్కార్ను నియంత్రించే రిమోట్ దిల్లీలో ఉందని ఆరోపించారు.

"వారు ఎప్పుడూ పురాతన చరిత్ర గురించే మాట్లాడుతారు. ప్రజల దృష్టిని మరల్చేందుకు ప్రతిపక్ష నేతలను అవమానిస్తుంటారు. కర్ణాటక వెళితే అక్కడి ప్రజలను ప్రతిపక్షం అవమానిస్తుందని చెబుతారు. బంగాల్లోనూ ఇలానే చేశారు. ఇప్పుడు బిహార్లో కూడా ఇలానే ప్రతిపక్ష నేతలు ప్రజలను అగౌరవపరుస్తున్నారని అంటున్నారు. అందుకే ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఒక సలహా ఇవ్వాలని అనుకుంటున్నాను. ఎందుకంటే ప్రధాని మోదీ, కేంద్ర హెూం మంత్రి అమిత్ షా సమయం చాలా విలువైనది. ఉపాధి కల్పన, అభివృద్ధి, దేశ సదుపాయల పెంపుపై ప్రధాని మోదీ సమయం వెచ్చించాలి. అందుకే ఆయన కొత్తగా అపమాన్ మంత్రాలయ్ (మినిస్ట్రీ ఆఫ్ ఇన్సల్ట్స్) శాఖను రూపొందించాలని సలహా ఇస్తున్నా. ఈ శాఖ దేశవ్యాప్తంగా అవమానాలకు గురైన వారి జాబితాను రూపొందిస్తుంది."

ఎప్రియాంక గాంధీ, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి

"ఉపాధి కావాలా వద్దా? విద్యా కావాలని చెప్పండి. అందరూ ఒక నిర్ణయం తీసుకోండి. ఎన్నికలు వస్తున్నాయి. అందరూ వచ్చి పెద్ద పెద్ద మాటలు చెబుతారు. అందరి మాటలు వినండి. వారి మాటలను బేరిజు వేసుకోండి. వివేకంతో ఆలోచించండి. గత 20ఏళ్లలో వాళ్లేం చేశారో మంచిగా ఆలోచించండి. వారు ఇచ్చే రూ. 10వేలు ఉపయోగపడతాయని, వారికి ఓటు వేద్దామని మహిళలకు అనిపిస్తుంది. కానీ అలా చేయకండి. వాళ్లు ఇస్తే తీసుకోండి. కానీ, మీ పిల్లలను, వారి భవిష్యత్తును, కుటుంబాన్ని, సమాజాన్ని, బిహార్ను మరిచిపోకండి. ఇది మీ భూమి. ఈ భూమిలో పుట్టినందుకు గర్వపడండి. ఈ భూమిలో ఎంతో మంది అర్హులు ఉన్నారు. వారి భవిష్యత్ నాశనం కాకూడదు." అని ప్రియాంకా గాంధీ తెలిపారు.

'ఎన్డీఏ అధికారంలోకి వస్తే నీతీశ్ కుమార్ను సీఎం చేయరు'

ఎన్డీఏ తిరిగి అధికారంలోకి వస్తే బిహార్ ముఖ్యమంత్రిగా నీతీశ్ కుమార్ను చేసేందుకు బీజేపీ అంగీకరించదని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే అన్నారు. నీతీశ్కు బదులుగా కాషాయ పార్టీలోని ఒకరిని సీఎంగా నియమిస్తుందని తెలిపారు. బిహార్ ఎన్నికల వేళ వైశాలి జిల్లాలోని హాజీపుర్లో నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. జయప్రకాశ్ నారాయణ్, రామ్ మనోహర్ లోహియా, కర్పూరీ ఠాకూర్ లాంటి గొప్ప వ్యక్తుల గౌరవాన్ని పొగొట్టారని ఆరోపించారు

## నారాయణ హెల్త్ చేతికి యూకే హాస్పిటల్స్..





బెంగళూరు కేంద్రంగా కార్యకలాపాలు కొనసాగిస్తున్న నారాయణ హెల్త్ అంతర్జాతీయంగా తన వ్యాపారాన్ని భారీగా విస్తరిస్తున్నట్టు ప్రకటించింది. బ్రిటన్కు చెందిన ప్రాక్టీస్ ప్లస్ గ్రూపు నారాయణ హాస్పిటల్ను కొనుగోలు చేసినట్టు ప్రకటించింది. డాక్టర్ దేవిశెట్టి యాజమాన్యంలోని నారాయణ హృదయాలయ బ్రిటన్లోని అతిపెద్ద హాస్పిటల్ గ్రూపులలో ఒకదాన్ని కొనుగోలు చేసినట్లు ప్రకటించింది. %ఖఖ%లో ఆరవ అతిపెద్ద హాస్పిటల్ గొలుసు అయిన ప్రాక్టీస్ ప్లస్ గ్రూప్ హాస్పిటల్స్ను నారాయణ హృదయాలయ 188.78 మిలియన్ పౌండ్లకు కొనుగోలు చేసింది. 188.78 మిలియన్ పౌండ్లు అంటే దాదాపు రూ. 2,200 కోట్లు.. నారాయణ హృదయాలయ స్వయంగా ఒక ప్రకటన ద్వారా కొనుగోలును ధృవీకరించింది.నారాయణ హృదయాలయ యాజమాన్యంలోని నారాయణ హెల్త్ నెట్వర్క్లో భాగమైన హెల్త్ సిటీ కేమన్ ఐలాండ్స్ అనుబంధ సంస్థ అయిన నారాయణ హృదయాలయ యుకె లిమిటెడ్ ఈ కొనుగోలును చేసింది. ప్రాక్టీస్ ప్లస్ గ్రూప్ హాస్పిటల్స్ యొక్క అన్ని 100% ఈక్విటీ షేర్లను కొనుగోలు చేశారు. నారాయణ హృదయాలయ బిఎస్ఇకి దాఖలు చేసిన దాఖలులో ఈ విషయాన్ని తెలిపింది.

ప్రాక్టీస్ ప్లస్ గ్రూప్ హాస్పిటల్స్ బ్రిడ్జ్ పాయింట్ అనే పెట్టుబడిదారుల యాజమాన్యంలో ఉండేది. ఇది UKలో ఐదవ అతిపెద్ద ప్రైవేట్ హాస్పిటల్ గ్రూప్. ఈ గ్రూప్లో మొత్తం ఏడు ఆసుపత్రులు, మూడు సర్జికల్ సెంటర్లు, రెండు అత్యవసర విభాగాలు, అనేక డయాగ్నస్టిక్, ఆప్తాల్మాలజీ కేంద్రాలు ఉన్నాయి. ఇందులో మొత్తం 330 పడకలు, 2,500 మంది సిబ్బంది.. 1,300 మంది క్లినికల్ నిపుణులు ఉన్నారు. ఈ ఆసుపత్రులలో సంవత్సరానికి 80,000 శస్త్రచికిత్సలు జరుగుతాయి.. 2024–25లో, ప్రాక్టీస్ ప్లస్ హాస్పిటల్స్ ద్వారా 250 మిలియన్ పౌండ్ల టర్నోవర్ వచ్చినట్లు తెలిసింది.దీని గురించి నారాయణ హృదయాలయ ఇన్స్టిట్యూట్ వ్యవస్థాపకురాలు డాక్టర్ దేవి శెట్టి మాట్లాడుతూ, "ప్రాక్టీస్ ప్లస్ గ్రూప్ – మేము ఇద్దరం ఒకే దార్శనికతను పంచుకుంటున్నాము. అందరికీ ఆరోగ్య సంరక్షణను అందుబాటులోకి తీసుకురావడమే మా లక్ష్యం" అని అన్నారు.UKలోని ప్రైవేట్ ఆసుపత్రులలో శస్త్రచికిత్సలకు డిమాండ్ పెరుగుతోంది. శస్త్రచికిత్సలలో ప్రత్యేకత కలిగిన నారాయణ హృదయాలయ ఈ డిమాండ్ను తీర్చగలదు. హెల్త్సిటీ కేమన్ దీవుల ద్వారా కరేబియన్లో తన ఉనికిని విస్తరించిన నారాయణ హృదయాలయ ఇప్పుడు మరింత బలమైన ప్రపంచ ఆరోగ్య సంరక్షణ బ్రాండ్గా ఎదగనుంది.

## పాక్ అణ్వాయుధాలను పరీక్షిస్తోంది: ట్రంప్



వాషింగ్టన్: మూడు దశాబ్దాల విరామం తర్వాత అణ్వాయుధ పరీక్షలను తిరిగి ప్రారంభించి ప్రపంచానికి కొత్త సవాల్ విసిరారు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్. ఈ నిర్ణయాన్ని సమర్థించుకున్న అగ్ర రాజ్యాధినేత తాజాగా సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలో చాలా దేశాలు చురుగ్గా అణ్వాయుధాలను పరీక్షిస్తున్నా యన్నారు. ఈ జాబితాలో పాకిస్థాన్ కూడా ఉందని పేర్కొన్నారు. సీబీఎస్ న్యూస్కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు."రష్యా, చైనా, ఉత్తరకొరియా, పాకిస్థాన్ వంటి దేశాలు అణు పరీక్షలను నిర్వహిస్తున్నాయి. కానీ, వీటి గురించి ఆయా దేశాలు మాట్లాడట్లేదు. మేం అలా కాదు. ఏదైనా బహిరంగంగానే చేస్తాం. దాని గురించి మాట్లాడతాం. ఇన్నాళ్లూ ఎన్ని దేశాలు అణు పరీక్షలు చేపట్టినా మేం వాటి జోలికి వెళ్లలేదు. ఇకపై అలా మిగిలిపోవాలనుకోవట్లేదు. ఇతర దేశాల మాదిరిగానే మేమూ ఈ పరీక్షలు నిర్వహిస్తాం" అని ట్రంప్ వెల్లడించారు. "రష్యా, చైనా వద్ద చాలా అణ్వాయుధాలు ఉండి ఉంటాయి. మా దగ్గర అంతకంటే ఎక్కువే ఉన్నాయి. మావద్ద ఉన్న అణ్వాయుధాలతో ఈ ప్రపంచం మొత్తాన్ని 150 సార్లు పేల్చేయొచ్చు. కానీ, అణ్వస్త్రాల నిరాయుధీకరణ గురించి రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్, చైనా అధ్యక్షుడు షీ జిన్పింగ్తో చర్చించా" అని ట్రంప్ తెలిపారు. అమెరికా అణ్వాయుధ పరీక్షలకు ఇప్పటికే ఏర్పాట్లు ప్రారంభమైనట్లు ఆయన పేర్కొన్నారు. అయితే, ఎప్పుడు, ఎక్కడ ఈ పరీక్షలు నిర్వహించనున్నారన్న విషయాన్ని మాత్రం ట్రంప్ వెల్లడించలేదు.దక్షిణ కొరియాలోని బుసాన్లో ఇటీవల చైనా అధ్యక్షుడు జిన్పింగ్తో భేటీకి ముందు 'ట్రూత్ సోషల్'లో దీనిపై పోస్ట్ చేసిన సంగతి తెలిసిందే. "అణ్వాయుధాలకు ఉన్న విధ్వంసకర శక్తి కారణంగా ఆ పరీక్షలు చేయకూడదని గతంలో అధికారంలో ఉన్నప్పుడు నిర్ణయించుకున్నా. కానీ ఇప్పుడు పరిస్థితులు మారాయి. రష్యా, చైనా సహా ఇతర దేశాలు వేగంగా తమ అణు సామర్థ్యాలను పెంచుకుంటున్నాయి. అణ్వాయుధాల విషయంలో అమెరికా, రష్యా, చైనా ఐదేళ్లలోపు సమాన స్థాయికి చేరుకునే అవకాశముంది. అందుకే మన దేశం మళ్లీ అణ్వాయుధ పరీక్షలు ప్రారంభించాల్సిన సమయం వచ్చింది. డిపార్ట్మెంట్ ఆఫ్ వార్కు దీనికి సంబంధించిన ఆదేశాలు జారీ చేశాను" అని ట్రంప్ తెలిపారు.

# ఏ ప్రధాని కూడా ఇలాంటి పదాలు వాడటం వినలేదు

- మోదీ నాటు తుపాకీ వ్యాఖ్యలపై తేజస్వీ ఫైర్

పట్నా : బిహార్ ఎన్నికల ప్రచారంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేసిన తుపాకీ వ్యాఖ్యలపై ఆర్జేడీ నేత, ప్రతిపక్ష సీఎం అభ్యర్థి తేజస్వీ యాదవ్ తీవ్రంగా స్పందించారు. తనను సీఎం అభ్యర్థిగా గుర్తించేందుకు కాంగ్రెస్ అంగీకరించలేదని, ఆ పార్టీ తలకు నాటు తుపాకీని గురిపెట్టి మరి పేరును ప్రకటించేలా చేసిందని ప్రధాని మోదీ చెప్పడంపై మండిపడ్డారు. ఒక ప్రధానమంత్రి అలాంటి పదాలు వాడటం తాను ఎప్పుడూ వినలేదని ఆయన్నారు. విలేకరులతో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. 'ప్రధాని వ్యాఖ్యలపై నేను చెప్పడానికి ఏం లేదు. గతంలో ఏ ప్రధాని కూడా అలాంటి పదాలు వాడటం నేను ఎప్పుడూ వినలేదు. ఇది ఆయన ఆలోచనా విధానాన్ని చూపిస్తుంది. ప్రధాని గుజరాత్కు వెళ్లినప్పుడల్లా ఐటీ ఫ్యాక్టరీలు, సెమీకండక్టర్ యూనిట్లు, డేటా సెంటర్ల గురించి మాట్లాడుతారు. కానీ ఆయన బిహార్కు వచ్చినప్పుడు, ఆయన నాటు తుపాకీల గురించి మాట్లాడుతారు. బహుశా ఆయన ఇతరులను ఎన్డీఏ చేరేలా చేయడానికి తుపాకులు గురి పెట్టి ఉండొచ్చు. నేను దానిపై వ్యాఖ్యానించలచుకోలేదు' అని తేజస్వీ యాదవ్ అన్నారు.

ఇక బిహార్లో ఇండియా కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని తేజస్వీ యాదవ్ పునరుద్ఘాటించారు. నవంబర్ 14న ఎన్నికల ఫలితాలు విడుదల వుతాయని, 18న ప్రభుత్వం కొలువుదీరుతుందని ధీమా వ్యక్తం చేశారు. ఆరోజు ప్రమాణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. అలాగే ప్రధానమంత్రి బిహార్ను సందర్శిస్తున్నారని, పరిస్థితిని గమనించాలని అన్నారు. నేరం జరగకుండా ఒక్కరోజు కూడా గడవటం లేదని ఆరోపించారు.కానీ మహాగఠ్బంధన్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాక మార్పు వస్తుందని తెలిపారు. కులమతాలతో సంబంధం లేకుండా ఈ నెల 26 నుంచి జనవరి 26 వరకు నేరస్థులందరినీ జైళ్లకు పంపిస్తామని పేర్కొన్నారు. సాధ్యమైనంత కఠిన చర్యలు వారిపై తీసుకుంటామని హామి ఇచ్చారు. బిహార్లో జరిగి ప్రచార కార్యక్రమంలో ప్రధాని మోదీ ప్రసంగిస్తూ విపక్షాలపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ ఎన్నికల్లో కలిసి పోటీ చేస్తున్న ఆర్జేడీ, కాంగ్రెస్ మధ్య సంబంధాలు సవ్యంగా లేవని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఆర్జేడీ నేత తేజస్వీ యాదవ్ను ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటించడం కాంగ్రెస్కు అసలు ఇష్టం లేదన్నారు. ఆర్జేడీ వ్యక్తులు ఆ పార్టీ తలపై తుపాకీ ఎక్కుపెట్టి తేజస్వీ పేరు ప్రకటించేలా చేశారని విమర్శించారు. రెండు పార్టీల మధ్య విపరీతమైనద్వేషం ఉందని, ఫలితాల తర్వాత ఒకరి తలలొకరు పగలగొట్టుకుంటారని పేర్కొన్నారు. జంగిల్రాజ్ను బిహార్ ప్రజలు మరిచిపోలేదని, ఎన్డీఏ సుపరిపాలనకే వారు ఓటు వేస్తారని అన్నారు. ఈ సభల్లో బిహార్



ఎన్నికల్లో అధికార ఎన్డీఏ ప్రభుత్వం రికార్డు స్థాయి విజయం సాధించడం ఖాయమని అన్నారు. ఈ వ్యాఖ్యలపై స్పందిస్తూ తేజస్వీ యాదవ్ మండిపడ్డారు.

## పాకిస్తాన్‌లో రష్యన్ "జై శ్రీ రాం" నినాదాలు..



పెషావర్ : "జై శ్రీ రామ్" అని మన దేశంలో నినదిస్తే, అందరూ కూడా గొంతు కలుపుతారు. అయితే, పాకిస్తాన్లో ఈ నినాదాలు చేస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోండి. మనం ఊహించిన దాని కన్నా భిన్నంగా జరిగితే అది అద్భుతమే అవుతుంది. తాజాగా, రష్యాకు చెందిన కంటెంట్ క్రియేటర్ పాకిస్తాన్లోని సందడిగా ఉన్న వీధిలో "జై శ్రీ రామ్" అంటూ నినాదాలు చేశారు. దీనికి సంబంధించిన వీడియో ఇంటర్నెట్లో వైరల్గా మారుతోంది.రష్యన్ కంటెంట్ క్రియేటర్ మాగ్జిమ్ షెర్బకోవ్, పాకిస్తానీ యూనిఫాం ధరించి "జై శ్రీరాం" అంటూ నినాదాలు చేశారు. అతడి వెనక ఉన్న స్థానికులు పాకిస్తాన్ జెండాలను పట్టుకుని నవ్వుతూ కనిపించారు. ఈ నినాదాలు చేయగానే పాకిస్తానీలు ఆగ్రహం వ్యక్తం చేస్తారని అనుకుంటాం. కానీ వారు కూడా ఇదే నినాదాలు చేయడం ఆశ్చర్యపరిచింది.ఈ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. వేలల్లో వ్యూస్ సంపాదించుకుంది. భారత్, పాకిస్తాన్ యూజర్ల నుంచి అనేక కామెంట్స్ వెల్లువెత్తాయి. ఇన్స్టాగ్రామ్లో ఓ యూజర్ " అతను గత జన్మలో భారతీయుడు కావచ్చు" అని కామెంట్స్ చేశారు. "ఇక్కడ ప్రజలకు అభద్రతకు గురికాకుండా ఇతర మతాలను ఎలా గౌరవించాలో తెలుసు" అంటూ మరొకరు రాశారు.

## అఫ్గానిస్థాన్‌లో భారీ భూకంపం

### 6.3 తీవ్రతగా నమోదు



న్యూఢిల్లీ : అఫ్గానిస్థాన్లో భారీ భూకంపం సంభవించింది. సోమవారం తెల్లవారుజామున ఉత్తర అఫ్గాన్ నగరం మజార్–ఎ షరీఫ్ సమీపంలో రిక్టర్ స్కేల్పై దీని తీవ్రత 6.3గా నమోదైంది. ఖుల్మ్ సమీపంలో భూకంప కేంద్రం ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ విపత్తు కారణంగా ఏడుగురు ప్రాణాలు కోల్పోగా.. 150 మందికి పైగా గాయపడ్డారని స్థానిక అధికారులు పేర్కొన్నారు. అనేకమంది శిథిలాల్లో చిక్కుకున్నారన్నారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు. యూఎస్ జియోలాజికల్ సర్వే వివరాల ప్రకారం.. ఖుల్మ్ సమీపంలో భూకంప కేంద్రం ఉన్నట్లు వెల్లడైంది. 28 కిలోమీటర్ల లోతులో అది కేంద్రీకృతమై ఉంది. దీంతో సమీప ప్రాంతాల్లో ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఘోర విపత్తు కారణంగా మజార్–ఎ షరీఫ్ సహా ఇతర ప్రాంతాలు తీవ్రంగా ప్రభావితమైనట్లు సమాచారం. భూకంపం కారణంగా పలు గ్రామాల్లోని ఇళ్లు పూర్తిగా నేలమట్టమయ్యాయని ఆ దేశ జాతీయ విపత్తు నిర్వహణ సంస్థ అధికారులు వెల్లడించారు. ఈ విపత్తు ధాటికి పలు కుటుంబాలు కకావికలమైనట్లు పేర్కొన్నారు. భూకంప ప్రభావిత ప్రాంతాల్లో శిథిలాల కింద చిక్కుకున్న వారిని రక్షించడానికి సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

సూర్య
హైదరాబాద్
మంగళవారం
4 నవంబర్ 2025





"మనం పదే పదే చేసేదే మనం. కాబట్టి, శ్రేష్ఠత అనేది ఒక చర్య కాదు, ఒక అలవాటు." - అరిస్టాటిల్



"గొప్ప వ్యక్తులు చేరుకున్న మరియు ఉంచిన ఎత్తులు ఆకస్మిక విమాన ప్రయాణం ద్వారా సాధించబడలేదు."
- హెన్రీ వాడ్స్వర్త్ లాంగ్ఫెలో



"హృదయం యొక్క సున్నితత్వానికి సమానమైన ఆకర్షణ లేదు."
- జేన్ ఆస్టెన్

# ఏ ప్రాజెక్టునూ పూర్తి చేయని కేసీఆర్



● రాజకీయ దురుద్దేశంతోనే ఎస్ఎల్బీసీ ప్రాజెక్టుపై నిర్లక్ష్యం ● తప్పులు చేసి.. అప్పులు చేసి దోపిడీ చేసిన బీఆర్ఎస్
● ఆ కారణంతోనే ఆ పార్టీని పక్కనబెట్టిన ప్రజలు ● ముంపు గ్రామాల సమస్యను పరిష్కరిస్తాం
● ఎట్టి పరిస్థితుల్లోనైనా ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తాం ● మన్నెవారిపల్లిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరోప్రతినిధి : రాజకీయ దురుద్దేశంతోనే కేసీఆర్ హయాంలో ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు ను పక్కకు పెట్టారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తప్పులు చేసి.. అప్పులు చేసి దోపిడీ చేశారనే కారణంతోనే ప్రజలు బీఆర్ఎస్ని పక్కన బెట్టారని ఆరోపించారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేయకపోతే తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ నేతలని క్షమించరని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనైనా ఎస్ఎల్బీసీ టన్నెల్ని తమ ప్రభుత్వంలో పూర్తి చేస్తామని సీఎం రేవంత్రెడ్డి స్పష్టం చేశారు. ఎస్ఎల్బీసీ విషయంలో తమ ప్రభుత్వంపై హరీశ్రావు చిల్లర మాటలు మానుకోవాలని హితవు పలికారు. నాగర్ కర్నూల్ జిల్లాలోని ఎస్ఎల్బీసీ టన్నెల్ ప్రాంతంపై సీఎం రేవంత్రెడ్డి జియో ఫిజికల్ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా మన్నెవారిపల్లిలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి మాట్లాడారు. గత పదేళ్లలో ఏ ప్రాజెక్టునూ కేసీఆర్ పూర్తి చేయలేదని మండిపడ్డారు. ఇప్పుడు ఆయా ప్రాజెక్టులపై ఏపీ అభ్యంతరం చెబుతోందని పేర్కొన్నారు. కేసీఆర్ నిర్వాకం వల్లే ఆంధ్రప్రదేశ్కు అలుసైపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్కు చిత్తశుద్ధి ఉండి ఉంటే టన్నెల్ పనులు ఎప్పుడో పూర్తయ్యేవని చెప్పుకొచ్చారు. ఎస్ఎల్బీసీని గత కేసీఆర్ ప్రభుత్వం గాలికొదిలేసిందని ధ్వజమెత్తారు. కమీషన్లు రావని కేసీఆర్, హరీశ్రావు ఎస్ఎల్బీసీని పట్టించుకోలేదని ఫైర్ అయ్యారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో 10 కిలోమీటర్లు కూడా టన్నెల్ పనులు పూర్తికాలేదని చెప్పుకొచ్చారు. టన్నెల్ పూర్తి చేస్తే కాంగ్రెస్కు పేరొస్తుందనే కారణంతోనే గాలికొదిలేశారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి. 30 టీఎంసీల తరలింపు, 3 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో 1983లో ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు మంజూరైందని గుర్తుచేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2004లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఎస్ఎల్బీసీ టన్నెల్-1, టన్నెల్-2 పనులను ప్రారంభించారని చెప్పుకొచ్చారు. రూ.1968 కోట్లతో టెండర్లు పిలిచారని గుర్తుచేశారు. టన్నెల్ బోర్ మిషన్తో ఈ దేశంలోనే తొలిసారిగా ఎస్ఎల్బీసీ టన్నెల్కు ఉపయోగించారని వివరించారు. 2014 వరకు కిలోమీటరు వరకు టన్నెల్ పనులు పూర్తి అయ్యాయని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత కేసీఆర్ హయాంలోని పదేళ్లలో పది కిలోమీటర్ల వరకు కూడా ఎందుకు పూర్తి చేయలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఇప్పుడు తమ ప్రభుత్వంలో గ్రావిటీ ద్వారా నల్గొండకు నీళ్లు తీసుకెళ్లాలనుకుంటే అడ్డంకులు సృష్టిస్తున్నారని మండిపడ్డారు సీఎం రేవంత్రెడ్డి. ప్రపంచంలో 40 కిలోమీటర్ల టన్నెల్ ఎక్కడా లేదని చెప్పుకొచ్చారు. ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు పూర్తయితే తెలంగాణకు ఆ రికార్డు దక్కుతుందని ఉద్ఘాటించారు. ఆనాడు రూ.2 వేల కోట్ల ఖర్చుతో ఈ ప్రాజెక్టు పూర్తయ్యేదని స్పష్టం చేశారు. ఇప్పుడు పెరిగిన అంచనాలతో రూ.4600 కోట్ల మేర ఖర్చవుతోందని.. దీంతో ఎస్ఎల్బీసీ టన్నెల్ పూర్తి చేయొచ్చని తెలిపారు. కేసీఆర్ హయాంలో ఈ ప్రాజెక్టును పూర్తి చేయకపోవడమే కాదని.. కృష్ణా నదిపై ఏ ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయకుండా నిర్లక్ష్యం చేశారని ధ్వజమెత్తారు. కేసీఆర్ పదేళ్లలో రూ.1.86 లక్షల వేల కోట్లు కాంట్రాక్టర్లకు ఇచ్చారని ఫైర్ అయ్యారు. అందులో రూ.1.5 లక్షల వేల కోట్లు కాళేశ్వరం కోసమే ఖర్చు చేశారని మండిపడ్డారు. కృష్ణాలో తెలంగాణ వాటాని మనం తీసుకోకపోవడం వల్ల ఆ నీటిని ఆంధ్రప్రదేశ్ తరలించుకు పోతోందని చెప్పుకొచ్చారు. 299 టీఎంసీలు చాలని ఆనాడు హరీశ్రావు సంతకం పెట్టి వచ్చారని ధ్వజమెత్తారు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి. తెలంగాణ వాటా మనకు దక్కాల్సిందేనని ట్రిబ్యునల్లో ఈ విషయంపై తాము వాదనలు వినిపిస్తూ ఒక కొలిక్కి తీసుకొస్తున్నామని వివరించారు. ఇంత తక్కువ ఖర్చుతో 30 టీఎంసీల నీటిని తీసుకెళ్లే ప్రాజెక్టు దేశంలో ఎక్కడా లేదని స్పష్టం చేశారు. తాము అధికారంలోకి వచ్చాక ఎస్ఎల్బీసీ ప్రాజెక్టు పనులు మొదలు పెట్టామని తెలిపారు. అయితే, ఈ పనుల నేపథ్యంలో దురదృష్టవశాత్తూ 8 మంది కార్మికులు చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు బాధ ఉన్నా.. ఆ కుటుంబాలను ఆదుకుని పనులు పూర్తి చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామని చెప్పుకొచ్చారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆర్మీలో ఉన్న పరిచయాలతో ఎస్ఎల్బీసీ ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ముంపునకు గురవుతున్న మర్లపాడు, కేశ్యతండా, నక్కలగండి తండా ప్రజలను ఆదుకుని, డిసెంబర్ 31వ తేదీలోగా సమస్యలని పరిష్కరిస్తామని మాటిచ్చారు. ఇప్పుడు కాకపోతే ఈ ప్రాజెక్టును ఇంకెప్పుడూ పూర్తి చేసుకోలేమని చెప్పుకొచ్చారు. ఎన్ని అడ్డంకులు వచ్చినా పరిష్కరించి ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తి చేసుకోకపోతే నల్గొండ, మహబూబ్నగర్ జిల్లాల ప్రజలకు తీరని నష్టం కలుగుతుందని సీఎం రేవంత్రెడ్డి పేర్కొన్నారు.

## ఎన్ని ట్రైలర్లు వేసినా.. క్లైమాక్స్ మాదే

● డిఎంఎఫ్టి రూ 100 కోట్ల నిధులు ఎటు పోతున్నాయ్
● ప్రజల తరపున ప్రశ్నిస్తే దాడులా..? ● బీఆర్ఎస్ పార్టీనే రాష్ట్రానికి శ్రీరామరక్ష ● విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే రేగా



మణుగూరు ఆర్సి,సూర్య (మేజర్ న్యూస్)-తెలంగాణ భవన్ పై ఆదివారం జరిగిన దాడి తనను బదనాం చేసేందుకు కుట్ర అని బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిలా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. సోమవారం గుట్టమల్లారం లోని హనుమాన్ ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. ఎన్ని ట్రైలర్లు వేసినా క్లైమాక్స్ మాత్రం తమదేనని ధీమా వ్యక్తంచేశారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే సంస్కృతిని గురించి చర్చించుకుంటున్నారని విమర్శించారు. డిఎంఎఫ్టి రూ 100 కోట్ల నిధులు ఎక్కడకు పోతున్నాయో చెప్పాలని డిమాండ్ చేసారు. భద్రాద్రి జిల్లాలోని రోడ్ల గురించే డిజిటల్ క్యాంపెనింగ్ మొదలు పెడితేనే దాడులు చేస్తే..ఇంకా ముందున్నది కథ అంతా అన్నారు.ముగ్గురు మంత్రులు ఉన్న జిల్లాలో ఇద్దరు మంత్రుల క్యాడర్ మాత్రమే వచ్చిందన్నారు.జిల్లాలో రహదారులు మరమ్మత్తులు చేసేంతవరకు నిద్రపోను అన్నారు. ఇందిరమ్మ భవన్ కు సంభందించిన పత్రాలు ఉంటే ప్రభుత్వం మీదే కదా ఎందుకు ప్రజాస్వామ్య పద్దతిలో పోకుండా దాడులకు పాల్పడుతున్నారని రేగా ప్రశ్నించారు. అధికారులతో వచ్చి స్వాధీనం చేసుకోవచ్చుకదా అన్నారు. ప్రజలను ఎందుకు భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. కాగితాలు మాదగ్గర ఉన్నాయి. ఎవరి దగ్గరో మేము కొనలేదు పట్టాదారుని దగ్గర కొనుగోలు చేశామన్నారు. పార్టీ కార్యాలయాన్ని విడిచిపెట్టమని ఎన్ని సంవత్సరాలైన పోరాడతామన్నారు. బిఆర్ఎస్ పార్టీనే రాష్ట్ర ప్రజలకు శ్రీరామరక్ష అన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, కుంట లక్ష్మణ్,పోశం నరసింహారావు, ముత్యంబాబు, ఎడ్ల శ్రీను, యాదగిరి గౌడ్, నూకారపు రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురి ఆలయాన్ని అభివృద్ధి చేస్తాం



● గోదావరి పుష్కరాలకు సకల ఏర్పాట్లు ● ఆలయ మాస్టర్ ప్లాన్ రివ్యూలో దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ

తెలంగాణ బ్యూరోప్రతినిధి : జగిత్యాల జిల్లాకు చెందిన ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయాన్ని సమగ్రంగా అభివృద్ధి చేస్తామని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. గోదావరి పుష్కరాలకు కూడా సంపూర్ణ ఏర్పాట్లు చేయాలని సూచించారు. ధర్మపురి ఆలయ మాస్టర్ ప్లాన్ పై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ రివ్యూ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, దేవాదాయ శాఖ ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, ఎండోమెంటు డైరెక్టర్ హరీష్, డిపార్టుమెంటు ఉన్నతాధికారులు, ఆలయ ఈవో తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ... వందలాది సంవత్సరాలు చరిత్ర గల ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ అభివృద్ధి పనులు ఆగమశాస్త్రం, వేద పండితులు, స్థానికుల, భక్తులు మనోభావాలకు అనుగుణంగా పునర్నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ధర్మపురిలో కొలువైన శ్రీ లక్ష్మీనరసింహస్వామి స్వయంభు మూర్తి, ఋషులు, దేవతలు సంచరించిన పవిత్ర ప్రాంతం, ఈ అంశం దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు. దాంతోపాటు, 2027 జూలై లో రానున్న గోదావరి పుష్కరాలను దక్షిణ భారత కుంభమేళాగా ఘనంగా నిర్వహించేందుకు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని చెప్పారు. గోదావరి పుష్కరాలకు శాశ్వత ప్రాతిపదికన ఏర్పాట్లు చేయడానికి అవసరమైన ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. ధర్మపురిలోని గోదావరి తీరం వెంట ఉన్న ప్రధాన ఆలయాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యతనివ్వాలని మంత్రి ఆదేశించారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా తగు సదుపాయాలు కల్పించేందుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని చెప్పారు. మాస్టర్ ప్లాన్ కు అవసరమైన స్థల సేకరణ వివరాలు మంత్రి, అధికారులను అడిగి సంపూర్ణంగా తెలుసుకున్నారు. స్థల పురాణం ఆధారంగా చర్యలు తీసుకోవాలన్నారు. మొత్తం రూ. 50 కోట్లతో చేపట్టే నిర్మాణాల్లో ఎక్కడా రాజీ పడకుండా చూడాలని చెప్పారు.

**సురేఖ అక్కకి ప్రత్యేకంగా ధన్యవాదాలు**

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వెల్ఫేర్ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ... తన సొంత నియోజకవర్గంలో కొలువై ఉన్న స్వామివారి ఆలయాన్ని విస్తృతంగా అభివృద్ధి పరుస్తున్న దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ఇంత పని ఒత్తిడిలోనూ తమ టెంపుల్ కోసం ప్రత్యేకంగా టైం కేటాయించి... అభివృద్ధి చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. ఈ టెంపుల్ కోసం అయ్యే స్థల సేకరణకి సంబంధించిన అంశాల్లో తాను ప్రత్యేకంగా చొరవ తీసుకుంటానని హామీనిచ్చారు. అందరి సహకారంతో గోదావరి పుష్కరాలు కూడా విజయవంతంగా చేస్తామని హామీనిస్తున్నట్టు వెల్లడించారు.

## బోర్డు సభ్యులతో చైర్మన్ ట్రయల్ మీటింగ్



విజయవాడ : కనకదుర్గమ్మ దేవస్థానం చైర్మన్ శ్రీమతి బర్రా రాధాకృష్ణ సోమవారం ఛాంబర్లలో నూతనంగా నియమితులైన బోర్డు సభ్యులతో ట్రయల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం ఈ నెల 7వ తేదీన జరగబోయే తొలి బోర్డు సమావేశానికి సన్నాహక భేటీగా జరిగింది. తొలి సమావేశంలో చర్చించవలసిన ఎజెండాలపై చైర్మన్ మరియు సభ్యులు కూలంకషంగా చర్చించారు.సమావేశం అనంతరం, చైర్మన్ మరియు అందుబాటులో ఉన్న సభ్యులు క్షేత్రస్థాయిలో పర్యటించి పలు విభాగాలను తనిఖీ చేశారు. బుద్ధవారి గుడి వద్ద లడ్డూ తయారీ పోట్టును, శృంగేరి మండపం వద్ద అన్నప్రసాదం హాలును, అలాగే కొత్తగా నిర్మిస్తున్న అన్నదానం భవనం మరియు కొత్త లడ్డూ పోట్టు భవనాలను సందర్శించి, భవిష్యత్తు కార్యాచరణ మెరుగుదల కోసం పరిశీలనలు చేశారు.ఆ తర్వాత, కనకదుర్గనగర్ సమీపంలోని కొండ దిగువన ఉన్న దుకాణాలు మరియు విక్రయదారులను తనిఖీ చేశారు. ఆలయానికి నడిచి వెళ్లే భక్తులకు ఇబ్బంది కలగకుండా ఫుట్పాత్ను ఆక్రమించవద్దని దుకాణదారులకు స్పష్టమైన సూచనలు ఇచ్చారు. ఇంజనీరింగ్ విభాగం ద్వారా కొత్తగా బారికేడింగ్ మరియు మార్కింగ్ ఏర్పాటు చేస్తామని, అందుకు దుకాణదారులు సహకరించాలని కోరగా, వారు అంగీకారం తెలిపారు.ఈ సమావేశం మరియు తనిఖీ కార్యక్రమంలో చైర్మన్ బర్రా రాధాకృష్ణతో పాటు సభ్యులుగా అవ్వారు శ్రీనివాస రావు, బడేటి ధర్మారావు, గూడపాటి వెంకట సరోజిని దేవి, హరి కృష్ణ, మన్నే కలవతి, పద్మావతి ఠాకూర్, పెనుమత్స రాఘవ రాజు, సుకాసి సరిత, తాంబళ్లపల్లి రామ దేవి, ఎల్.డి.పి.దుర్గా ప్రసాద్, ప్రధాన అర్చకులు (ఎక్స్-అఫిషియో సభ్యులు), మరియు ప్రత్యేక ఆహ్వానితులుగా మార్తి రామ బ్రహ్మం, వెలగపూడి శంకర్ బాబు పాల్గొన్నారు.

# నిన్నటి ఘటన ట్రైలర్ మాత్రమే



● కార్యకర్తల కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధం ● ఇందిరమ్మ భవన్ను ఆక్రమిస్తే పార్టీ శ్రేణులు ఊరుకోరు
● విలేకరులతో ఎమ్మెల్యే పాయం

మణుగూరుఆర్సి,సూర్య (మేజర్న్యూస్)- కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు కష్టపడి కట్టించుకున్న ఇందిరమ్మ భవన్ ను ఆక్రమిస్తే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు చూస్తూ ఊరుకోరని స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మండిపడ్డారు.సోమవారం ప్రజా భవన్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.ఆదివారం తెలంగాణ భవన్గా ఉన్న ఇందిరమ్మ భవన్ ను స్వాధీనం చేసుకునేందుకు వెళ్లిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు.శాంతియుతంగా వెళ్లి స్వాధీనం చేసుకునే క్రమంలో గల్లాలు పట్టుకుని దూషించడంతో ఎదురుదాడి చేయడం జరిగిందన్నారు. ముందుగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కోసం స్థలం ఇచ్చిన పిల్లారి శెట్టి హరిబాబు మాట్లాడుతూ 1985-86లోనే ప్రస్తుతం ఉన్న తెలంగాణ భవన్ ఉన్న స్థలాన్ని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం కోసం ఇవ్వడం జరిగిందని స్పష్టం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ 2009లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నిర్మాణం కోసం భూమిపూజ చేశారని,2010లో నిర్మాణం జరిగిందని తెలిపారు. 2011 నుండి 2019 వరకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంతోనే ఇంటి పన్ను ఉందన్నారు.2018లో కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా గెలిచిన రేగాకాంతారావు కొద్ది రోజుల్లోనే బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లి ఇందిరమ్మ భవన్ను తెలంగాణ భవన్గా మార్చారన్నారు.
ఇందిరమ్మ భవన్ కోసం ఇప్పటి మంత్రులుగా భట్టి విక్రమార్క, సీతక్క, ఎంపీ బలరాంనాయక్ ,అప్పటి డీసీసీ అధ్యక్షులు వనమా వెంకటేశ్వరరావులు వస్తే బారికేడ్లు అడ్డంగా పెట్టి అడ్డుకున్నది నువ్వు కాదా అని ప్రశ్నించారు. చందా హరికృష్ణ పేరు మీద ఉన్న ప్రస్తుత భవనం హరికృష్ణ తనకు అమ్మాడని తన దగ్గర లింకు డాక్యుమెంట్స్ కూడా ఉన్నాయని ఎమ్మెల్యే తెలిపారు.ఇక తాను ఊరుకోనని హెచ్చరించారు.

**-ఆ భవనం కాంగ్రెస్ పార్టీదే...పొదెం వీరయ్య**

ఎప్పుడూ ఆ భవనం కాంగ్రెస్ పార్టీదేనని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పొదెం వీరయ్య అన్నారు.ఆదివారం ఇందిరమ్మ భవన్ ను తిరిగి స్వాధీనం చేసుకున్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులను ముందుగా అభినందించారు.
సమావేశంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు, లీగల్ అడ్వైజర్ సతీష్,మైనారిటీ జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఖాన్, మండల, పట్టణ అధ్యక్షులు పిరినాకి నవీన్, శివ సైదులు, కూచిపూడి బాబు, కూరపాటి సౌజన్య, మండలాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

## ఏపీలో మరోసారి వర్షాలు

రేపటి నుంచి దక్షిణ కోస్తా, రాయలసీమలో ప్రభావం..



అమరావతి : ఆంధ్రప్రదేశ్తో పాటు తెలంగాణలో మొంథా తుఫాన్ బీభత్సం సృష్టించింది.. ఏపీలో జరిగిన నష్టాన్ని కేంద్రానికి నివేదిస్తూ.. ఆదుకోవాల్సిందిగా విజ్ఞప్తి చేసింది రాష్ట్ర ప్రభుత్వం.. అయితే, మొంథా తుఫాన్ నుంచి తేరుకోక ముందే.. మరోసారి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరశాఖ పేర్కొంది.. ఏపీలో మరోసారి వర్షాలు ఉధృతం కానున్నాయి. ఈనెల 5వ తేదీ నుంచి దక్షిణ కోస్తా, రాయలసీమలో ప్రభావం పెరుగుతుంది. దీనికి స్థానిక వాతావరణ పరిస్థితులు కారణమని నిపుణులు అంచనా వేస్తున్నారు. దీంతో రైతుల్లో కలవరపాటు మొదలైంది. తీవ్ర తుఫాన్ కారణంగా జరిగిన పంటనష్టం కళ్ళ ముందే వుండగా మళ్ళీ వర్షాల హెచ్చరికలతో భయపడుతున్నారు.ప్రస్తుతం వాతావరణంలో అనూహ్యమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయి. మొంథా తుఫాన్ తర్వాత తేమశాతం తగ్గిపోవడంతో పొడి వాతావరణం నెలకొంది. ఫలితంగా ఎండతీవ్రత పెరిగింది. అసలు వింటర్ సీజన్లో వున్నామా%?%?. అనే అనుమానం కలిగే స్థాయిలో ఉక్కపోతలు ఎక్కువయ్యాయి. సాధారణం కంటే మూడు డిగ్రీలు అంత కంటే ఎక్కువ పగటి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దీంతో క్యుములోనింబస్ మేఘాలు ఏర్పడేందుకు వాతావరణం సహకరిస్తోంది. మరోవైపు, ఉత్తర భారతంలో వెస్టన్ డిస్రబెన్స్ వుంది. ఇప్పటికే ఏలూరు, అల్లూరి,అనకాపల్లి సహా పలు జిల్లాల్లో మోస్తరు వర్షాలు కురుస్తున్నాయి. అటు, మయన్మా ర్ తీరం దగ్గర ఒక అల్పపీడనం ఏర్పడనుండగా దాని ప్రభావం ఏపీ వైపు వచ్చే చాన్స్ కనిపించడం లేదు. ఈనెల 10 తర్వాత ఈ శాన్య రుతుపవన గాలులు మళ్ళీ యాక్టివేట్ అయ్యే సూచనలు వున్నాయి.

# కల్తీ మద్యం సూత్రధారులందరినీ బయటకు లాగుతాం

● తప్పు చేసి కులం కార్డు వాడుకుంటే తాట తీస్తాం ● ప్రభుత్వాన్ని అస్థిరపరచడమే లక్ష్యంగా మద్యం కల్తీ
● దొంగల బండిలా వైసీపీ తయారైంది ● కల్తీ మద్యం, డ్రగ్స్ వ్యాపారాలలో వైసీపీ నేతల పాత్ర హేయం
●పక్కా ఆధారాలతోనే జోగిని సిట్ అరెస్టు చేసిందన్న మంత్రి కొల్లు రవీంద్ర



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో కల్తీ మద్యం పాత్రధారులతో జోగి రమేష్ బంధాలపై పక్కా ఆధారాలు ఉండడంతోనే సిట్ అరెస్టు చేసిందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ.. నకిలీ మద్యం తయారీకి జోగి రమేష్ ఏవిధంగా కుట్ర చేశారో జనార్ధనరావు స్టేట్మెంట్తో బయట పడింది. గత ప్రభుత్వంలో నకిలీ మద్యం వల్ల 30 వేల మంది చనిపోయారు. వేలాది మంది కిడ్నీ, లివర్ సమస్యలతో ఇప్పటికీ ఆస్పత్రుల్లో ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్నారు.ప్రజల ప్రాణాలు తీసి, ఆస్తుల్ని కొల్లగొట్టిన వైసీపీ నేతలు తమ బండారం బయటపడి ఆధారాలతో అరెస్టు చేస్తే కులం పేరు వాడుకోవడం సిగ్గుచేటు అని ధ్వజమెత్తారు. ప్రజల దృష్టి మళ్లించి, ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు కుట్రలు చేస్తున్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత సిట్ విచారణ చేపట్టడంతో.. జోగి రమేష్ పాత్ర మొత్తం బయటపడింది. మొలకలచెరువు, ఇబ్రహీంపట్నంలో కల్తీ మద్యాన్ని ప్రభుత్వం పైకి నెట్టేందుకు ప్రయత్నిస్తున్నారు. 2006 నుండే జోగి రమేష్, జనార్ధనరావు మద్యం వ్యాపారంలో ఉన్నారు. తొలుత స్వర్ణ బార్ ఏర్పాటు చేసి తర్వాత చెర్రీస్ బార్ అండ్ రెస్టారెంట్గా మార్చారు. ఈ నకిలీ మద్యం వ్యాపారంలో జోగి రమేష్ తమ్ముడు జోగి రాము కూడా భాగస్వామిగా ఉన్నాడు. తర్వాత బాలాజీ బార్ ఏర్పాటు చేసి గుడ్విల్కి అమ్ముకున్నారు. తర్వాత ఏఎన్ఆర్ బార్గా పేరు మార్చి సిండికేట్ నడిపించారు. ఈ వ్యవహారమంతా జనార్ధనరావు సిట్ అధికారులకు వివరించాడు.2019లోనే కల్తీ మద్యం తయారు చేసి ఎన్నికల వరకు నడిపించారు. కూటమి ప్రభుత్వం రాగానే కల్తీని నిలిపివేసి మళ్లీ మొదలు పెట్టినట్లు జనార్ధనరావు తెలిపారు.జోగి రమేశ్ ప్రోద్బలంతోనే నకిలీ మద్యం తయారు చేశామని, దానికి రూ.3 కోట్లు ఇస్తానని జోగి రమేశ్ చెప్పారని జనార్ధనరావు సిట్ విచారణలో చెప్పారు. సెప్టెంబర్ 23న జోగి రమేశ్ ఇంటికి వెళ్లి జనార్ధనరావు కలిసిన మాట వాస్తవం కాదా? 24న జనార్ధనరావు ఆఫ్రికా వెళ్లిన మాట వాస్తవం కాదా?కల్తీ మద్యం కేసులో జనార్ధనరావును అక్టోబర్ 10న అరెస్టు చేయడం జరిగింది. మరి ఆనాడే జనార్ధనరావు జోగి రమేశ్ ప్రోద్బలంతోనే నకిలీ మద్యం తయారు చేశామని చెప్పారు. నిజంగా కక్షతోనే అరెస్టు చేయాలనుకుంటే అప్పుడే జోగి రమేశ్ను అరెస్టు చేసేవాళ్లం. కానీ మేము నిజాయితీగా విచారణ చేసి, సాక్ష్యాధారాలన్నీ సేకరించిన తర్వాతే సిట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. కల్తీ మద్యం తయారీ కేసులో జోగి రమేశ్ పేరు ఉంది. అందుకే అరెస్టు చేశారు. తప్పు చేయలేదు అని ధాంభీకాలకు పోతున్న జోగి రమేష్ విచారణకు ఎందుకు సహకరించడం లేదు. విచారణకు సహకరించకుండా దొంగ ప్రమాణాలు చేస్తానని మాట్లాడుతున్నాడు.బీసీలపై ప్రమాణాలు చేస్తానని అంటున్నాడు. ఏం అర్హత ఉందని జోగి రమేశ్ బీసీలపై ప్రమాణం చేస్తున్నాడు? అధికారంలో ఉన్న ఐదేళ్లు బీసీ నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టి వేధించారు. అచ్చెన్నాయుడు, అయన్నపాత్రుడు, యనమల రామకృష్ణుడు సహా నాపై కూడా తప్పుడు కేసులు పెట్టి అరెస్టు చేశారు. రేపల్లెలో అమర్నాథ్ గౌడ్ను పెట్రోల్ పోసి అతికిరాతంగా కాల్చి చంపిన రోజు మీకు బీసీలు గుర్తు రాలేదా? తోట చంద్రయ్య అనే కార్యకర్తను నడిరోడ్డుపై పీక కోసి చంపినపుడు బీసీలు గుర్తుకు రాలేదా?గూగుల్ టేక్ అవుట్, బ్యాంక్ లావాదేవీలు, సీసీ ఫుటేజీలు అన్నీ పరిశీలించిన తర్వాతే జోగి రమేష్ను సిట్ అధికారులు అరెస్టు చేశారు. తప్పు చేసి కులాలు, మతాలు, బీసీ వర్గాలని తప్పించుకునే ప్రయత్నం చేయడం నిజంగా దుర్మార్గం. వైసీపీ బ్రతుకే క్రిమినల్ మైండ్. సొంత బాబాయ్ను చంపి గొడ్డలి పోటు అంటూ నారాసుర రక్త చరిత్ర అని సాక్షిలో వార్తలు వేశారు. క్రిమినల్ మైండ్ ఉన్నవాళ్లంతా ఒకే చోటకు చేరుతారనడానికి నిదర్శనం వైసీపీ.కోర్టులో నుండి సాక్ష్యాధారాలను ఎత్తుకెళ్లిన కాకాణి గోవర్ధన్ రెడ్డిపై జగన్ రెడ్డి ఏమైనా చర్యలు తీసుకున్నాడా? జంగారెడ్డిగూడెంలో కల్తీ మద్యం తాగి 27 మంది చనిపోతే కనీసం విచారణ కూడా చేయించలేదు. ఆ బాధితులకు కనీసం ఆర్థిక సాయం కూడా చేయలేదు. విజయవాడలో వైసీపీ చెందిన మాజీ ఎమ్మెల్యే బార్లో కల్తీ మద్యం తాగి 6 గురు చనిపోతే జగన్ రెడ్డి ఏమి యాక్షన్ తీసుకున్నారు? వసీపీ హయాంలో జరిగిన రూ.3500 కోట్ల మద్యం కుంభకోణం సాక్ష్యాలతో సహా బయటపడుతుంటే దాని నుండి ప్రజల దృష్టి మళ్లించడానికి జగన్ రెడ్డి కుట్రపూరితంగా వ్యవహరిస్తున్నారు.ఉదయం 4 గంటలకు పోలీసులు వస్తే 3 గంటలపాటు విచారణకు సహకరించకుండా జోగి రమేష్ నానా యాగీ చేశారు. అలాగే హాస్పిటల్ను అనుచరులతో ధ్వంసం చేయించారు.
విశాఖపట్నంలో వైసీపీ విద్యార్థి విభాగ అధ్యక్షులు కొండా రెడ్డి డ్రగ్స్ వ్యాపారం చేస్తున్నాడు. ఇవన్నీ కూడా బయటకు రావడంతో ప్రజల దృష్టి మళ్లించడానికి వైసీపీ కుట్రలు చేస్తున్నారు. మా ప్రభుత్వంలో సోషల్ మీడియాలో పోస్టు పెట్టిన వ్యక్తిని, నకిలీ మద్యంలో ఉన్న జయచంద్రా రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేసి కేసులు పెట్టాం. నకిలీ మద్యం విషయంలో నిజాయితీగా విచారణ చేస్తుంటే ఎందుకింత గోల చేస్తున్నారో సమాధానం చెప్పాలని మంత్రి కొల్లు రవీంద్ర నిలదీశారు.

### ఎంపీ కేశినేని శివనాథ్ను కలిసిన
## రెండు తెలుగు రాష్ట్రాల ప్రెస్ అకాడమీ చైర్మన్లు



విజయవాడ : ఆంధ్రప్రదేశ్ ప్రెస్ అకాడమీ చైర్మన్ ఆలపాటి సురేష్ కుమార్, తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి మర్యాద పూర్వకంగా ఎంపీ కేశినేని శివనాథ్ ను కలిశారు. గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయం ఎన్టీఆర్ భవన్ లో ఎంపీ కేశినేని శివనాథ్ ను ఐ.జె.యు, ఎ.పియు.డబ్ల్యూ, జె నేతలతో కలిసి రెండు తెలుగు రాష్ట్రాల ప్రెస్ అకాడమీ చైర్మన్లు సోమవారం కలిశారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ ప్రస్తుతం మీడియాలో నెలకొన్న పరిస్థితుల గురించి, పలు రాజకీయ అంశాలపై చర్చించుకున్నారు.ఈ కార్యక్రమంలో ఐ.జె.యు జాతీయ కార్యదర్శి డి.సోమసుందరరావు, ఎ.పి.యు.డబ్ల్యూ.జె రాష్ట్ర అధ్యక్షుడు ఐ.వి.సుబ్బారావు, ఎ.పి.యు.డబ్ల్యూ.జె ప్రధాన కార్యదర్శి కంచల జయరాజ్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## నల్లపురెడ్డి బుద్ధి మార్చుకో.. లేకుంటే తాటతీస్తాం

### ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ తీవ్ర వ్యాఖ్యలు



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : మహిళలను అవమానించడం, కించపరిచేలా మాట్లాడటమే వైసీపీ నాయకులు పనిగా పెట్టుకున్నారని ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ మండిపడ్డారు. సోమవారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆమె మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఎంతో నిష్టతో భవానీ దీక్ష వేసుకున్నా... కానీ రాజకీయ అభిప్రాయాలు చెప్పేందుకు దీక్షలో ఉన్న కూడా ప్రెస్ మీట్ పెట్టాల్సి వస్తుంది. టీడీపీ నాయకులు సిద్ధాంతంతో పనిచేస్తారు. ప్రతి మహిళకు టీడీపీలో గౌరవం ఉంటుంది. ఒక అమ్మవారిలా మహిళలను టీడీపీ నాయకులు చూస్తారు. కానీ వైసీపీ నాయకులు మాత్రం మహిళలను అసభ్యకరంగా మాట్లాడటం, కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం చేస్తున్నారు. కన్న తల్లిని చెల్లిని ఆస్తి కోసం ఇంట్లో నుంచి తరిమిన వ్యక్తి జగన్. అలాంటి వ్యక్తి నడిపే పార్టీ నుంచి వచ్చిన వ్యక్తి ప్రసన్న కుమార్ రెడ్డి మహిళను మురి?త్పపు వ్యాఖ్యలు చేస్తున్నాడు. మహిళా లోకానికి మహిళా జాతికి నారా భువనేశ్వరిపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఉన్నతమైన కుటుంబంలో పుట్టినా పేదల కోసం పనిచేస్తున్న మహిళ నారా భువనేశ్వరి. నా వంత నేను సమాజానికి ఏదైనా చేయాలని ఒక పారిశ్రామిక వేత్తగా ఎదిగినా ఒదిగి ఉన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఎక్కడా ఏ విపత్తు వచ్చినా ఒక అమ్మలా స్పందించి నిరాశ్రయులను అక్కున చేర్చుకుంటున్నారు. ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఎంతో మంది మహిళలకు ఆదర్శంగా నిలిచారు. నెల్లూరులో వరస్ట్ రాజకీయ నాయకుడిగా ఉన్న ప్రసన్న కుమార్ రెడ్డి... నేడు నీచ వ్యాఖ్యలతో రాష్ట్ర ప్రజలు అసహ్యించుకునే స్థాయికి ఎదిగాడు. పేదలకు ఉపయోగపడే విధంగా రాష్ట్ర ప్రభుత్వం పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలు నిర్మిస్తుంటే దాన్ని అడ్డుకుంటున్నారు. అసలు వైసీపీ మురు?లకు పీపీపీ విధానం అంటే ఏంటో కూడా తెలియదు. పేద ప్రజలకు సేవ చేసేందుకు వస్తున్న వాళ్లకు వైసీపీ నాయకులు అడ్డుపడుతున్నారు. టీడీపీ నాయకుల గురించి, మహిళల గురించి, మా అన్న ఎన్టీఆర్ కుటుంబ సభ్యుల గురించి మాట్లాడితే ఊరుకునేది లేదని వైసీపీ నాయకులను హెచ్చరిస్తున్నాం. మీ ప్రవర్తన ఇలాగే ఉంటే శిక్ష పడక తప్పదు. ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసినా వైసీపీ నాయకులకు ఇంకా సిగ్గు రాలేదు. ఇలాగే ప్రవర్తిస్తే రాబోయే ఎన్నికల్లో 0 సీట్లు వస్తాయి. జగన్ వెంటనే ప్రసన్న కుమార్ రెడ్డిని వైసీపీ నుంచి సస్పెండ్ చేయాలి. నారా భువనేశ్వరికి నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి బహిరంగ క్షమాపణలు చెప్పాలి. ఇలాగే ప్రసన్న కుమార్ రెడ్డి వ్యవహరిస్తే ఇంటికి వచ్చి తంతాం. మహిళల గురించి మాట్లాడితే తాటతీస్తామని వైసీపీని హెచ్చరిస్తున్నాం.



# దేశంలోని బస్సులు
# నరకం వైపు పరుగులు

**వరుస సంఘటనలతో ప్రయాణీకులు బెంబేలు**
**రోడ్డు ప్రమాదమో... బస్సు దహనమో పరిపాటైన వైనాలు**
**ప్రైవేట్ - ఆర్టీసీ బస్ ఏదైనా గాల్లోనే ప్రయాణికుల ప్రాణాలు**

**దేశవ్యాప్తంగా రోడ్డు ప్రయాణం అంటే వణికిపోయేలా ఇటీవల వరుస ప్రమాదాలు సంభవిస్తున్నాయి. గత నెల 24న కర్నూల్ జిల్లాలో జరిగిన బస్సు ఫైరింగ్ లో 20 మంది చనిపోయారు. నిన్న రాజస్థాన్ లో బస్సు ప్రమాదంలో 18 మంది చనిపోయారు. గత నెల 28న రాజస్తాన్ లో బస్సులో కాలిపోయిన ఘటనలో ముగ్గురు చనిపోయారు. తాజాగా బాపట్లలోని సత్యవతిపేట వద్ద జరిగిన కారు ప్రమాదంలో నలుగురు ప్రాణాలు కోల్పోయారు. ఇలా నిత్యం ఎక్కడో చోట రోడ్డు ప్రమాదాలు జరుగుతుంటడం వాటిల్లో భారీగా ప్రాణ నష్టం సంభవిస్తుండటం దేశంలో ఆందోళన కలిగిస్తోంది.**

దేశంలో బస్సుల్లో ప్రయాణించాలంటేనే బిక్కుబిక్కుమంటూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడింది. నరకానికి రహదారిగా మారింది బస్సు ప్రయాణాలు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ లోని కర్నూలు జిల్లా డోన్ ప్రాంతంలో జరిగిన ఓ ప్రమాద ఘటనతో చెలరేగిన మంటలు 25 మంది ప్రాణాలు అగ్నికి ఆహుతి అయ్యాయి.సోమవారం తెల్లవారు జామున రంగారెడ్డి జిల్లా చేవెళ్ల ప్రాంతంలో ఆర్టీసీ బస్సును మితిమీరిన వేగంతో కంకర్ టిప్పర్ ఢీకొట్టడంతో 20 మందికి పైగా అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్ర గాయలైన వారిని ఇటు హైదరాబాద్ కు స్వల్ప గాయాలైన వారిని వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఆసుపత్రి తో పాటు చేవెళ్ల ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. చికిత్స పొందుతూ కూడా సుమారు పదిమంది మరణించినట్లు తెలుస్తోంది. తాండూర్ నుండి తాండూర్ నుండి బయలుదేరిన ఆర్టీసీ బస్సులో 70 మంది ప్రయాణికులు ఉన్నారు. మితిమీరిన వేగంతో కంకర టిప్పర్ ఆర్టీసీ బస్సును ఎదురుగా ఢీకొట్టడంతో సుమారు డ్రైవర్ వైపు ఉన్న 8, 9 సీట్లలో ప్రయాణిస్తున్న ప్రయాణికులు మరణించగా, టిప్పర్ డ్రైవర్ సీట్లోనే శవమై నుజ్జునుజ్జు అయ్యాడు. క్షత గాత్రుల అహకారాలు మిన్నంటాయి కర్నూల్ బస్సు ప్రమాద ఘటనను మరిచిపోకముందే మరో ట్రావెల్స్ లో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. రాజస్థాన్ లోని జైపూర్–ఢిల్లీ జాతీయ రహదారిపై బస్సు మంటల్లో చిక్కుకుని ముగ్గురు కార్మికులు సజీవదహనం అయ్యారు. మరో 10 తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో కూడా కొందరి పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం జైపూర్ కు తరతించారు.

**ప్రమాదం ఎలా జరిగింది?** ఉత్తర ప్రదేశ్ నుండి కొందరు ఇటుక బట్టీ కార్మికులను తరలిస్తుండగా జైపూర్ సమీపంలో ప్రమాదం జరిగింది. ప్రమాదవశాత్తు బస్సు హైటెన్షన్ వైర్లకు తగలడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి... వెంటనే కొందరు కార్మికులు అప్రమత్తమై బస్సులోంచి దిగిపోయారు. కానీ కర్నూల్ అగ్నిప్రమాదం మాదిరిగా క్షణాల్లో బస్సు మొత్తాన్ని మంటలు అంటు కున్నాయి... దీంతో కొందరు ప్రయాణికులు తప్పించుకోలేకపోయారు. ఈ ప్రమాదంలో ఇప్పటికే కొందరు ప్రాణాలు కోల్పోగా మరికొందరు ప్రాణాపాయ స్థితిలో హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు.

**బస్సు ప్రమాదాలకు 130 మంది బలి బీ** మాజీ ఇండియన్ ఆయిల్ ఛైర్మన్ శ్రీకాంత్ ఎం వైద్య లింక్డ్ఇన్లో వరుస బస్సు ప్రమాదాలపై స్పందించారు. "భారత్లో స్లీపర్ బస్సులు ఎన్నో కుటుంబాల జీవితాలను నాశనం చేశాయి. గత కొన్నేళ్లుగా వరుసగా జరుగుతున్న అగ్నిప్రమాదాలే దీనికి నిదర్శనం. ఇది పూర్తిగా బాధ్యతారహితమైన బస్సుల డిజైన్ ఫలితమే" అని పేర్కొన్నారు.
ఇటీవల కొద్ది కాలంలోనే జరిగిన బస్సు ప్రమాదాల్లో 41 మంది చనిపోయారు. కర్నూలులో 19 మంది, రాజస్థాన్ గ్రామీణ ప్రాంతాల్లో 20 మంది. గత 10 ఏళ్లలో స్లీపర్ బస్సుల్లో జరిగిన అగ్నిప్రమాదాల్లో 130 మందికి పైగా ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు. ఇది దురదృష్టం కాదు%ౌ% బస్సుల డిజైన్ వల్ల జరిగిన పెద్ద తప్పు" అని శ్రీకాంత్ ఆందోళన వ్యక్తం చేశారు.

**స్లీపర్ బస్సుల డిజైన్ :** స్లీపర్ బస్సుల నిర్మాణ విధానం భద్రతా ప్రమాణాలకు విరుద్ధంగా ఉందని నిపుణులు చెబుతున్నారు. ఈ బస్సుల్లో సాధారణంగా 2%ఇ%1 సీటింగ్ ప్యాటర్న్ ఉంటుంది. ఒకసారి 30 నుంచి 40 మంది వరకు ప్రయాణించవచ్చు. బెర్త పొడవు సుమారు 6 అడుగులు, వెడల్పు 2.5 అడుగులు మాత్రమే ఉంటుంది. అయితే ఈ బస్సుల్లో కేవలం స్లీపర్ సీట్లు మాత్రమే ఉండడంతో బస్సు మధ్యలో ఉండే స్థలం చాలా ఇరుకుగా ఉంటుంది. లావుగా ఉండే ఒక వ్యక్తి కూడా సరిగ్గా నడవలేని పరిస్థితి ఉంటుంది. దీంతో ఏదైనా ప్రమాదం జరిగిన సమయంలో ప్రయాణికులు బస్సులో నుంచి బయటకు అంత సులభంగా వచ్చేందుకు అవకాశం ఉండడం లేదు. బస్సు లోపలి నిర్మాణం సౌకర్యవంతంగా ఉన్నా, ఎమర్జెన్సీ ఎగ్జిట్లు సరైన ప్రదేశాల్లో లేకపోవడం, ఫైర్ సేఫ్టీ వ్యవస్థలు లేకపోవడం వంటి అంశాలు మరణాల సంఖ్య పెరగడానికి కారణమవుతున్నాయి.

**బస్సుల ఎత్తు కూడా ఓ కారణం**
స్లీపర్ బస్సుల ఎత్తు సాధారణ బస్సుల కంటే ఎక్కువగా ఉంటుంది. సుమారు 8 నుండి 9 అడుగుల వరకు ఉంటాయి. ఈ ఎత్తు కారణంగా బయట నుంచి ఎవరైనా కాపాడేందుకు ప్రయత్నించినా.. బస్సు లోపలికి వెళ్లడంలో ఇబ్బంది ఉంటుంది. ఇది రెస్క్యూ ఆపరేషన్ను ఆలస్యం చేస్తూ మరణాల సంఖ్య పెరగడానికి కారణమవుతుంది.

**డ్రైవర్ల అలసట, రాత్రి ప్రయాణాల ముప్పు:**
స్లీపర్ బస్సులు ఎక్కువగా రాత్రివేళల్లో దూర ప్రయాణాలకు వినియోగిస్తారు. గంటల కొద్దీ నిరంతరంగా డ్రైవింగ్ చేయడం వల్ల డ్రైవర్లు అలసటకు గురవుతున్నారు. 2018లో నిర్వహించిన సర్వే ప్రకారం, సుమారు 25 శాతం మంది డ్రైవర్లు నిద్ర మత్తుతో డ్రైవింగ్ చేశామని అంగీకరించారు. అయితే కొన్ని అధునాతన బస్సుల్లో డ్రౌజీనెస్ అలర్ట్ సిస్టమ్స్ ఉన్నా, వాటి పనితీరు సరిగ్గా ఉండదని నిపుణులు సూచిస్తున్నారు. మరీ ముఖ్యంగా అర్ధరాత్రి ఒంటిగంట నుంచి ఉదయం 5 గంటల మధ్య ప్రమాదాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

**ప్రమాదంలో ఆ రెండు నిమిషాలే కీలకం :** నిపుణుల ప్రకారం, ప్రమాదం జరిగిన తర్వాత మొదటి రెండు నిమిషాలలో తీసుకునే చర్యలే ప్రాణాలను కాపాడగలవు. స్లీపర్ బస్సుల్లో ఎక్కువ మంది నిద్రలో ఉండటంతో మొదటి క్షణాల్లోనే గందరగోళం నెలకొంటుంది. లోయర్ బెర్త్లో ఉన్నవారికి బయటపడే అవకాశం ఉన్నా, అప్పర్ బెర్త్లో ఉన్నవారు చిక్కుకుపోయే అవకాశం ఎక్కువగా ఉంటుంది. సమయానికి తలుపులు లేదా ఎమర్జెన్సీ ఎగ్జిట్లు తెరవకపోతే పరిస్థితి భయంకరంగా మారుతుంది.



**ప్రయాణానికి ముందు తీసుకోవాల్సిన జాగ్రత్తలు:** స్లీపర్ బస్సుల్లో ఎక్కే ముందు ప్రయాణికులు కొన్ని జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలి: బస్సులో ఫైర్ ఎక్స్టింగ్విషర్ ఉందో లేదో పరిశీలించాలి. ఎమర్జెన్సీ ఎగ్జిట్ లొకేషన్ ఎక్కడుందో తెలుసుకోవాలి. డ్రైవర్ విశ్రాంతిగా ఉన్నాడో లేదో, అతని ప్రవర్తనను గమనించాలి. సాధ్యమైనంత వరకు నైట్ ట్రిప్లను తగ్గించడం, లేదా మధ్య రాత్రి తర్వాత ప్రారంభమయ్యే ప్రయాణాలను నివారించడం మంచిది. బస్సు కంపెనీకి ఆర్టీవో అనుమతులు ఉన్నాయో లేదో, బస్సు స్థితి సరిగా ఉందో కచ్చితంగా చూడాలి. వీలైతే మధ్య మధ్యలో డ్రైవర్ను మాట్లాడిస్తూ ఉండాలి.

**ఆర్టీసీలోనూ అంతే...** 'ఆర్టీసీ ప్రయాణం సురక్షితం సుఖవంతం' అనేది ఒకప్పటి మాట! నేడది నీటి మూటగా మారిపోయింది. కాలం చెల్లిన బస్సులు, గుంతలమయమైన రోడ్లపై ప్రయాణం నరకప్రాయంగా మారింది. గమ్యం చేరడం ప్రశ్నార్థకంగా మారుతోంది. ప్రయాణికుల ప్రాణాలు గాల్లో దీపాల్లా మారిపోయే దుస్థితి ఏర్పడింది

**గుంతల రోడ్లతో దెబ్బతిన్న బస్సులు :** గడిచిన ఐదేళ్లలో ఆర్టీసీ బస్సుల పరిస్థితి మరింత అధ్వానంగా తయారైంది. రహదారులను ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో రోడ్లన్నీ గుంతలమయంగా మారిపోయాయి. కొన్ని చోట్ల రోడ్డు ఆనవాలు కూడా లేనంతగా ధ్వంసమైపోయాయి. ఆ రోడ్లపై ప్రయాణించడంతో బస్సులన్నీ షెడ్డు దారి పట్టాయి. తాత్కాలిక మరమ్మతులతో వాటిని తిరిగి రోడ్ల మీదకు తెచ్చి అధికారులు సరిపెడుతున్నారు. దీనికి తోడు గడిచిన రెండేళ్లలో ప్రభుత్వ, అధికార వైసీపీ కార్యకలాపాలకు ఆర్టీసీ బస్సులను ఇష్టారాజ్యంగా వాడుకున్నారు. ముఖ్యమంత్రి మీటింగుల సందర్భంగా ఫిట్నెస్ లేని బస్సులనే వందల కిలో మీటర్ల దూరంలో ఉన్న ప్రాంతాలకు కూడా తరలించుకుపోయారు. ఆ క్రమంలో బస్సులు మరింత ఘోరంగా దెబ్బతిన్నాయి. పట్టుమని పది కిలో మీటర్లు కూడా ఏ ఆటంకం లేకుండా బస్సులు నడుస్తాయన్న నమ్మకం కూడా లేని పరిస్థితి ఏర్పడింది.

**విలీనంతోనే చిక్కు?:** ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేస్తున్నారు అనగానే అందరూ ఎంతో సంతోషించారు. ఆర్టీసీ తలరాత మారుతుందని అటు ప్రయాణికులతో పాటు ఇటు ఉద్యోగులు ఆశించారు. కానీ పరిస్థితి మరింత దిగజారిపోయింది. ఆర్టీసీ కార్పొరేషన్గా ఉన్న సమయంలో అధికారులకు కొంత స్వతంత్రత ఉండేది. బస్సుల పరిస్థితి, ప్రయాణికుల డిమాండ్ మేరకు ప్రతి ఏటా అవసరాన్ని బట్టి కొత్త బస్సులు కొనడమో, అద్దెకు తీసుకోవడమో జరుగుతుండేది. విలీనం తర్వాత పరిస్థితి పూర్తిగా మారిపోయింది. మూడేళ్లుగా ప్రభుత్వం కొత్త బస్సుల ఊసే ఎత్తలేదు. పరిస్థితి మరీ దిగజారిపోయి ప్రయాణికుల నుంచి ఒత్తిడి పెరగడంతో కిందటేడాది ఉమ్మడి జిల్లాలో 100 అద్దె బస్సులు ఏర్పాటు చేసేందుకు అధికారులు పూనుకున్నారు. అది టెండర్ దశను దాటలేకపోయింది. డిపోకు ఒకటి రెండు బస్సులు రీ ప్లేస్మెంటు చేసి అధికారులు చేతులు దులుపుకున్నారు. కొత్త బస్సుల ఊసేలేకపోవడంతో అటు ఉద్యోగులకు తిప్పలు, ఇటు ప్రయాణికులకు పాట్లు తప్పడం లేదు.

**ఫస్పేర్ పార్టులకూ తప్పని తిప్పలు :** కార్పొరేషన్గా ఉన్న సమయంలో స్పేర్పార్టులు, పనిముట్లు ఆర్టీసీ సిద్ధంగా ఉంచుకునేది. మెకానికల్ అవసరాల కోసం కొంత నిధిని కార్పొరేషన్ ముందుగానే కేటాయించేది. విలీనం తర్వాత ప్రతి చిన్న అవసరానికి అధికారులు ప్రభుత్వం వైపు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. టైర్లు, స్ప్రింగులు ఇతర స్పేర్పార్టులు కూడా లేని పరిస్థితి చాలా డిపోల్లో కనిపిస్తోంది. దీంతో పాత బస్సుల నుంచి స్పేర్పార్టులు వేరు చేయడం, రెండు బస్సులు షెడ్డుకు వస్తే ఒకదానివి తీసి ఇంకోదానికి వేసి బస్సును సిద్ధం చేస్తున్నారు. ఫలితంగా సర్వీసుల సంఖ్య కూడా తగ్గుతోందని ఉద్యోగులు చెబుతున్నారు. దీనికి తోడు డొక్కు బస్సులన్న విషయాన్ని పక్కకుపెట్టి అధికారులు మైలేజీ పెంచాలని ఉద్యోగులపై తీవ్రంగా ఒత్తిడి తెస్తున్నట్లు వారు వాపోతున్నారు. తక్షణం బస్సుల సంఖ్య పెంచకపోతే పరిస్థితి దిగజారుతుందని సిబ్బంది హెచ్చరిస్తున్నారు. కాగా ప్రభుత్వం మారడంతో ఆర్టీసీ కష్టాలు కొంతైనా తీరకపోతాయా అని ఉద్యోగులు, అధికారులు ఆశగా ఎదురు చూస్తున్నారు.

**తూతూ మంత్రంగా ఎక్స్ గ్రేషియా:** దేశంలోని పలు రాష్ట్రంలో జరుగుతున్న బస్సు ప్రమాదాల ఘటనలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎక్స్ గ్రేషియా పేరున నగదును ప్రకటిస్తున్నారు. తీవ్ర గాయాలైన వారికి చికిత్స చేస్తున్నారు కానీ శాశ్వత పరిస్కారాలన్ని కనుగొనడం లేదు. అయితే ప్రభుత్వాల నిర్లక్ష్యంతో రోడ్డు ట్రాన్స్ పోర్ట్ అధికారుల నిర్లక్ష్యం మూలంగా ప్రైవేటు బస్సులు మితిమీరి స్పీడుతో వెళుతున్నాయి. కొన్ని ప్రాంతాల్లో రోడ్లు అంతంత మాత్రమే ఉండడంతో మితిమీరిన వేగంతో వాహనాలు నడుపుతూ ప్రమాదాల కారణమవుతున్నారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రోడ్డు ప్రమాదాల నివారణకు శాశ్వత ప్రణాళిక కనుగొనాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

**విద్య వెంకట్, తెలంగాణ బ్యూరో**
**9391618181**

## చైనా మాదిరిగా భారత్ ఎందుకు చేయడంలేదు?



ప్రపంచవ్యాప్తంగా చూస్తే కొన్ని దేశాలు ప్రయాణికుల భద్రత కోసం ట్రావెల్స్ బస్సుల విషయంలో కఠిన చర్యలు తీసుకున్నాయి. చైనాలో 2012లోనే స్లీపర్ బస్సులను పూర్తిగా నిషేధించారు. వియత్నాంలో భద్రతా నియమాలను, ఎగ్జిట్ సిస్టమ్లను మార్చారు. జర్మనీలో తక్కువ సామర్థ్యంతో కూడిన నియంత్రిత డిజైన్లను మాత్రమే అనుమతిస్తున్నారు. కానీ భారత్ మాత్రం ఈ ఘటనలు జరిగిన తర్వాత విచారణ జరపడం మాత్రమే కొనసాగిస్తోంది. పూర్తిస్థాయి భద్రతా చర్యలు ఇప్పుడు అవసరం. 1.6 మిలియన్ బస్సులు, ప్రైవేట్ ఆపరేటర్ వ్యవస్థ వల్ల ప్రయాణికుల భద్రతకు పర్యవేక్షణ లేకుండా పోయింది" అంటూ మాజీ ఇండియన్ ఆయిల్ ఛైర్మన్ సీరియస్ గా రియాక్ట్ అయ్యారు.
అధిక రద్దీ, అక్రమ విద్యుత్ కనెక్షన్లు వంటి అనేక కారణాలతో స్లీపర్ బస్సులు ప్రయాణికులను ప్రమాదంలో పడేస్తున్నాయి. దీనికి ఏకైక పరిష్కారం ప్రస్తుత రూపంలో ఉన్న స్లీపర్ బస్సులను భారత్లో పూర్తిగా నిషేధించడమే" అని మాజీ ఇండియన్ ఆయిల్ ఛైర్మన్ శ్రీకాంత్ ఎం వైద్య పేర్కొన్నారు. దీనికి మద్దతుగా చాలా మంది తమ అభిప్రాయాలను తెలియజేస్తున్నారు.

## ట్రావెల్స్ బస్సులను నిషేధించాలి
### ఇండియన్ ఆయిల్ మాజీ ఛైర్మన్

వరుసగా ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల ప్రమాదాల నేపథ్యంలో ఇందులో ప్రయాణమంటేనే ప్రజలు భయపడే పరిస్థితి ఏర్పడింది. మరి ఇన్ని ఘటనలు జరుగుతున్నా... ఇంతమంది ప్రజల ప్రాణాలు పోతున్నా ప్రభుత్వాలు ఎందుకు పట్టించుకోవడంలేదు? ట్రావెల్స్ యాజమాన్యాలపై ఎందుకు చర్యలు తీసుకోవడంలేదు? రక్షణ చర్యలు ఎందుకు చేపట్టడంలేదనే ప్రశ్నలు తలెతున్నాయి. ఈ క్రమంలో దేశంలో స్లీపర్ బస్సులను పూర్తిగా నిషేధించాలని మాజీ ఇండియన్ ఆయిల్ ఛైర్మన్ శ్రీకాంత్ ఎం వైద్య ఆసక్తికరమైన డిమాండ్ చేస్తున్నారు





# భారత్ వరల్డ్ ఛాంపియన్

## షఫాలీ అద్భుతం




భారత మహిళల క్రికెట్ జట్టు ప్రపంచ ఛాంపియన్గా అవతరించడంతో దేశవ్యాప్తంగా సంబరాలు చేసుకుంటున్నారు. ఆదివారం డీవై పాటిల్ స్టేడియంలో జరిగిన 2025 వన్డే ప్రపంచకప్ ఫైనల్లో దక్షిణాఫ్రికాపై 52 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ చారిత్రక విజయంలో యువ సంచలనం షఫాలీ వర్మ ఆల్ రౌండ్ ప్రదర్శనతో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్గా నిలిచింది. గాయపడిన మరో క్రీడాకారిణి స్థానంలో చివరి నిమిషంలో జట్టులోకి వచ్చి, 87 పరుగులతో పాటు రెండు కీలక వికెట్లు పడగొట్టి జట్టు విజయంలో ప్రధాన పాత్ర పోషించింది. ఈ అద్భుత ప్రదర్శన, తనకు లభించిన అవకాశం అంతా దేవుడి ప్రణాళికలో భాగమేనని షఫాలీ భావోద్వేగంగా చెప్పింది.జియోస్టార్తో మాట్లాడుతూ.. "సెమీఫైనల్కు ముందు నాకు జట్టు నుంచి ఫోన్ వచ్చినప్పుడు, నేను నిజంగా ఆశ్చర్యపోయాను, చాలా సంతోషించాను. చివరి నిమిషంలో ఇలాంటి అవకాశం రావడం అరుదు. ఎలాంటి ఒత్తిడి లేకుండా నా ఆటను ఆస్వాదించాలని నిర్ణయించుకున్నాను. ఫైనల్లో పరుగులు చేయడం, వికెట్లు తీయడం ఒక కల నిజమైనట్లు అనిపించింది. ఇదంతా దేవుడి ప్లాన్ అని నేను గట్టిగా నమ్ముతున్నాను" అని షఫాలీ తెలిపింది.జట్టులోని వాతావరణం, కెప్టెన్, కోచ్ ఇచ్చిన మద్దతు వల్లే తాను ఇంత స్వేచ్ఛగా ఆడగలిగానని ఆమె పేర్కొంది. "నేను జట్టుతో కలిసిన రోజు నుంచి అందరూ నన్ను ఆదరించారు. హెడ్ కోచ్ అమోల్ మజుందార్, కెప్టెన్ హర్మన్ప్రీత్ కౌర్.. భయం లేకుండా నీ సహజమైన ఆట ఆడు, తప్పుల గురించి ఆలోచించవద్దు అని చెప్పారు. ఆ స్వేచ్ఛే నాకు ఆత్మవిశ్వాసాన్ని ఇచ్చింది" అని వివరించింది.వాస్తవానికి, తొలుత ప్రకటించిన ప్రపంచకప్ జట్టులో షఫాలీకి చోటు దక్కలేదు. ఆ నిరాశ గురించి మాట్లాడుతూ, "మొదట నన్ను ఎంపిక చేయనప్పుడు చాలా బాధపడ్డాను. కానీ నా ఫిట్నెస్పై మరింత కష్టపడాలని నిర్ణయించుకున్నాను. నా సహచర క్రీడాకారులు 'నువ్వు తిరిగి వస్తావు, సిద్ధంగా ఉండు' అని చెబుతూనే ఉన్నారు. వారి నమ్మకమే నన్ను ముందుకు నడిపించింది. ఇప్పుడు వరల్డ్ కప్ విజేతగా ఇక్కడ నిలబడటం నమ్మశక్యంగా లేదు" అని చెప్పింది.ఆస్ట్రేలియాపై సెమీఫైనల్లో గెలవడమే తమ ప్రయాణంలో కీలక మలుపు అని షఫాలీ అభిప్రాయపడింది. "సెమీస్లో ఆస్ట్రేలియాను ఓడించడం మాలో భారీ ఆత్మవిశ్వాసాన్ని నింపింది. ఆ విజయంతో మేము కప్ గెలవగలమని నమ్మాము. ఫైనల్లో ప్రతి ఒక్కరూ తమ సర్వస్వాన్ని పణంగా పెట్టారు" అని తెలిపింది.షఫాలీ ప్రదర్శనపై మరో క్రీడాకారిణి జెమీమా రోడ్రిగ్స్ మాట్లాడుతూ.. "కొన్ని సంఘటనలు జరగాలని రాసిపెట్టి ఉంటుంది. షఫాలీ చివరి నిమిషంలో జట్టులోకి రావడం అలాంటిదే. ఆమె లేకుండా మేము ఇది సాధించలేకపోయేవాళ్లం. ఈ జట్టులో ఒకరికొకరు అండగా నిలబడటమే మా అసలైన బలం" అని వివరించింది.

# రంజీలో ట్రిపుల్ టన్నుల కింగ్ జడేజా




భారత దేశవాళీ క్రికెట్లో రంజీ ట్రోఫీ ఒక ప్రతిష్టాత్మకమైన పోటీ, మరియు ఈ టోర్నమెంట్లో ఆటగాళ్ళు కొన్ని ముఖ్యమైన ప్రదర్శనలతో తమదైన ముద్ర వేస్తారు. తమ బ్యాటింగ్ నైపుణ్యంతో వేదికను వెలిగించే ఆటగాళ్లను తరచుగా బ్యాట్తో వారి సేవలకు హైలైట్ చేస్తారు. టోర్నమెంట్లో ఒక టన్ను లేదా డబుల్ టన్ను సాధించడం అనేది ఒక క్రికెటర్ కెరీర్లో చాలా ప్రత్యేకమైన ఘనత. కానీ ట్రిపుల్ సెంచరీ చేసి మూడుసార్లు చేయడం ఆ ఆటగాడిని మరింత ప్రత్యేకంగా చేస్తుంది.91 సంవత్సరాల టోర్నమెంట్ చరిత్రలో, మూడు ట్రిపుల్ సెంచరీలు చేసిన ఏకైక ఆటగాడు రవీంద్ర జడేజా. టోర్నమెంట్ చరిత్రలో మొత్తం 41 మంది బ్యాటర్లు 300 పరుగులు చేశారు, కానీ జడేజా మాత్రమే మూడుసార్లు దీన్ని చేశాడు. అలాగే, రంజీ ట్రోఫీ చరిత్రలో 400 పరుగులు చేసిన ఏకైక బ్యాట్స్మన్ బి.ఆర్. నింబాల్కర్.జడేజా తొలి ట్రిపుల్ సెంచరీ 2011లో ఒరిస్సాపై సౌరాష్ట్రకు ప్రాతినిధ్యం వహిస్తూ 314 పరుగులు చేశాడు. అతని ఇన్నింగ్స్ జట్టు 545 పరుగులు చేయడానికి సహాయపడింది, మరియు ఒరిస్సా ప్రతిస్పందనగా 494/7 స్కోరు చేయగలిగింది. రెండు జట్లు అధిక స్కోరు సాధించడంతో మ్యాచ్ డ్రాగా ముగిసింది.2012లో గుజరాత్తో జరిగిన మ్యాచ్లో అతను అజేయంగా 303 పరుగులు సాధించాడు. గ్రూప్ %బూ% మ్యాచ్లో, గుజరాత్ 600/9తో మొదట బ్యాటింగ్ చేస్తూ ఇన్నింగ్స్ను డిక్లేర్ చేసింది. జడేజా బ్యాటింగ్తో ప్రతిభ చూపడంతో సౌరాష్ట్ర 716/3 స్కోరు చేసింది. అదే సీజన్లో తన మూడవ ట్రిపుల్ సెంచరీతో, రైల్వేస్పై 331 పరుగులకు ధన్యవాదాలు, రంజీ ట్రోఫీ చరిత్రలో మూడు ట్రిపుల్ సెంచరీలు చేసిన ఏకైక క్రికెటర్ అయ్యాడు.400 పరుగులు చేసిన ఏకైక ఆటగాడు ఫస్ట్-క్లాస్ మ్యాచ్లో 400 పరుగులు చేయడం చాలా కష్టమైన పని, మరియు బి.బి. నింబాల్కర్ 1948లో కతియావర్తో జరిగిన మ్యాచ్లో మహారాష్ట్ర తరపున ఆడుతున్నప్పుడు అరుదైన ఘనతను సాధించాడు. అతను 443 పరుగులు చేసి సంచలనం సృష్టించాడు. మొదట బ్యాటింగ్ చేసిన కథియావర్ మొత్తం 238 పరుగులు చేయగా, మహారాష్ట్ర 826/4 పరుగులు చేసింది.

# పారిస్ మాస్టర్స్ విజేత సిన్నర్



నాలుగుసార్లు గ్రాండ్ స్లామ్ ఛాంపియన్ అయిన జానిక్ సిన్నర్ ఆదివారం జరిగిన పారిస్ మాస్టర్స్ టోర్నమెంట్లో 6-4, 7-6 (7/4) తేడాతో ఫెలిక్స్ అగర్-అలియాసిమ్ను ఓడించి తొలిసారిగా టైటిల్ గెలుచుకున్నాడు. పారిస్లో తొలి కిరీటం సాధించిన 24 ఏళ్ల యువకుడు, ప్రస్తుత ప్రపంచ నంబర్ వన్ స్పెయిన్కు చెందిన కార్లోస్ అల్కరాజ్ టోర్నమెంట్ ప్రారంభంలోనే నిష్క్రమించడంతో, సోమవారం ర్యాంకింగ్స్ నవీకరించబడినప్పుడు పురుషుల టెన్నిస్లో తిరిగి శిఖరాగ్రానికి చేరుకుంటాడు. ఇటాలియన్ ఆటగాడు గత ఏడాది జూన్లో తొలిసారి నంబర్ వన్ ర్యాంకింగ్ను కైవసం చేసుకున్నాడు మరియు సెప్టెంబర్లో అల్కరాజ్ చేతిలో ఓపెన్ టైటిల్ మ్యాచ్లో ఓడిపోయే వరకు 65 వారాల పాటు దానిని కొనసాగించాడు.సీజన్ ప్రారంభంలో రోలాండ్ గారోస్లో జరిగిన ఐదు సెట్ల ఫైనల్లో అల్కరాజ్ చేతిలో ఓడిపోయిన తర్వాత పారిస్లో తన ప్రత్యర్థి నుండి అగ్రస్థానాన్ని తిరిగి పొందడం సిన్నర్కు మరింత తీపిగా ఉంటుంది.గత ఏడాది మార్చిలో రెండుసార్లు క్లోస్టెబోల్ పరీక్షల్లో పాజిటివ్గా తేలిన తర్వాత 2025 ప్రారంభంలో మూడు నెలలు ఆడలేకపోయినప్పటికీ, సిన్నర్ ఇప్పుడు ఈ సీజన్లో ఐదు టైటిళ్లను గెలుచుకున్నాడు - ఆస్ట్రేలియన్ ఓపెన్ మరియు వింబుల్డన్ సహా.అయితే, ఆదివారం విజయం గత అక్టోబర్లో షాంఘై తర్వాత అతని మొదటి 1000-స్థాయి టైటిల్.కెనడాకు చెందిన తొమ్మిదవ సీడ్ అగర్-అలియాసిమ్ కోసం, ఫ్రెంచ్ రాజధానిలో చివరి హర్డిల్లో ఓటమి ఈ నెల చివర్లో జరిగే ఫైనల్స్లో తన స్థానాన్ని సంపాదించుకోలేకపోయింది.అయితే, సీజన్-ముగింపు టోర్నమెంట్లో ఎనిమిదవ మరియు చివరి బెర్తును క్లెయిమ్ చేసుకునేందుకు అగర్-అలియాసిమ్ ఫేవరెట్, టైటిల్-మ్యాచ్కు అతని పరుగు టురిన్ రేసులో ఇటలీకి చెందిన లోరెంజో ముసెట్టి కంటే ముందుంది.ఈ సీజన్లో ఇప్పటివరకు తన విజయాల జాబితాలో నాల్గవ టైటిల్ను జోడించలేకపోయినప్పటికీ, 25 ఏళ్ల అతను 2025లో పునరుజ్జీవనాన్ని ఆస్వాదించాడు మరియు ప్రపంచంలోని టాప్ 10లో తన స్థానాన్ని తిరిగి సుస్థిరం చేసుకున్నాడు.పవర్-హిట్టింగ్ శనివారం మూడవ సీడ్ అలెగ్జాండర్ జ్వెరెవ్తో జరిగిన సెమీ-ఫైనల్ విజయంలో ఒకే ఒక్క గేమ్ను కోల్పోయిన తర్వాత భయంకరమైన ఫామ్లో ఉన్న సిన్నర్, ప్రారంభ గేమ్లో అగర్-అలియాసిమ్ను బ్రేక్ చేసి ఆ ప్రయోజనాన్ని పొందేందుకు వెంటనే అతను ఆపివేసిన చోట నుండి వెంటనే పుంజుకున్నాడు.రెండవ సీడ్ ఆటగాడు బేస్లైన్ నుండి పవర్ హిట్టింగ్కు భయపడటానికి కెనడియన్ ఆటగాడు తనను తాను అనుమతించలేదు మరియు సిన్నర్ను ప్రారంభ సెట్ను సర్వ్ చేయమని బలవంతం చేశాడు, అతను సాధారణంగా సమర్థవంతమైన పద్ధతిలో చేశాడు.మ్యాచ్ ప్రారంభంలో సిన్నర్ మార్చిన బ్రేక్ పాయింట్, పాపము చేయని సర్వింగ్ ద్వారా వర్గీకరించబడిన మొదటి సెట్లో ఇద్దరు ఆటగాళ్ళు సాధించగలిగిన ఏకైక బ్రేక్ పాయింట్.రెండవ ఫ్రేమ్ ప్రారంభంలోనే సిన్నర్ రెండు బ్రేక్ అవకాశాలను బలవంతంగా ఉపయోగించుకున్నాడు, కానీ అగర్-అలియాస్సిమ్ ప్రతి సందర్భంలోనూ భారీ మొదటి సర్వ్తో తనను తాను రక్షించుకోవడానికి పుంజుకున్నాడు.సీజన్ ప్రారంభంలో రోలాండ్ గారోస్లో జరిగిన ఐదు సెట్ల ఫైనల్లో అల్కరాజ్ చేతిలో ఓడిపోయిన తర్వాత పారిస్లో తన ప్రత్యర్థి నుండి అగ్రస్థానాన్ని తిరిగి పొందడం సిన్నర్కు మరింత తీపిగా ఉంటుంది. క్లోస్టెబోల్ పరీక్షల్లో పాజిటివ్గా తేలిన తర్వాత 2025 ప్రారంభంలో మూడు నెలలు ఆడలేకపోయినప్పటికీ, సిన్నర్ ఇప్పుడు ఈ సీజన్లో ఐదు టైటిళ్లను గెలుచుకున్నాడు - ఆస్ట్రేలియన్ ఓపెన్ మరియు వింబుల్డన్ సహా.అయితే, ఆదివారం విజయం గత అక్టోబర్లో షాంఘై తర్వాత అతని మొదటి విజేతల సంఖ్య పెరుగుతూనే ఉండటంతో ఇద్దరూ బంతిని క్లీన్గా కొట్టారు.ఏడో గేమ్లో అగర్-అలియాస్సిమ్ మూడు బ్రేక్ పాయింట్లను కాపాడుకోవడానికి పట్టుదలను ప్రదర్శించాడు, సిన్నర్ తన నిరంతర వేగం మరియు ఖచ్చితత్వంతో మాంట్రియల్ స్థానికుడిని చివరకు దెబ్బతీసినట్లు కనిపించాడు.5-4తో ఆధిక్యంలో ఉన్న అగర్-అలియాస్సిమ్ సిన్నర్ సర్వ్పై అకస్మాత్తుగా దాడి చేశాడు, ఓవర్ ఉడికిన ఫోర్హ్యాండ్ మరియు కెనడియన్ కోర్టు యొక్క తప్పు వైపున పడిన నెట్-త్రాడుకు ముందు ఆటను డ్యూస్గా మార్చాడు, అయితే, సీజన్-ముగింపు టోర్నమెంట్లో ఎనిమిదవ మరియు చివరి బెర్తును క్లెయిమ్ చేసుకునేందుకు అగర్-అలియాసిమ్ ఫేవరెట్, టైటిల్-మ్యాచ్కు అతని పరుగు టురిన్ రేసులో ఇటలీకి చెందిన లోరెంజో సెట్ టై-బ్రేక్ వైపు దూసుకుపోతున్నప్పుడు నిర్ణయాధికారి అతనిని దాటడానికి అవకాశాన్ని పొందాడు.బ్రేకర్లో, సిన్నర్ 3-2తో ముందంజలో ఉన్నాడు మరియు ట్రోఫీ మరియు ప్రపంచ ర్యాంకింగ్స్లో అగ్రస్థానానికి పరుగెత్తేటప్పుడు వెనక్కి తిరిగి చూడలేదు, తన మొదటి ఛాంపియన్షిప్ పాయింట్పై అద్భుతమైన బ్యాక్హ్యాండ్తో ఇద్దరినీ ముగించాడు.

# చెన్నై ఓపెన్ టైటిల్ జానిస్ట్జెన్‌కి




చెన్నై ఓపెన్ ఇంటర్నేషనల్ ఉమెన్స్ టెన్నిస్ ఛాంపియన్షిప్లో ఇండోనేషియా క్రీడాకారిణి జానిస్ ట్జెన్ సింగిల్స్ టైటిల్ను గెలుచుకుంది. చెన్నై ఓపెన్ ఉమెన్స్ ఇంటర్నేషనల్ టెన్నిస్ ఛాంపియన్షిప్ అక్టోబర్ 27న చెన్నైలోని నుంగంబాక్కంలోని తమిళనాడు స్పోర్ట్స్ డెవలప్మెంట్ అథారిటీ (ఎస్డిఎ) టెన్నిస్ స్టేడియంలో ప్రారంభమైంది.ఈ టోర్నమెంట్లో, భారతదేశం, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా, ఆస్ట్రేలియా, రష్యా, న్యూజిలాండ్, జర్మనీ, జపాన్ మరియు చైనాతో సహా 20 దేశాల నుండి 32 మంది క్రీడాకారులు సింగిల్స్ విభాగంలో మరియు డబుల్స్ విభాగంలో 16 జంటలు పోటీ పడ్డారు.నాలుగు రోజుల టోర్నమెంట్లో చివరి మ్యాచ్ ఆదివారం జరిగింది. ఆస్ట్రేలియాకు చెందిన కింబర్లీ బ్రిల్ మరియు ఇండోనేషియాకు చెందిన జానిస్ ట్జెన్ శిఖరాగ్ర ఘర్షణలో తలపడ్డారు. మ్యాచ్ ప్రారంభం నుండి ట్జెన్ బాధ్యతాయుతంగా ఆడింది మరియు మొదటి సెట్ను 6-4తో గెలుచుకుంది, తరువాత రెండవ సెట్లో 4-0 ఆధిక్యంలో ఉంది. 2 గంటల పాటు జరిగిన మ్యాచ్లో రెండవ సెట్లో 6-4, 6-3తో గెలిచి ఆమె %బౌూ% టైటిల్ను గెలుచుకుంది. ఈ విజయంతో, రెండు దశాబ్దాల తర్వాత %బౌూ% సింగిల్స్ టైటిల్ గెలుచుకున్న తొలి ఇండోనేషియా క్రీడాకారిణిగా జానిస్ ట్జెన్ నిలిచాడు.చెన్నై ఓపెన్ అంతర్జాతీయ మహిళల టెన్నిస్ ఛాంపియన్షిప్లో సింగిల్స్ టైటిల్ గెలుచుకున్న ఇండోనేషియా క్రీడాకారిణి జానిస్ ట్జెన్ను తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ ట్రోఫీ మరియు ప్రైజ్ మనీకి చెక్ అందజేసి సత్కరించారు. రన్నరప్గా నిలిచిన ఆస్ట్రేలియన్ కింబర్లీ బ్రెయిల్ను కూడా ఆయన ట్రోఫీ మరియు ప్రైజ్ మనీకి చెక్ అందజేసి సత్కరించారు.ఉప ముఖ్యమంత్రి మరియు క్రీడా మంత్రి ఉదయనిధి స్టాలిన్, మంత్రులు ఎం. సుబ్రమణియన్, శేఖర్బాబు, టి.ఆర్.బి. రాజా, చెన్నై కార్పొరేషన్ మేయర్ ప్రియా, ఎమ్మెల్యే ఎజిలాన్, డిప్యూటీ మేయర్ మహేష్ కుమార్, తమిళనాడు టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షుడు విజయ్ అమృతరాజ్, హిందూ గ్రూప్ డైరెక్టర్ ఎన్. రామ్, యువజన సంక్షేమం మరియు క్రీడల అభివృద్ధి శాఖ అదనపు ప్రధాన కార్యదర్శి డాక్టర్ అతుల్య మిశ్రా, తమిళనాడు క్రీడా అభివృద్ధి అథారిటీ సభ్య కార్యదర్శి జె. మేఘనాథ రెడ్డి, అంతర్జాతీయ మహిళా టెన్నిస్ అసోసియేషన్ కార్యనిర్వాహకులు మరియు ప్రభుత్వ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# మహిళా వరల్డ్ కప్ కిరీటం భారత్‌కి



ఆదివారం జరిగిన ఫైనల్లో దక్షిణాఫ్రికాను ఓడించి, 52వ మహిళా ప్రపంచ కప్ చరిత్రలో తొలి మహిళా ప్రపంచ కప్పు గెలుచుకున్న భారత్ చరిత్ర సృష్టించింది. నవీ ముంబైలోని డీవై పాటిల్ స్టేడియంలో దక్షిణాఫ్రికాను 52 పరుగుల తేడాతో ఓడించింది. ఈ విజయం మహిళల క్రికెట్కు ఒక కొత్త మలుపు కావచ్చు ఎందుకంటే దేశంలో క్రీడ స్థాయిని పెంచడానికి మహిళల క్రికెట్ అవసరం కావచ్చు.ఈ సందర్భంగా రోహిత్ శర్మ కూడా హాజరయ్యారు మరియు అతను స్టాండ్ల నుండి జాతీయ జట్టుకు మద్దతు ఇస్తున్నాడు. భారతదేశం మ్యాచ్ గెలిచి చివరకు ట్రోఫీని ఎత్తివేసిన తర్వాత భారత బ్యాట్స్మన్ భావోద్వేగానికి గురయ్యారు.హర్మన్ప్రీత్ నెడిన్ డి క్లెర్క్ క్యాచ్ను అందుకున్నాడు మరియు భారతదేశం 52 పరుగుల తేడాతో విజయాన్ని సాధించింది. కెమెరాలు రోహిత్ వైపు చూస్తుండగా, అతను భారత జట్టు వారి అద్భుతమైన ప్రదర్శనకు ప్రశంసలు కురిపించడం కనిపించింది. జట్టు ప్రదర్శనకు చప్పట్లు కొట్టిన తర్వాత, అతను తడిసిన కళ్ళతో ఆకాశం వైపు చూస్తున్నాడు.షఫాలీ వర్మ, దీప్తి శర్మ భారత్ కు చారిత్రాత్మక విజయాన్ని అందించారు భారత బ్యాట్స్ మెన్ షఫాలీ వర్మ 87 పరుగులతో టాప్ స్కోరర్ గా నిలిచింది మరియు మొదట బ్యాటింగ్ చేస్తున్నప్పుడు జట్టు 298/7 స్కోరు చేయడంలో కీలక పాత్ర పోషించింది. దీప్తి శర్మ 58 పరుగులతో రన్ సాధించి, లోయర్ ఆర్డర్ లో తన వంతు పాత్ర పోషించింది.కీలకమైన మ్యాచ్ లో దీప్తి కూడా బంతితో రాణించి, ఐదు వికెట్లు పడగొట్టి, దక్షిణాఫ్రికాపై భారత్ విజయంలో కీలక పాత్ర పోషించింది. షఫాలీ వర్మ తన ప్రదర్శనకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును పొందగా, దీప్తి శర్మ ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్ అవార్డును గెలుచుకుంది.స్మృతి మంధాన 99.09 స్ట్రైక్ రేట్ తో 54.25 సగటుతో 434 పరుగులతో టోర్నమెంట్ లో భారతదేశం తరపున అత్యధిక పరుగులు సాధించిన క్రీడాకారిణి. దీప్తి శర్మ తొమ్మిది మ్యాచ్ ల్లో 22 వికెట్లతో టోర్నమెంట్ లో అగ్రస్థానంలో నిలిచింది.

# దివ్య ఔట్, భారత జీఎంల దూకుడు

'వైల్డ్ కార్డు'తో బరిలోకి దిగిన భారత గ్రాండ్మాస్టర్, మహిళల ప్రపంచకప్ విజేత దివ్య దేశుముఖ్... స్వదేశంలో జరుగుతున్న పురుషుల ప్రపంచకప్ టోర్నీలో తొలి రౌండ్లోనే వెనుదిరిగింది. ఈ టోర్నీలో పోటీపడుతున్న 206 మంది క్రీడాకారుల్లో ఏకైక మహిళా క్రీడాకారిణి అయిన దివ్య ఆడిన రెండు గేముల్లోనూ ఓడిపోయింది. గ్రీస్ గ్రాండ్మాస్టర్ అర్డిటిస్ స్టామటిస్ 2-0తో దివ్య దేశ్ముఖ్ను ఓడించి రెండో రౌండ్లోకి అడుగు పెట్టాడు. శనివారం జరిగిన తొలి రౌండ్ తొలి గేమ్లో 41 ఎత్తుల్లో ఓడిపోయిన .



# ఇండస్ట్రీలో 50 ఏళ్లు పూర్తి చేసుకున్న కలెక్షన్ కింగ్



ప్రముఖ నటుడు, నిర్మాత, విద్యా వేత్త, పద్మశ్రీ అవార్డు గ్రహీత కలెక్షన్ కింగ్ డా. ఎం. మోహన్ బాబు ఇండస్ట్రీలోకి వచ్చి ఈ ఏడాదితో 50 ఏళ్లు పూర్తయ్యాయి. ఈ క్రమంలో నవంబర్ 22న ఓ గ్రాండ్ ఈవెంట్‌ను నిర్వహించబోతోన్నారు. ఈ అసాధారణ ప్రయాణాన్ని గౌరవించుకునే క్రమంలో నవంబర్ 22న 'MB50 – ఎ పెర్ల్ వైట్ ట్రిబ్యూట్' అనే గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఇది దిగ్గజ నటుడిని, భారతీయ సినిమాకు ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకునేలా ఈ ఈవెంట్‌ను నిర్వహించబోతోన్నారు. ఇదొక చారిత్రాత్మకమైన ఘట్టంగా అందరికీ గుర్తుండిపోయేలా నిర్వహించేందుకు విష్ణు మంచు ఏర్పాట్లు చేస్తున్నారు. ఐదు దశాబ్దాలుగా డాక్టర్ మోహన్ బాబు ప్రేక్షకుల్ని అలరిస్తూనే ఉన్నారు. తన శక్తివంతమైన ప్రదర్శనలు, ఐకానిక్ డైలాగ్ డెలివరీ, తెరపై చూపించిన ప్రతిభ ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తుంటుంది. 600కి పైగా చిత్రాల్లో అతని బహుముఖ ప్రజ్ఞ, క్రమశిక్షణ, కళ పట్ల ఆయనకున్న అంకితభావాన్ని చాటుతాయి. MB 50 అంటే కేవలం సినీ విజయాలే కాకుండా.. కళ, విద్య, దాతృత్వం పట్ల ఆయన జీవితాంతం చూపిన నిబద్ధతను కూడా సూచిస్తుంది.

# మోస్ట్ స్టైలిష్ క్లైమాక్స్ ఫైట్ లో 'మన శంకరవరప్రసాద్ గారు'

మెగాస్టార్ చిరంజీవి మోస్ట్ ఎవైటెడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ మన శంకర వరప్రసాద్‌గారు. హిట్ మెషిన్ అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో విక్టరీ వెంకటేష్ ఒక కీలక పాత్రలో కనిపించనున్నారు. వెంకటేష్ ఇటీవలే ఈ సెట్‌లో జాయిన్ అయ్యారు. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై సాహు గారపాటి, సుష్మిత కొణిదెల నిర్మించిన ఈ చిత్రాన్ని శ్రీమతి అర్చన సమర్పిస్తున్నారు. చిరంజీవి, ఫైటర్స్ బృందం పాల్గొనే స్టైలిష్ క్లైమాక్స్ యాక్షన్ సీక్వెన్స్‌ను హైదరాబాద్‌లో చిత్రీకరించడం ప్రారంభించారు. ఇది ప్రేక్షకులను ఆకట్టుకునే విధంగా విజువల్‌గా అద్భుతంగా తెరకెక్కిస్తున్నారు. ప్రముఖ యాక్షన్ కొరియోగ్రాఫర్ వెంకట్ మాస్టర్ పర్యవేక్షణలో ప్రతి సన్నివేశం గ్రాండ్‌గా రూపొందుతోంది. చిరంజీవి చరిష్మా, గ్రేస్, అనిల్ రావిపూడి టచ్ కలిసిన ఈ క్లైమాక్స్ సీక్వెన్స్ ప్రేక్షకులకు మరిచిపోలేని అనుభూతిని అందించనుంది. ప్రస్తుతం చిత్ర నిర్మాణ కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయి. ఈ చిత్రంలో నయనతార హీరోయిన్‌గా నటిస్తుండగా, వి.టి.వి. గణేష్ కీలక పాత్రలో కనిపించనున్నారు. సంగీత దర్శకుడు భీమ్స్ సిసిరోలియో సమకూర్చిన ఫస్ట్ సింగిల్ "మీసాల పిల్ల" దేశవ్యాప్తంగా ట్రెండ్ అవుతోంది. ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ సమీర్ రెడ్డి, ఎడిటింగ్ తమ్మిరాజు, ఆర్ట్ డైరెక్షన్ ఏ.ఎస్. ప్రకాష్. ఎస్.కృష్ణ, జి. ఆది నారాయణ సహారచయితలు. ఎస్.కృష్ణ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా కూడా వ్యవహరిస్తు న్నారు. 2026 సంక్రాంతికి మన శంకర వరప్రసాద్ బిగ్గెస్ట్ ఎట్రాక్షన్‌గా ప్రేక్షకులు ముందుకు రానుంది.



# 'జటాధర' నేను చేసిన 20 సినిమాల్లో ది బెస్ట్ స్క్రిప్ట్ - హీరో సుధీర్

నవ దళపతి సుధీర్ బాబు, బాలీవుడ్ పవర్‌హౌస్ సోనాక్షి సిన్హా ప్రధాన పాత్రలలో నటిస్తున్న మోస్ట్ ఎవైటెడ్ సూపర్ నేచురల్ మైథలాజికల్ థ్రిల్లర్ జటాధర. అద్భుతమైన సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ అందించే ఈ పాన్-ఇండియా ద్విభాషా చిత్రానికి వెంకట్ కళ్యాణ్, అభిషేక్ జైస్వాల్ దర్శకత్వం వహించారు. జీ స్టూడియోస్, ప్రేరణ అరోరా సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని ఉమేష్ కుమార్ బన్సల్, శివిన్ నారంగ్, అరు?ణ అగర్వాల్, ప్రేరణ అరోరా, శిల్పా సింగ్‌హల్, నిఖిల్ నందా నిర్మించారు. ఈ చిత్రంలో శిల్పా శిరోద్కర్ కీలక పాత్ర పోషించారు. జటాధర నవంబర్ 7న హిందీ, తెలుగు భాషల్లో విడుదల కానుంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్ గా ప్రీరిలీజ్ ఈవెంట్ నిర్వహించారు. జటాధర




నేను చేసిన 20 సినిమాల్లో ది బెస్ట్ స్క్రిప్ట్. సినిమా చూస్తున్నప్పుడు మీకే అర్థమవుతుంది. ఇప్పటివరకు తెలుగు సినిమా ఇండస్ట్రీలో ఇలాంటి క్యారెక్టర్ ఏ హీరో చేయలేదు. ఘోస్ట్ హంటర్ క్యారెక్టర్ లో కనిపిస్తాను. కాకపోతే దెయ్యాలపై తనకి నమ్మకం ఉండదు. సినిమా చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉంటుంది. ధనపిశాచి బ్యాక్గ్రౌండ్ తీసుకుని డైరెక్టర్ వెంకట్ చాలా అద్భుతంగా ఈ సినిమాను తీశారు. ఈ సినిమా దెయ్యాలు దేవుడు ఉన్నాయని నమ్మేవారికి, లేవని నమ్మేవారికి ఇద్దరికీ సమానంగా నచ్చుతుంది. ప్రతి దానికి ఒక సైంటిఫిక్ రీజన్‌తో చెప్పడం జరిగింది. నవంబర్ 7న అందరు సినిమా చూడాలని మనస్ఫూర్తిగా కోరుతున్నాను. నిర్మాత ప్రేరణ నా దగ్గరికి వచ్చి ఈ కథ చెప్పినప్పుడు తను నా అభిమానం అని చెప్పింది. నాతో నువ్వు నానితో సినిమా చేయాలని చెప్పింది. తను చాలా సక్సెస్ఫుల్ సినిమాలు చేసింది. తను తెలుగులో సినిమా చేయడం తెలుగు సినిమాకి ఒక మంచి అడ్వాంటేజ్. ఇందులో విజువల్ ఎఫెక్ట్స్ అద్భుతంగా ఉంటాయి. డైరెక్టర్ వెంకట్ అభిషేక్ ఈ స్క్రిప్ట్ ని చాలా అద్భుతంగా తీశారు. సమీర్ అద్భుతమైన విజువల్స్ ఇచ్చారు. రాజీవ్ ఈ సినిమాకి ఇచ్చిన మ్యూజిక్ అద్భుతంగా ఉంటుంది. ఈ సినిమా కోసం శివతాండవం చేయడం అద్భుతమైన అనుభూతి. ఇదంతా ఆ శివుని దీవెనలుగా భావిస్తున్నాను. సందీప్ చాలా అద్భుతమైన కొరియోగ్రఫీ చేశారు. ఈ సినిమాలో ఒక 15 నిమిషాల సీక్వెన్స్ ఉంటుంది. అందరికీ గుజ్బంస్ తెప్పిస్తుంది. సోనాక్షి చాలా పవర్ ఫుల్ రోల్ చేశారు. ఈ సినిమాల్లో పని చేసిన ప్రతి టెక్నీషియన్, నటీనటులు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. నవంబర్ 7న అందరూ రెడీ అయిపోండి. ఫ్యామిలీ డ్రామా, శివతాండవం.. ఇలా చాలా ఎలిమెంట్స్ ఉంటాయి. కార్తికేయలో కృష్ణుని గురించి చెప్పే ఒక ఎపిసోడ్ ఉంటుంది. అలానే ఈ సినిమాలో కూడా శివుని గురించి చాలా మంచి ఎపిసోడ్స్ ఉంటాయి. అరుణాచలం వెళ్లే వాళ్ళు ఈ సినిమా ఇంకా అద్భుతంగా కనెక్ట్ అవుతారు.

# మన జీవితాలతో రిలేట్ చేసుకునేలా "ది గర్ల్ ఫ్రెండ్"

నేషనల్ క్రష్ రశ్మిక మందన్న, టాలెంటెడ్ హీరో దీక్షిత్ శెట్టి జంటగా నటిస్తున్న సినిమా "ది గర్ల్ ఫ్రెండ్". ఈ సినిమాను ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ సమర్పణలో గీతా ఆర్ట్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్ టైన్ మెంట్ బ్యానర్స్ సంయుక్తంగా నిర్మిస్తున్నాయి. ఇంటెన్స్, ఎమోషనల్ లవ్ స్టోరీతో దర్శకుడు రాహుల్ రవీంద్రన్ రూపొందిస్తున్నారు. ధీరజ్ మొగిలినేని, విద్య కొప్పినీడి నిర్మాతలుగా వ్యవహస్తున్నారు. సరికొత్త ప్రేమ కథగా తెరకెక్కుతున్న ఈ సినిమా ఈ నెల 7న హిందీతో పాటు తెలుగులో.. ఈ నెల 14న, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లో వరల్డ్ వైడ్ గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రాబోతోంది.జరిగిన ఇంటర్వ్యూలో మూవీ హైలైట్స్ తెలిపారు హీరో దీక్షిత్ శెట్టి.



- దసరా మూవీ తర్వాత నాకు వచ్చిన అవకాశమిది. "ది గర్ల్ ఫ్రెండ్" మూవీ కోసం దర్శకుడు రాహుల్ రవీంద్రన్ నన్ను అప్రోచ్ అయ్యారు. రశ్మిక హీరోయిన్‌గా "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా చేస్తున్నాం. మీరు ఈ మూవీలో బాయ్ ఫ్రెండ్ రోల్ కోసం అనుకుంటున్నామని చెప్పి స్క్రిప్ట్ పంపారు. దసరా మూవీకి చేసిన ఇంటర్వ్యూస్ లో నన్ను చూసి రాహుల్ ఈ క్యారెక్టర్ కు నేను బాగుంటానని ఫిక్స్ చేసుకున్నారు. స్క్రిప్ట్ చదివాక నన్ను ఈ క్యారెక్టర్ కోసం ఎందుకు అనుకుంటున్నారో అర్థమైంది. నేను వివిధ భాషల్లో సినిమాలు చేస్తున్నాను. తెలుగుతో పాటు తమిళ, మలయాళంలో స్క్రిప్ట్స్ వింటుంటా. "ది గర్ల్ ఫ్రెండ్" లాంటి స్క్రిప్ట్స్ చాలా అరుదుగా వస్తుంటాయి. అందుకే ఈ సినిమాను తప్పకుండా చేయాలని అనుకున్నా.
- ఈ సినిమాలో విక్రమ్ క్యారెక్టర్ ఎలా ఉండాలో దర్శకుడు రాహుల్‌కు పూర్తి క్లారిటీ ఉంది. విక్రమ్ ఎలా ఉంటాడు, అతని బాడీ లాంగ్వేజ్ ఏంటి, ఎలా మాట్లాడుతాడు అనేది రాహుల్ వివరంగా చెప్పేవారు. ఆయనకు ఉన్న క్లారిటీ వల్ల విక్రమ్ క్యారెక్టర్‌ను పర్ ఫార్మ్ చేయడం నాకు ఈజీ అయ్యింది. అనేక లేయర్స్ ఉన్న ఈ పాత్ర కోసం చాలా ప్రిపేర్ అయ్యాను. విక్రమ్ క్యారెక్టర్‌లో ఏదో నెగిటివ్ ఉంది, ఇతను టాక్సిక్ బాయ్ ఫ్రెండ్ అనే ఇంప్రెషన్ ట్రైలర్ రిలీజ్ తర్వాత అందరిలో కలుగుతోంది. అయితే విక్రమ్ నెగిటివ్ క్యారెక్టర్ అనేది ఎప్పుడూ ఫీల్ కావొద్దని రాహుల్ చెప్పేవారు. నేను స్టేజ్, ఫిలిం స్కూల్ బ్యాక్ గ్రౌండ్ నుంచి వచ్చాను కాబట్టి ఈ పాత్రకు ఎలా సన్నద్ధమవ్వాలో అలా అయ్యాను. ఏ సినిమా చేసినా స్క్రిప్ట్ నాకు పర్సనల్ గా నచ్చాలని భావిస్తా.
- ఇప్పటిదాకా మనం ఒక తరహాలో సాగే ప్రేమ కథా చిత్రాల్ని చూసి ఉంటాం. "ది గర్ల్ ఫ్రెండ్" సినిమా ప్రేమ కథని మరో కోణంలో చూపిస్తుంది. మనం ఎంటర్ టైన్ మెంట్ కోసం సినిమాలు చూస్తుంటాం. కానీ కొన్ని సినిమాల్లోని ఫీల్ మనతో పాటే క్యారీ అవుతుంది. మనం ఆ సినిమా నుంచి ఏదో ఒకటి తీసుకెళ్తాం. అలాంటి సినిమా ఇది. లార్జర్ దేన్ లైఫ్ మూవీస్ చూడటానికి బాగుంటాయి కానీ వాటిని మన రియల్ లైఫ్ తో రిలేట్ చేసుకోలేం. "ది గర్ల్ ఫ్రెండ్" సినిమాలోని పాత్రలు, సందర్భాలు మనం మన లైఫ్‌లో రిలేట్ చేసుకునేలా ఉంటాయి. రశ్మిక ఈ సినిమా కోసం ఇచ్చిన ఇంటర్వ్యూస్ లో "ది గర్ల్ ఫ్రెండ్" లాంటి సినిమా కొన్నేళ్ల కిందట తాను చూసి ఉంటే తన జీవితం పట్ల తన దృక్పథం మరోలా ఉండేది అని చెప్పారు.

# రూ.40 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లతో "కె-ర్యాంప్"

సక్సెస్ ఫుల్ హీరో కిరణ్ అబ్బవరం నటించిన 'కె-ర్యాంప్" మూవీ బాక్సాఫీస్ వసూళ్లలో సత్తా చూపిస్తోంది. ఈ సినిమా ఇప్పటిదాకా 40 కోట్ల రూపాయలకు పైగా గ్రాస్ వసూళ్లను సాధించింది. అన్ని కేంద్రాల్లో మూడో వారం దిగ్విజయంగా ప్రదర్శితమవుతోంది. మంచి కంటెంట్‌ను సపోర్ట్ చేస్తామని "కె-ర్యాంప్" చిత్రానికి విజయాన్ని అం దించి ప్రేక్షకులు నిరూపించారు. స్టడీ కలెక్షన్స్‌తో మొదలైన 'కె-ర్యాంప్" సినిమా బాక్సాఫీస్ జర్నీ..పాజిటివ్ మౌత్ టాక్ తో రోజు రోజుకూ కలెక్షన్స్ గ్రాఫ్ పెంచుకుంటూ వస్తోంది. నగరాలతో పాటు బీ, సీ సెంటర్స్ లోనూ థియేటర్స్ హౌస్ ఫుల్స్‌తో రన్ కంటిన్యూ అవుతోంది. యూత్, ఫ్యామిలీ ప్రేక్షకులు 'కె-ర్యాంప్' సినిమాను ఎంజాయ్ చేస్తున్నారు. ఈ సినిమాను ప్రముఖ నిర్మాణ సంస్థ హాస్య మూవీస్, రుద్రాంశ్ సెల్యులాయిడ్ బ్యానర్ల మీద రైజింగ్ ప్రొడ్యూసర్ రాజేష్ దండ, శివ బొమ్మకు సంయుక్తంగా నిర్మించారు. జైన్స్ నాని దర్శకత్వం వహించారు. యుక్తి తరేజా హీరోయిన్‌గా నటించింది.




# రాజేష్ ధ్రువ సస్పెన్స్, థ్రిల్లర్ 'పీటర్'



సస్పెన్స్, థ్రిల్లర్ అనేది ఎప్పుడూ ఎవర్ గ్రీన్ జానర్. వృద్ధి స్టూడియోస్ పతాకంపై రవి హిరేమత్, రాకేష్ హెగ్గడే నిర్మాతలుగా సుకేష్ శెట్టి రచించి దర్శకత్వం వహించిన చిత్రం 'పీటర్'. ఇందులో రాజేష్ ధ్రువ ప్రధాన పాత్రలో నటించగా, జాన్వి రాయల, రవిక్ష శెట్టి ముఖ్యమైన పాత్రల్లో నటించారు. గురువారం నాడు మేకర్స్ ఈ చిత్ర టీజర్‌ను విడుదల చేశారు. 'జెస్సీ మళ్లీ వచ్చింది.. డెవిడ్‌ను ఇక్కడకు తీసుకురా.. చెండే వాయిద్యం అంటే మాకు దైవంతో సమానం.. ఎవరైనా అవమానిస్తే ఊరుకోను' అంటూ సాగిన టీజర్ ఉత్కంఠను రేకెత్తించేలా సాగింది. 'పీటర్' టీజర్‌ను గమనిస్తే కేరళ సంప్రదాయం, కేరళ అందాల్ని అద్భుతంగా చూపించినట్టు కనిపిస్తోంది. టీజర్ కట్ చేసిన విధానం చూస్తుంటే.. సస్పెన్స్, థ్రిల్లర్ జానర్‌లో మరో అద్భుతమైన చిత్రం రానున్నట్టుగా అనిపిస్తోంది. ఈ టీజర్‌లో చూపించిన విజువల్స్, భయపెట్టేలా చూపించిన కెమెరా యాంగిల్స్, వెంటాడే నేపథ్య సంగీతం అన్నీ కూడా హైలెట్ అయ్యేలా కనిపిస్తోంది. పీటర్ కథ ఏంటి? జెస్సీ ఎవరు? అనే ఆసక్తికరమైన అంశాలకు త్వరలోనే సమాధానం రానుంది. రాజేష్ ధ్రువ సినిమాలో ఇంటెన్స్ పర్ఫామెన్స్‌తో, అన్ని రకాల ఎమోషన్స్‌ను పలికించబోతోన్నాడని అర్థం అవుతోంది. సినిమాటోగ్రాఫర్ గురుప్రసాద్ నార్నాడ్ విజువల్స్ ఎంతో సహజంగా కనిపిస్తుండగా.. రిత్విక్ మురళీధర్ సంగీతం భయాన్ని, భావోద్వేగాన్ని పెంచేలా ఉంది. ఎడిటర్ నవీన్ శెట్టి కట్స్ మరింత ఇంట్రెస్టింగ్‌గా అనిపిస్తోంది. 'పీటర్' త్వరలోనే రిలీజ్ కానుంది. అన్ని కార్యక్రమాల్ని పూర్తి చేసుకుని ఇతర అప్డేట్‌లను మేకర్లను త్వరలోనే ప్రకటించనున్నారు.

# పవర్ ఫుల్ కంటెంట్ ఉన్న కృష్ణ లీల -హీరో, డైరెక్టర్ దేవన్

యంగ్ హీరో దేవన్ హీరోగా, ఆయన స్వీయ దర్శకత్వంలో రూపొందుతున్న సూపర్ నేచురల్ లవ్ స్టోరీ 'కృష్ణ లీల'. 'తిరిగొచ్చిన కాలం'అనేది ట్యాగ్ లైన్. ధన్య బాలకృష్ణన్ హీరోయిన్‌గా నటిస్తోంది. బేబీ వైష్ణవి సమర్పణలో మహాసేన్ విజువల్స్ బ్యానర్ పై జ్యోత్స్న జి చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి కథ మాటలు- అనిల్ కిరణ్ కుమార్ జి అందించారు. ఈ సినిమా, టీజర్, ట్రైలర్ కి అద్భుతమైన స్పందన వచ్చింది. 'కృష్ణ లీల' నవంబర్ 7న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరో, డైరెక్టర్ దేవన్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

కృష్ణ లీల సినిమా ఎలా మొదలైంది?

నేను సాఫ్ట్ వేర్ ఉద్యోగం చేస్తూనే సినిమా ప్రయత్నాలు చేసేవాడిని. రెండు సినిమాల్లో మంచి పాత్రలు చేశాను. ఆ తర్వాత అదే తరహా పాత్రలు రావడంతో కొత్త క్యారెక్టర్స్ కోసం ఎదురు చూస్తున్నప్పుడు నిర్మాత జోష్న, రైటర్ అనిల్ గారు ఈ కథ చెప్పారు. కథ విని ఒక వారం రోజుల తర్వాత ఈ జనరేషన్ కి ఈ కథని ఎలా చెప్పొచ్చో కొన్ని మార్పులు చేసి ఒక కొత్త రకం స్క్రీన్ ప్లేతో చెప్పాను. అది వారికి చాలా నచ్చింది. ఎవరు డైరెక్ట్ చేస్తారు అన్నప్పుడు నేనే డైరెక్ట్ చేస్తానని చెప్పాను. వాళ్లు చాలా హ్యాపీగా ఫీలయ్యారు. నాకు డైరెక్షన్లో అనుభవం లేదు. కానీ కథ, స్క్రీన్ ప్లే మీద చిన్నప్పటినుంచి మంచి అవగాహన ఉంది అదే నమ్మకంతో డిఓపి చోటా కె నాయుడు గారి దగ్గరికి వీళ్లను ఈ కథని. డీవోపీ చోటాని కలిశాను. నేనే డైరెక్ట్ చేస్తానని ఆయనకు చెప్పాను ఆయన కథ విన్నారు. చాలా ఎక్సైట్ అయ్యారు. తప్పకుండా తన సపోర్ట్ వుంటుందని చెప్పారు. అలా ఈ సినిమా ప్రారంభమైంది.



కృష్ణ లీలా ఎలా ఉండబోతుంది?

కృష్ణ లీల.. తిరిగి వచ్చిన కాలం .. లీల అంటే ఆట. ఆయన ఒక ప్రేమ కథని ఎలా ఆడారు? ఎలా ఆడించారనేది కృష్ణ లీల. మనిషి కాలాన్ని వెనక్కి తిరిగి తీసుకురాలేడు. కానీ ఒక దైవత్వంతో కాలం మళ్ళీ తిరిగి వస్తే ఎలా ఉంటుంది అనేది చాలా ఆసక్తికరంగా చూపించడం జరిగింది. .మన ప్రతి పనికి ఒక డెస్టిని ఉంటుంది. మనం కలిసే ప్రతి వ్యక్తితో మనకు ఒక అటాచ్మెంట్ ఉంటుంది. ఈ జన్మలో నీతో ప్రయాణించే ప్రతి వ్యక్తి గత జన్మలో నీతో అనుబంధం కలిగి ఉంటారు. వాళ్లకి ప్రేమని పంచు అనేది భగవద్గీత చెప్తుంది. ఇందులో ఆ ఎలిమెంట్ ని చాలా కొత్తగా చూపించాం.

క్రిష్ణ తత్వం చాలా పెద్ద సబ్జెక్టు కదా.. జనాలకు అర్థమయ్యేలా ఎలా చెప్పారు?

కృష్ణ తత్వం అనేది ఒక మహా సముద్రం. భగవద్గీతలో చెప్పే వాక్యాలు ఈ కథకి చాలా అద్భుతంగా కనెక్ట్ అయ్యాయి. నేను గంగాధర శాస్త్రి గారి ప్రవచనాలు ఎక్కువగా వినేవాడి. ఆయనకి కథ చెప్పినప్పుడు నాకున్న చాలా సందేహాల్ని ఆయన నివృత్తి చేశారు. ఈ కథ విషయంలో హెల్ప్ చేశారు. ఇది కంటెంట్ పరంగా చాలా పవర్ ఫుల్ గా ఉంటుంది. మేము పేపర్ మీద ఎలా అనుకున్నమో తెరమీద అలా అద్భుతంగా చూపించాను. చాలా నిజాయితీ ఉన్న కథ ఇది. కథనే హీరోగా నమ్ముకున్నాను.

# ఆంధ్ర కింగ్ తాలూకా' షూటింగ్ పూర్తి



ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని మోస్ట్ ఎవైటెడ్ యూనిక్ ఎంటర్‌టైనర్ 'ఆంధ్ర కింగ్ తాలూకా. పాన్ ఇండియా నిర్మాణ సంస్థ మైత్రి మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రానికి మహేశ్ బాబు పి దర్శకత్వం వహిస్తున్నారు. అద్భుతమైన ప్రమోషనల్ మెటీరియల్‌తో ఈ సినిమా భారీ బజ్‌ను సృష్టించింది. టైటిల్ గ్లింప్స్, పాటలు, టీజర్ ప్రతి ప్రమోషనల్ కంటెంట్ ఉత్సాహాన్ని పెంచింది. తాజాగా సినిమా షూటింగ్ మొత్తం పూర్తి చేసుకుంది. చివరి పాట చిత్రీకరణతో సినిమా నిర్మాణ పనులు పూర్తయ్యాయి. జానీ మాస్టర్ కొరియోగ్రఫీలో హైదరాబాద్‌లోని సెట్‌లో రామ్, భాగ్యశ్రీ బోర్సేపై దీనిని చిత్రీకరించారు. ఈ సందర్భంగా హీరో రామ్ ఒక స్పెషల్ నోట్ షేర్ చేశారు. " షూటింగ్ పూర్తయింది.

# చిత్తూరు జిల్లాలో 'ది బ్రెయిన్'

సస్పెన్స్, క్రైమ్ కథలకు ఎప్పుడూ ఆదరణ లభిస్తూనే ఉంటుంది. ఆడియెన్స్ ఇలాంటి జోనర్ లో వచ్చే చిత్రాలను ఎప్పుడూ సపోర్ట్ చేస్తూనే ఉంటారు. ఈ క్రమంలో ఎండ్లూరి ఎంటర్టైన్మెంట్ బ్యానర్‌పై ఎండ్లూరి కళావతి నిర్మిస్తున్న సస్పెన్స్, క్రైమ్ చిత్రం 'ది బ్రెయిన్'. ఈ చిత్రానికి దర్శకుడు అశ్విన్ కామరాజ్ కొప్పాల. ఈ చిత్రంలో అజయ్, తన్విక, బేబీ దాన్విత, అజయ్ ఘోష్, శరత్ లోహిత్, జయ చంద్ర నాయుడు, రవి కాలే, జ్యోతి నటిస్తున్నారు. ఈ మూవీ షూటింగ్ చిత్తూరు జిల్లా పరిసర ప్రాంతాలలో శరవేగంగా జరుగుతోంది. దర్శకుడు అశ్విన్ కామరాజ్ కొప్పాల మాట్లాడుతూ .. 'ది బ్రెయిన్' చిత్రాన్ని క్రైమ్ అండ్ సస్పెన్స్ జానర్‌లో తెరకెక్కిస్తున్నాం. ప్రస్తుత సమాజంలో జరుగుతున్న పరిణామాలను దృష్టిలో పెట్టుకుని ఈ మూవీని తీస్తున్నాం. ఈ చిత్రానికి మాటలు పోతు గడ్డం ఉమా శంకర్ గారు అందించారు. యూఎస్ విజయ్ కెమెరామెన్‌గా, ఎంఎల్ రాజా మ్యూజిక్ డైరెక్టర్‌గా మంచి అవుట్ పుట్ అందిస్తున్నారు' అని అన్నారు. త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన అన్ని కార్యక్రమాల్ని పూర్తి చేసుకుని విడుదల తేదీని ప్రకటించనున్నారు.



# టాక్ ఆఫ్ ది టౌన్‌గా 'గుమ్మడి నర్సయ్య'

ఓ వ్యక్తి జీవిత చరిత్రను తెరపైకి తీసుకు రావడం అంటే అంత సాధారణమైన విషయమేమీ కాదు. పైగా ఓ రాజకీయ నాయకుడు.. అజాత శత్రువు.. నిజాయితీ పరుడు.. ప్రజల కోసం బతికే నాయకుడైన గుమ్మడి నర్సయ్య లాంటి వ్యక్తి చరిత్రను తెరపైకి తీసుకు వస్తుండటం సాహసం అనే చెప్పాలి. ఆ సాహసాన్ని యంగ్ డైరెక్టర్ పరమేశ్వర్ హివ్రాలే చేస్తున్నారు. ఈ సాహసానికి ప్రవల్లిక ఆర్ట్స్ క్రియేషన్స్ బ్యానర్ తరుపున ఎన్. సురేష్ రెడ్డి అండగా నిలబడ్డారు. ఇక 'గుమ్మడి నర్సయ్య'గా కరుణాడ చక్రవర్తి శివ రాజ్ కుమార్ కనిపించబోతోన్నారు. కొన్ని రోజుల క్రితం రిలీజ్ చేసిన 'గుమ్మడి నర్సయ్య' మోషన్ పోస్టర్ టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. గుమ్మడి నర్సయ్య పాత్రలో శివ రాజ్ కుమార్ ఎలా కనిపిస్తారు? ఏ మేరకు ఆకట్టుకుంటారు? అని అంతా అనుకున్నారు. కానీ అందరి అంచనాల్ని తలకిందులు చేశారు. గుమ్మడి నర్సయ్య పాత్రకు శివన్న ప్రాణం పోసేందుకు సిద్దంగా ఉన్నారని అర్థమైంది. ఆ పాత్రకు తగ్గ ఆహార్యంతో శివన్న అందరినీ ఆకట్టుకున్నారు. చిన్న మోషన్ పోస్టర్‌తోనే దర్శకుడు పరమేశ్వర్ తన టాలెంట్ ఏంటో చూపించారు. ఇక ఈ మోషన్ పోస్టర్‌ను చూసిన శ్యామలా దేవీ దర్శకుడిని ప్రశంసలతో ముంచెత్తారు.



PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044